


న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
news9telengana@gmail.com www.news9-india.com




సంపుటి : 19 | సంచిక : 154 | వెల : 4 | సోమవారం 19 మే 2025 | www.news9-india.com | హైదరాబాద్ | విశాఖపట్నం | పేజీలు : 12

# పాతబస్తీలో భారీ అగ్నిప్రమాదం



## మీర్‌చౌక్ అగ్నిప్రమాదంలో 17కు చేరిన మృతుల సంఖ్య.. 8 మంది చిన్నారులే

**హైదరాబాద్,మే 18:** చార్మినార్ సమీపంలోని మీర్‌చౌక్ అగ్నిప్రమాదంలో మృతుల సంఖ్య 17కు పెరిగింది. ఆదివారం తెల్లవారుజామున మీర్‌చౌక్‌లోని గుల్జార్ హౌస్‌లో భారీ అగ్నిప్రమాదం జరిగింది. భవనం మొదటి అంతస్తులో మంటలు చెలరేగడంతో 17 మంది మృతిచెందారు. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. ఘటనా స్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది.. మంటలను అదుపుచేశారు. గాయపడిన వారిని మలక్‌పేట యశోద, హైదర్‌గూడ అపోలో, డీఆర్‌డీఎల్ అపోలో, ఉస్మానియా, నాంపల్లి కేర్ హాస్పిటళ్లకు తరలించారు. ఘటనా స్థలంలోనే ముగ్గురు మరణించగా, మిగిలినవారు దవాఖానలో చికిత్స పొందుతూ మృతిచెందారు. **మృతులు..** అగ్ని ప్రమాదంలో మరణించినవారిని ఆరుషి జైన్ (17), షీతల్ జైన్ (37), సుమిత్ర (65), మున్ని బాయి (72), ప్రథమ్ (13), అభిషేక్ మోడీ (30), రాజేంద్ర కుమార్ (67), ఇరాజ్ (2), ఫ్రియాన్షి (6), హర్షలి గుప్తా (7), ఇదిక్కి (4), అన్య (3), పంకజ్ (36), వర్ష (35), రజని అగర్వాల్ (32), రిషభ్ (4), ప్రీతం అగర్వాల్ (1)గా గుర్తించారు. **ముఖ్యమంత్రి ఆరా..** గుల్జార్ హౌస్ అగ్నిప్రమాద ఘటనపై సీఎం రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మంటల్లో చిక్కుకున్న వారిని కాపాడేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పోలీస్, ఫైర్ విభాగం చేపడుతున్న చర్యలను ఎప్పటికప్పుడు అడిగి తెలుసుకుంటున్నారు. గాయపడిన వారిని వెంటనే హాస్పిటల్స్‌కు తరలించి మెరుగైన వైద్య సాయం అందించాలని ఆదేశించారు. బాధితులకు అండగా ఉంటామన్నారు. బాధితులతో ఫోన్‌లో మాట్లాడారు. ప్రమాద ఘటనపై హైదరాబాద్

వివరాలు 2లో

# గుల్జర్ హౌస్ అగ్నిప్రమాదంపై మోడీ దిగ్భ్రాంతి

**హైదరాబాద్,మే 18:** పాతబస్తీ పరిధిలో చార్మినార్ సమీపంలోని గుల్జర్ హౌస్ అగ్నిప్రమాదంలో పలువురి మృతి కలచివేసిందని భారత్ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ అన్నారు. ఈ ప్రమాదంపై మోడీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నానని చెప్పారు. మృతుల కుటుంబాలకు రూ. 2 లక్షల చొప్పున, క్షతగాత్రులకు రూ.50 వేల చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రధాని మోడీ ప్రకటించారు. ఈ మేరకు ఆయన ఒక ట్వీట్ చేశారు. గుల్జర్ హౌస్ లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. భవనం మొదటి అంతస్తులో పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంలో 17 మంది మృతిచెందారు. ప్రమాద సమాచారం అందిన వెంటనే ఘటనా స్థలానికి అగ్నిమాపక, డిఆర్ఎఫ్, జిహెచ్ఎంసి, పోలీసు సిబ్బంది చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. భవనంలో ఉన్న మరికొందరిని సురక్షితంగా బయటకు తీసుకొచ్చారు. గుల్జార్ హౌస్ పరిసరాల్లో దట్టంగా పొగ కమ్ముకోవడంతో శ్వాస తీసుకునేందుకు స్థానికులు ఇబ్బందులు పడ్డారు.





## భారత్‌లో పలు ఉగ్రదాడుల వ్యూహకర్త హతం

**న్యూఢిల్లీ:మే 18:** భారత్‌లో అనేక ఉగ్రవాద దాడులకు కారణమైన లష్కరే తాయిదా సంస్థకు చెందిన ఓ ఉగ్రవాది రజావుల్లా నిజామనీ అలియాస్ సైపుల్లా హతమ య్యాడు. పాకిస్థాన్‌లోని సింధ్ ప్రావిన్స్‌లో గుర్తు తెలియని సాయుధ దళాల చేతిలో అతను మృతి చెందినట్లు

వివరాలు 2లో

# ఇస్రో కీలక శాటిలైట్ పరీక్ష విఫలం



**/న్యూఢిల్లీ:మే 18:** భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) ప్రతిష్టాత్మక పిఎస్ఎల్‌వి ప్రయోగం ఆదివారం విఫలం అయింది. శ్రీహరికోట అంతరిక్ష కేంద్రం నుంచి అత్యంత విశ్వసనీయ పిఎస్ఎల్‌వి వాహకనౌక నుంచి భూ పర్యవేక్షక ఉపగ్రహ పరీక్ష జరిపి, ఈ శాటిలైట్‌ను నిర్ణీత కక్షలోకి పంపించాలని నిర్ణయించారు. అయితే ప్రయోగం తరువాత కొద్ది నిమిషాలకే పిఎస్ఎల్‌వి సాంకేతిక లోపాలతో కదలకుండా మొరాయించింది. దీనితో ఈ ప్రయోగం విఫలం అయినట్లు ఇస్రో గుర్తించింది. ఈ స్పేస్‌పోర్టు నుంచి ఇస్రోకు

వివరాలు 2లో



## పాతబస్తీలో ఘోర అగ్నిప్రమాదంపై బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ తీవ్ర దిగ్భ్రాంతి

**/హైదరాబాద్,మే 18:** పాతబస్తీలోని చార్మినార్ సమీపంలోగల గుల్జార్ హౌస్‌లో జరిగిన ఘోర అగ్ని ప్రమాదంపై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో ఏకంగా 17 మంది మృత్యు వాత పడడం విచారకరమని పేర్కొన్నారు.

వివరాలు 2లో

# గుల్జార్‌హౌస్ ఘటన.. మృతలకు నష్టపరిహారం ప్రకటన



**/హైదరాబాద్,మే 18:** పాతబస్తీలోని గుల్జార్‌హౌస్‌లో ఘోర అగ్నిప్రమాదం జరిగి 17 మంది మృత్యువాత పడిన విషయం తెలిసిందే. ఈ ఘటనపై పలువురు ప్రముఖులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తాజాగా రాష్ట్ర ప్రభుత్వం మృతుల కుటుంబాలకు నష్టపరిహారం ప్రకటించింది. మృతులు ఒక్కొక్కరికి రూ.5 లక్షలు ఇవ్వనున్నట్లు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రకటించారు. సిఎం ఆదేశాలతో ఆయన మంత్రులు దామోదర రాజనరసింహ, పొన్నం ప్రభాకర్‌లతో ఘటన స్థలాన్ని పరిశీలించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. మృతుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం తరపున ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ ఘటనపై అధికారులతో చర్చిస్తూ.. సిఎం రేవంత్ రెడ్డి పర్యవేక్షిస్తున్నారని అన్నారు. ప్రమాదానికి కారణం షార్ట్ సర్క్యూటే అని ప్రాథమికంగా అధికారులు చెబుతున్నారని అన్నారు. ఉదయం 6.16 గంటలకు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం తెలియగానే.. 6.17కి మొగల్‌పుర ఫైరింజన్ సిబ్బంది బయల్దేరి 6.20 గంటలకు ఘటనస్థలికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారని తెలిపారు. మొత్తం 11 మంది ఫైర్ ఇంజన్లతో పాటు ఒక రోబో కూడా సహాయక చర్యల్లో ఉపయోగించామన్నారు. మొత్తం 70 మంది ఫైర్ సిబ్బంది పాల్గొన్నట్లు తెలిపారు. కాబట్టి ప్రమాద తీవ్రతను అరికట్టామని పేర్కొన్నారు. ఈ ఘటన జరగడం అత్యంత దురదృష్టకరమని.. మృతల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని స్పష్టం చేశారు.



## మందుబాబులకు షాక్.. పెరిగిన లిక్కర్ ధరలు

**/హైదరాబాద్,మే 18:** తెలంగాణలో మందుబాబులకు మరో పెద్ద షాక్ తగిలింది. ఇటీవల బీర్ల ధరలను పెంచిన రాష్ట్ర ప్రభుత్వం తాజాగా లిక్కర్ ధరలను పెంచింది. క్వార్టర్‌పై రూ.10, ఆఫ్‌పై రూ.20, ఫుల్ బాటిల్‌పై రూ.40 పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసింది. పెరిగిన ధరలు రేపటి (సోమవారం) నుంచి అమల్లోకి వస్తాయని పేర్కొంది.కాగా, చీప్ లిక్కర్, బ్రీజర్ ధరల్లో ఎటువంటి మార్పు ఉండదని స్పష్టం చేసింది.

## శ్రీలంకలోకి నైరుతి ప్రవేశం



వివరాలు 2లో

# ఇలాంటి ప్రమాదాలు మళ్లీ జరగకుండా చర్యలు తీసుకోవాలి: కిషన్ రెడ్డి



**/హైదరాబాద్,మే 18:** ప్రమాదం చిన్నదే అయినప్పటికీ ప్రాణనష్టం ఎక్కువగా ఉందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. పాతబస్తీ మైలార్ దేవులపల్లిలో అగ్ని ప్రమాదం ఉదయం 6 గంటల సమయంలో జరిగిందని చెప్పారు. షార్ట్ సర్క్యూట్ వల్లే ప్రమాదమని, ప్రాథమిక సమాచారం అందిందని తెలిపారు. సహాయ చర్యల్లో ఫైర్ సిబ్బంది ఆలస్యం చేశారని బాధితులు ఆరోపిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సహాయ చర్యలు వెంటనే ప్రారంభించి ఉంటే బాగుండేదని కిషన్ రెడ్డి అన్నారు. ఇలాంటి ప్రమాదాలు మళ్లీ జరగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఫైర్ సిబ్బందికి పరికరాలు ప్రభుత్వం అందించాలని, అగ్ని మాపక సిబ్బందికి ప్రభుత్వం సరైన శిక్షణ ఇవ్వాలని కోరారు. అగ్నిమాపకశాఖ.. సాంకేతికతను మెరుగుపరుచుకోవాలని, బాధితులకు కేంద్రం తరపున అండగా ఉంటామని భరోసా ఇస్తామని చెప్పారు. బాధితులకు ఆర్థిక సాయం అందేలా ప్రధానితో మాట్లాడతానని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ అగ్ని ప్రమాదంలో 16 మంది చనిపోయారు. మృతులు ఇరాజ్ (2), హర్షాలీ గుప్తా (7), రాజేంద్రకుమార్( 67), సుమిత్ర( 65), మున్నీ భాయ్ (72), అభిషేక్ మోదీ( 30), ఆరుషి జైన్ (17), శీతల్ జైన్ (37), ఇదిక్కి మోదీ, అన్య మోదీ, పంకజ్ మోదీ, వర్ష మోదీ, రజని అగర్వాల్, రిషభ్, ప్రతం అగర్వాల్, ఫ్యాన్సీ అగర్వాల్ గా గుర్తించారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# భారత్‌లో పలు ఉగ్రదాడుల వ్యూహకర్త హతం

(మొదటి పేజీ తరువాయి)

అధికార వర్గాలు వెల్లడించాయి. పాకిస్థాన్ ప్రభుత్వ భద్రత కలిగిన సైఫుల్లా.. మట్లీలోని తన నివాసం నుంచి బయటకు వచ్చి.. ఓ చౌరస్తా వరకూ వెళ్లాడు. అక్కడ సాయుధదళాలు అతన్ని హతమార్చాయి. 2006లో నాగ్‌పూర్‌లో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్(ఆరెస్సెస్) ప్రధాన కార్యాలయం పై జరిగిన దాడిలో సైఫుల్లా ప్రధాన సూత్రధారి. అంతేకాక.. 2001లో రాంపుర్‌లో సిఆర్‌పిఎఫ్ క్యాంప్‌పై, 2005లో బెంగళూరులోని ఐఐఎస్‌సిపై జరిగిన దాడులలోనూ ఇతని ప్రమేయం ఉంది.

# పాతబస్తీలో ఘోర అగ్నిప్రమాదంపై బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ తీవ్ర దిగ్భ్రాంతి

(మొదటి పేజీ తరువాయి)


ఆ మరణాలపట్ల తీవ్ర సంతాపం ప్రకటించారు.ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందేలా చూడాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. మృతుల కుటుంబాలకు తగిన ఆర్థిక సాయం ప్రకటించి అండగా నిలవాలని ప్రభుత్వానికి సూచించారు. భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా నిత్యం అప్రమత్తంగా ఉంటూ తగు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అన్నారు. మృతుల ఆత్మలకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# కిషన్ రెడ్డి వ్యాఖ్యలు ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నాను: డిజి నాగి రెడ్డి




హైదరాబాద్,మే 18:ప్రమాద స్థలం నుంచి కాల్ వచ్చిన వెంటనే ఫైర్ సిబ్బంది స్పందించారని ఫైర్ డిజి నాగిరెడ్డి తెలిపారు. సమయానికి ఫైర్ సిబ్బంది రాలేదనడం అవాస్తవం అని అన్నారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వ్యాఖ్యలను ఫైర్ డిజి ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తమ దగ్గర అత్యాధునిక పరికరాలు లేదనడం సరికాదని నాగిరెడ్డి విమర్శించారు. ఉదయం 6:16కు కాల్ వచ్చిందని, వెంటనే ఫైర్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకున్నారని డిజి తెలిపారు. గ్రౌండ్ ఫ్లోర్ లో మంటలు పై అంతస్తుకు వ్యాపించాయని, మంటల్లో చిక్కుకున్న 17 మందిని రక్షించాం అని తెలియజేశారు. అడ్వాన్స్ డ్ ఫైర్ రోబోట్ ఆపరేషన్ లో ఉపయోగించామని, మంటలను 2 గంటల్లో అదుపు చేశామని ఫైర్ డిపార్ట్ మెంట్ స్పష్టం చేసింది. కిషన్ రెడ్డి వ్యాఖ్యలు ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నానని నాగిరెడ్డి పేర్కొన్నారు.

# జూన్ 1 నుంచి థియేటర్లు బంద్.. ఎగ్జిబిటర్ల ఏకగ్రీవ నిర్ణయం



/హైదరాబాద్,మే 18:ఏపీ, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన సినిమా ఎగ్జిబిటర్లు కీలక నిర్ణయం తీసుకున్నారు. తెలుగు ఫిల్మ్ ఛాంబర్ లో తాజాగా సినిమా ఎగ్జిబిటర్లు సమావేశం అయ్యారు. ఈ సమావేశానికి ఏపీ, తెలంగాణ రాష్ట్రాల నుంచి ఏకంగా 65 మంది ఎగ్జిబిటర్లు హాజరయ్యారు. వారు ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలను తీసుకున్నారు.ఈ సమావేశంలో జూన్ 1 నుండి థియేటర్లను నిరవధికంగా మూసివేయాలని ఏకగ్రీవంగా నిర్ణయించారు. సినీ పరిశ్రమలో ఇకపై అద్దె ప్రాతిపదికన సినిమాలను ప్రదర్శించలేమని వారు తేల్చి చెప్పారు. అద్దె ప్రాతిపదికన సినిమాల ప్రదర్శన ద్వారా తాము తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుందని థియేటర్ల ఓనర్లు తెలిపారు. సినిమా వసూళ్లలో వాటా పద్ధతిని అమలు చేస్తేనే థియేటర్లను కొనసాగిస్తామని వారు స్పష్టం చేశారు.నిర్మాతలు తమ నిర్ణయాన్ని గౌరవించి తమకు సహకరించకపోతే జూన్ 1 నుండి రెండు తెలుగు రాష్ట్రాల్లో సినిమా థియేటర్లను మూసివేయాలని వారు నిర్ణయించారు.

# పాతబస్తీలో భారీ అగ్ని ప్రమాదం

(మొదటి పేజీ తరువాయి)

ఇన్‌చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్‌ను ఆరా తీశారు. వెంటనే ఘటనా స్థలానికి వెళ్లాలని సూచించారు.**ఘటనా స్థలాన్ని పరిశీలించిన మంత్రి పొన్నం..** దీంతో అగ్నిప్రమాద ఘటనా స్థలాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ పరిశీలించారు. ప్రమాద కారణాలపై అగ్నిమాపక శాఖ డీజీ నాగిరెడ్డి, సౌత్‌జోన్ డీసీపీ స్నేహ మిశ్రా నుంచి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఉదయం 6.16 గంటల సమయంలో ఫైర్ సిబ్బందికి సమాచారం అందిందని చెప్పారు. వెంటనే సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకున్నారని మంటలను ఆర్పేశారు. అగ్నిప్రమాదంలో 17 మంది తీవ్ర అస్వస్థతకు గురయ్యారని వెల్లడించారు. వారిలో ఎక్కువ మంది మరణించారని తెలిపారు. బాధితులకు ప్రభుత్వం తరఫున అండగా ఉంటామన్నారు. సహాయక చర్యలు ముమ్మరం చేయాలని సీఎం ఆదేశారని తెలిపారు. ఈ ఘటనపై పూర్తిస్థాయిలో విచారణ చేస్తామన్నారు. అగ్ని ప్రమాదంలో కుట్ర కోణం లేదని, ప్రమాద వశాత్తు జరిగిందని చెప్పారు. ఏ అధికారి నిర్లక్ష్యం చేయకుండా ప్రమాద తీవ్రతను తగ్గించారు. చనిపోయిన కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుంది. చనిపోయిన వారికి రాష్ట్ర ప్రభుత్వం సంతాపం తెలుపుతున్నది. ఘటనలో 17 మంది ఉన్నారని, ఎంతమంది చనిపోయారనేది అధికారికంగా తెలియాల్సి ఉందని చెప్పారు.

# ఇస్రో కీలక శాటిలైట్ పరీక్ష విఫలం

(మొదటి పేజీ తరువాయి)

ఇది 101వ మిషన్. పిఎస్ఎల్‌వి సి 61 వాహక నౌక నిర్ణీత కాలం ప్రకారం తెల్లవారుజామున 5:59 నిమిషాలకు తన లక్ష్యాన్ని పూర్తి చేయాల్సి ఉంది. అయితే మిషన్‌లో సరిగ్గా 12వ నమిషంలో రాకెట్‌లో లోపం తలెత్తినట్లు నిర్ధారణ అయింది. ఆదివారం విఫలమైన యాత్ర గురించి ఇస్రో ఛైర్మన్ వి నారాయణన్ మీడియాకు ఆ తరువాత తెలిపారు. ఇది తమ సంస్థకు 101వ మిషన్. శ్రీహరికోట నుంచి దీనిని తలపెట్టాం.పిఎస్ఎల్‌వి నాలుగంచెల వాహక నౌక , ప్రయోగపు రెండో దశ వరకూ అంతా సవ్యంగా సాగింది. అయితే మూడో స్టేజ్ కూడా బాగానే ఆరంభం అయింది. అయితే తరువాతి క్రమంలో లోపాలతో పిఎస్ఎల్‌వి మొండికేసిందని, నిర్ణీత లక్ష్యం నెరవేరలేదని ఆయన వైఫల్యాన్ని అంగీకరించారు. మోటారు సంబంధిత సంచాలక వ్యవస్థలో తలెత్తిన ఛాంబర్ ప్రెషర్ లో లోపం పిఎస్ఎల్‌వి వైఫల్యానికి దారితీసిందని ఆయన వివరించారు. ఇప్పుడు తమ సాంకేతిక బృందం రంగంలోకి దిగింది. ఎందుకు ఈ యాంత్రిక లోపం తలెత్తిందనేది ఆరా తీస్తోందని , త్వరలోనే అని విషయాలు తెలియచేయడం జరుగుతుందని వివరించారు. విఫల ప్రయోగానంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు.**నమ్మిన బంటు ..ఇట్లా చేసిందెట్లా?...** ఇస్రో పలు ప్రయోగాలకు పిఎస్-ఎల్‌వి వాహకనౌక నమ్మినబంటుగా మారింది. అతి కొద్ది వైఫల్యాలు ఉన్నాయి. ఇప్పుడు తలెత్తింది మూడవ వైఫల్యం అని వెల్లడైంది. గతంలో ప్రతిష్టాత్మక చంద్రయాన్ 1, తరువాతి అంగారక గ్రహ యాత్ర కూడా పిఎస్ఎల్‌వి ద్వారా విజయవంతం అయింది. అయితే 1993లో పిఎస్ఎల్‌వి ఆరంభ యాత్ర విఫలంగానే రికార్డుల్లో చేరింది. తరువాత 2017లో దీని ద్వారా ఓ నౌకాయాన శాటిలైట్ కక్షలోకి వెళ్లలేకపోయింది. ఈ రెండు వైఫల్యాల తరువాతి వైఫల్యం ఇప్పటి దశలో చోటుచేసుకుంది. పిఎస్ఎల్‌వి ద్వారా ఇప్పటివరకూ మొత్తం 63 ప్రయోగాలు నిర్వహించారు. విదేశాలకు చెందిన కీలక నానో శాటిలైట్లను కూడా పిఎస్ఎల్‌వి సి 61 ద్వారా ప్రయోగాలు జరిగాయి. ఇప్పటి కీలక ప్రయోగం వైఫల్యం వల్ల భూ పర్యవేక్షక ఉపగ్రహానికి ఏదైనా ఇబ్బంది ఏర్పడిందా లేదా అనే విషయం స్పష్టం కాలేదు.**ప్రయోగం తరువాత లోపం తలెత్తితే సముద్రంలో కూలేది...**ఇస్రో తలపెట్టిన ఈ ప్రయోగంలో సకాలంలో వైఫల్యం ఏర్పడింది. ప్రయోగం తరువాత సాంకేతిక యాంత్రిక లోపం తలెత్తి ఉంటే మరింత ఘోరంగా ఉండేది. పిఎస్ఎల్‌వి , ఎర్త్ శాటిలైట్‌తో పాటు సముద్రంలో కూలి ఉండేదని ఇస్రో రిటైర్డ్ అధికారి ఒక్కరు తెలిపారు. పిఎస్ఎల్‌వి రాకెటు దాదాపు 450 కిలోమీటర్ల ఎత్తుకు వెళ్లిన తరువాత లోపాలు సంతరించుకుని ఉంటే అది ఇస్రో చరిత్రలో అత్యంత ఘోర వైఫల్యం అయి ఉండేది. ఇప్పుడు జరిగింది గుడ్డిలో మెల్ల తరహా అని ఈ నిపుణులు అభిప్రాయపడ్డారు.ఇటువంటి సాంకేతిక వైఫల్యాలు అప్పుడప్పుడు ఎదురవుతాయి. అయితే వీటిని గుణపాఠంగా భావించి ఇకపై లోపాలు తలెత్తకుండా చూసుకోవల్సి ఉందని ఇస్రో మాజీ ఛైర్మన్ ఎస్ సోమనాథ్ తెలిపారు. ఈ రాకెట్‌కు సంబంధించిన థర్డ్‌స్టేజ్ మోటారు రూపకల్పన దశలో చాలా క్లిష్టమైన ఇబ్బందులు ఎదుర్కోవల్సి వచ్చింది. అయితే వీటిని అధిగమించామనితెలిపారు. ఇస్రోకు చెందిన అత్యంత నైపుణ్యపు సాంకేతిక బృందం పూర్తి సమన్వయంతో వ్యవహరించి , లోపాలకు కారణాలు తెలుసుకుని , ఇకపై జరగకుండా చేస్తారనే నమ్మకం ఉందని వివరించారు.

# బీర్లను, బార్లను నమ్ముకొని పాలన కొనసాగిస్తారా..?:హరీష్ రావు



/హైదరాబాద్,మే 18:పాలన గాలికి వదిలి, సంక్షేమ పథకాలను అటకెక్కించి కాంగ్రెస్ ప్రభుత్వం ఎక్కువగా ఎక్సర్ సైజ్ చేస్తున్న డిపార్ట్‌మెంట్ ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్ ఒక్కటే అని మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎంఎల్ఎ హరీష్‌రావు పేర్కొన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు మద్యంపై రాద్ధాంతం చేసిన వాళ్లే, మద్యం ధరలు పెంచి వేల కోట్ల రాబడిని సమకూర్చుకోవాలనుకోవడం సిగ్గుచేటు అని మండిపడ్డారు. ఇప్పటికే బీర్ల ధరలను 15 శాతం పెంచిన ప్రభుత్వం, ఇప్పుడు లిక్కర్ ధరలు పెంచి, పేద మధ్య తరగతి ప్రజల నడ్డి విరుస్తున్నదని అన్నారు. ఒకవైపు మద్యం ధరలు పెంచడం, మరోవైపు విక్రయాలను రెండింతలు చేయాలని అధికారులను ఆదేశించడంలోనే ప్రభుత్వం అంతర్యం స్పష్టమవుతున్నదని తెలిపారు. ఎన్నికల ముందు సుద్ద పూస మాటలు, అధికారంలోకి రాగానే అడ్డగోలుగా మద్యం ధరల పెంపు..దివాలా దివాలా అని దిక్కుమాలిన ప్రచారం చేసి రాష్ట్ర పరపతిని దిగజార్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు.అనాలోచిత నిర్ణయాలు, దుందుడుకు చర్యల వల్ల రాష్ట్ర ఆర్థిక ప్రగతి రోజు రోజుకి క్షీణిస్తుండగా, ఆ లోటును భర్తీ చేసుకునేందుకు మద్యం ధరలు పెంచడం కాంగ్రెస్ ప్రభుత్వానికే చెల్లిందని అన్నారు. అభయహస్తం 29వ పేజీలో..ప్రస్తుత ఎక్సయిజ్ విధానాన్ని పునః పరిశీలించి పాలసీలో అవసరమైన సవరణలు చేస్తామని, బెల్ట్ షాపులను పూర్తిగా రద్దు చేస్తామని అన్నారని గుర్తు చేశారు. మద్యం నియంత్రణ విషయంలో మేనిఫెస్టోలో చెప్పిన ఒక్క హామీ అయినా ఇప్పటి వరకు అమలు చేసారా..? అని ప్రశ్నించారు. ఎక్సైజ్ విధానాన్ని పరిశీలించి, సవరణలు చేయడం అంటే ధరలు అడ్డగోలుగా పెంచడమేనా..? అని ముఖ్యమంత్రిని నిలదీశారు. ఇష్టారీతిన మద్యం ధరలు పెంచి, తాగుబోతుల ద్వారా ఖజానా నిలుపుకోవాలని చూస్తారా..? అని అడిగారు. రాష్ట్రాన్ని తాగుబోతుల తెలంగాణ చేసి, మద్యం ద్వారా వచ్చే ఆదాయంలో తెలంగాణను నెంబర్ 1 చేస్తారా..మీరు చెబుతున్న తెలంగాణ రైజింగ్ అంటే ఇదేనా..? అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. బెల్ట్ షాపులు మూస్తామని హామీ ఇచ్చి, గల్లి గల్లీలో బెల్ట్ షాపు తెరిచి తాగుబోతుల తెలంగాణగా మార్చే కుట్ర కాంగ్రెస్ చేస్తున్నదని మండిపడ్డారు.ఒకవైపు ఎక్సైజ్ ద్వారా ప్రజల నుంచి డబ్బును ముక్కు పిండి వసూలు చేస్తూ, మరోవైపు ప్రజలకు అందించే సంక్షేమ పథకాలకు బడ్జెట్‌లో సరైన కేటాయింపులు చేయలేదని ఆరోపించారు. ఇచ్చేది ఎగబెడుతున్నరు ఉల్టా ప్రజల నుంచి డబ్బులు లాక్కుంటున్నారని పేర్కొన్నారు. ఇదేనా మీరు చెప్పిన మార్పు అంటే.. ఇంకెన్ని సార్లు మద్యం ధరలు పెంచు తారు.. ఇంకెన్ని కోట్లు ప్రజల నుండి దండుకుంటారు? అని ప్రశ్నించారు. ఇది చాలదన్నట్లు సర్కారు గల్లా పెట్టె ఫుల్లుగా నింపు కోవాటానికి గ్రామీణ జిల్లాలు, పట్టణ ప్రాంతాల్లో ప్రతి 30 కిలో మీటర్లకు ఒకటి చొప్పున 100కు పైగా మైక్రో బ్రూవరీల ఏర్పాటు చేస్తున్నా రని, ఇంతకంటే దిగజారుడు, దిక్కుమాలిన పాలన ఎక్కడైనా ఉంటుందా..? అని అడిగారు. రాష్ట్రాన్ని తాగుబోతుల తెలంగాణ చేసి, భార్యా పిల్లలను రోడ్ల మీద పడేస్తారా.. యువత బతుకులను ఆగం చేస్తారా..అని ప్రశ్నించారు. అసలు ఈ ప్రభు త్వం రాష్ట్రాన్ని ఏం చేయాలనుకుంటున్నదని హరీష్‌రావు నిలదీశారు.

# శ్రీలంకలోకి నైరుతి ప్రవేశం

- పదిరోజుల ముందుగానే రాక
- 27న కేరళకు రుతుపవనాలు
- వచ్చే మూడ్రోజులు వానలు
- నెన్నాల్‌లో 6.91 సెం.మీ గరిష్ఠ వర్షం
- కేంద్ర వాతావరణ కేంద్రం వెల్లడి

హైదరాబాద్,మే 18:నైరుతి రుతుపవనాలు పది రోజుల్లో కేరళను తాకనున్నాయని కేంద్ర వాతావరణ శాఖ వెల్లడించింది. వాస్తవానికి రుతుపవనాలు ఈనెల 22న అండమాన్‌కు, 26న శ్రీలంకను తాకొచ్చని భావించ గా, పది రోజుల ముందుగానే శ్రీలంకలోకి ప్రవేశించాయని తెలిపింది. ప్రస్తుతం శ్రీలంక, అండమాన్‌లో విస్తరించాయని, 27నాటికి కేరళను తాకే అవకాశం కనిపిస్తున్నదని పేర్కొన్నది. మరోవైపు పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం కొనసాగుతున్నదని, దీని ప్రభావంతో రాష్ట్రంలో వచ్చే మూడ్రోజులు విస్తరంగా వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించింది. ఆదివారం నల్గొండ, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ - మలాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడినట్టు తెలిపింది. మంచిర్యాల జిల్లా నెన్నాల్‌లో అత్యధికంగా 6.91 సెం.మీ, నిజామాబాద్ జిల్లాలోని బాల్కొండలో 5.52 సెం.మీ, ఇంద్రవెల్లిలో 4.28 సెం.మీ, మంచిర్యాల జిల్లా చెన్నూరులో 4.99 సెం.మీ, రాజన్న సిరిసిల్ల జిల్లా బోయిన్‌పల్లిలో 4.57 సెం.మీ, సిద్దిపేట జిల్లా కొండపాకలో 3.93 సెం.మీ వర్షపాతం నమోదైనట్లు పేర్కొన్నది.ఇక 15జిల్లాల్లో 40 డిగ్రీలకుపైగా గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదుకాగా, పెద్దపల్లి జిల్లా జూలపల్లిలో అత్యధికంగా 41.7 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదైనట్టు తెలిపింది. సోమవారం మంచిర్యాల, జగిత్యాల, రాజన్న- సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్- మలాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్‌తోపాటు పలు జిల్లాల్లో అకడకడ వానలు పడతాయని పేరొంది. మంగళవారం నుంచి శనివారం వరకు పలు చోట్ల ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వానలు పడతాయని అంచనా వేసినట్టు వివరించింది. ఈ క్రమంలో ఆయా జిల్లాలకు ఎల్లో అలర్ట్‌ను జారీ చేసినట్టు వెల్లడించింది.



# మున్నేరు-పాలేరుకు రూ.162.54 కోట్లు.. ప్రభుత్వం ఉత్తర్వులు జారీ

/హైదరాబాద్,మే 18:మున్నేరు-పాలేరు లింక్ కెనాల్ పనులకు రూ.162.54 కోట్లతో ప్రభుత్వం పరిపాలన అనుమతులు మంజూరు చేస్తూ ఆదివారం ఉత్తర్వులు జారీ చేసింది. మున్నేరు నుంచి ఏటా సుమారు 10టీఎంసీల వరద వృథాగా సముద్రంలోకి వెళ్తున్నది. ఆ నీటిని గ్రావిటీ కెనాల్ ద్వారా పాలేరు రిజర్వాయర్‌కు మళ్లించాలని ప్రణాళికలు రూపొందించారు.తద్వారా రిజర్వాయర్‌తోపాటు సూర్యాపేట, మహబూబాబాద్, ఖమ్మం జిల్లాలకు తాగునీటితోపాటు 2.54 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరించాలని నిర్ణయించారు. లింక్ కెనాల్‌కు రూ. 162.54కోట్లతో ఇరిగేషన్‌శాఖ ప్రతిపాదనలు పంపగా ఆమోదం తెలిపింది. అనుమతుల మంజూరుపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి హర్షం వ్యక్తంచేశారు.



## నూతన వధూవరును ఆశీర్వదించిన ముఖ్యమంత్రి సలహాదారు, ఎమ్మెల్యే లు...



**హనుమకొండ జిల్లా...దివి:-18-05-2025:** భూపాలపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మార్క విజయ్ కుమార్ గారి కుమారుడు శ్రీకర్ గౌడ్ - సౌమ్య ల వివాహ వేడుక భీమారం ఎర్రగట్టుగుట్ట సమీపంలోని కేఎల్ఎన్ కన్వెన్షన్ హాల్ లో నూతన వధూవరులను ఆశీర్వదించిన ముఖ్యమంత్రి సలహాదారు శ్రీ వెం నరేందర్ రెడ్డి గారు, ప్రభుత్వ విప్ శ్రీ డాక్టర్ రామచంద్రనాయక్ గారు, వరంగల్ పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి గారు, భూపాలపల్లి శాసనసభ్యులు శ్రీ గండ్ర సత్యనారాయణ రావు గారు, గౌరవ వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి శ్రీ కేఆర్ నాగరాజు గారు...ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు శ్రీమతి ఎర్రబెల్లి స్వర్ణ - రాజేశ్వర్ రావు మరియు ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దశదిన కార్యక్రమంలో పాల్గొని చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే నాగరాజు గారు





**వరంగల్ జిల్లా...దివి:-18-05-2025:** వరంగల్ జిల్లా పర్వతగిరి మండల పరిధిలోని వడ్లకొండ గ్రామానికి పర్వతగిరి మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ కట్ట శ్రీనివాస్ ఇటీవల గుండె పోటుతో మరణించగా నేడు దశదిన కార్యక్రమంలో పాల్గొని చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసి ప్రభుత్వం తరపున అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చిన గౌరవ వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి శ్రీ కేఆర్ నాగరాజు గారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు, వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్ రావు, మండల పార్టీ అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్ నాయక్, మాజీ ఎంపిటిసి అత్తి రేవతి కుమారస్వామి, కాంగ్రెస్ నాయకులు బుద్దే పెద్దన్న తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడ మున్సిపాలిటీని తెలంగాణ రాష్ట్రంకు మార్గ దర్శకంగా తీర్చిదిద్దుతా...

**స్థానిక శాసనసభ్యులు పట్టణ ప్రజలకు హామీ...**





**మిర్యాలగూడ 18 మే,( న్యూస్ : 9 ):**నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలో గల ప్రధాన డ్రైనేజ్ కాలువ మార్గాలను సందర్శించి మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి పరిశీలించట్టం జరిగింది.ప్రధాన మురుగు కాలువాలో గత కొన్ని సంవత్సరాలుగా పెరిగిపోయిన చెట్లు,చెత్త,చెదారాన్ని పరిశీలించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా పట్టణ మున్సిపల్ నిధుల్లో ప్రతి సవత్సరం కొన్ని లక్షల రూపాల నిధులను మురికి కాలువల పరిశుభ్రానికి మంజూరు చేశారే తప్పా ఎలాంటి మార్పు లేదని అలాగే గత 15 సంవత్సరాల నుంచి పెరుగుతున్న పెద్ద పెద్ద కంప చెట్లు కూడా కాలువల్లో ఉండటం ఆశ్చర్యంగా ఉందని అన్నారు.గ్రేడ్ వన్ గా ఉన్న మిర్యాలగూడ పట్టణ మున్సిపాలిటీ అభివృద్ధిలో మాత్రం చాలా వెనుకబడిపోయామని అన్నారు.అతి త్వరలో వీటన్నిటికి తగిన పరిష్కారం చేసి మిర్యాలగూడ మున్సిపాలిటీని తెలంగాణ రాష్ట్రంలో మార్గ దర్శకంగా తీర్చిదిద్దుతామని పట్టణ ప్రజలకి హామీ ఇవ్వటం జరిగింది.ఈ కార్యక్రమంలో వారితో పాటుగా ప్రముఖ నాయకులు,కార్యకర్తలు,అభిమానుల తోపాటుగా తదితలు పాల్గొనటం జరిగింది.

## జీడికే వన్ ఇంక్లైన్ గనిపైన కార్మికులను వేధింపులకు గురి చేస్తున్న యాజమాన్యం



**18 న్యూస్ 9 మే పెద్దపల్లి జిల్లా గోదావరిఖని న్యూస్:** సింగరేణి కార్మికులు బదిలీ వర్కర్స్ జనరల్ మద్దూర్ కార్మికుల పైన యాజ మాన్యం వేధింపులకు గురి చేస్తూ తీవ్ర మనస్థాపానికి గురవుతున్న కార్మికులు ఎవరికి చెప్పుకోలేక ఇటు కార్మిక సంఘ నాయకులు కానీ అటు లీడర్ల కానీ చెప్పుకున్న ప్రయోజనం లేదని ఆవేదనకు గురవుతున్నారు పని స్థలాల్లో కార్మికులకు చెప్పిన పని చేస్తున్న కూడా యాజమాన్యం ఇంకా సేఫ్టీ దీపాలు తీసుకువెళ్లండి అని సూపర్వైజర్లు టిఫిన్ తీసుకు వెళ్ళమని అలాగే సపోర్ట్ మెన్ 4 గురు ని ఇచ్చేకాడ 3 గురుని ఇవ్వడం దీనికి గుర్తింపు సంఘం పాట పాడడం అలాగే యాజమాన్యం కు సపోర్టు చేస్తూ కార్మికులకు అధిక పని భారం తో వేధింపులకు గురి చేస్తూ ఉన్నారు కావున ఇప్పటికైనా కార్మిక సంఘం నాయకులు కార్మికులకు జరుగుతున్న అన్యాయం పై ప్రత్యేక దృష్టి సారించి యాజమాన్యపైన చర్యలు తీసుకోగలరని కార్మికులు వేడుకుంటున్నారు

# అర్హులైన ప్రతి ఒక్కరికి కలను నిజం చెయ్యడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

**:అర్హులైన ప్రతి ఒక్కరికి కలను నిజం చెయ్యడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం**

**పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ జరుగుతుంది**

**ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రతి దశలో లబ్ధిదారులకు సహకారం అందించాలి.**

**జగన్న పేట గ్రామములో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తో కలిసి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేసిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి వర్యులు డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క గారు**



**తేది.18.05.2025ములుగు జిల్లా:**పేదల సొంతింటి కల నిజం చేసే దిశగా ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం మొదటి విడత లబ్ధిదారుల ఎంపికను అధికారులు పారదర్శకంగా పూర్తి చేయాలని మంత్రి సీతక్క అన్నారుఈ రోజు ములుగు మండలం జగ్గన్న పేట గ్రామములో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేసిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి వర్యులు డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క గారు ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం అంటే ప్రజల ప్రభుత్వమని,తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు. రేవంత్ రెడ్డి గారు ప్రజల పక్షపాతి అని తెలియజేశారు.గత ప్రభుత్వ పాలనాల కాకుండా మన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లుని ఇస్తుందని తెలియజేశారు. అయితే మండలాలలో గ్రామాలలో ఎలాంటి మోసం లేకుండా ప్రత్యేక అధికారులతో సర్వేచేయిస్తూ అర్హులైన వారికి మాత్రమే ఇందిరమ్మ ఇల్లు ఇవ్వబడుతుందని తెలియజేశారు.ఇందిరమ్మ ఇండ్లు దానికి సంబంధించి సర్వే చేస్తున్న ప్రత్యేక అధికారులతో కలిసి చర్చించడం జరిగింది. మోసాలు కుట్రలు లేకుండా అర్హులైన వారికి ఇందిరమైన్లు అందించాలన ముఖ్యమంత్రివర్యులు. రేవంత్ రెడ్డి కి ముఖ్య ఉద్దేశం.కావున అధికారులు జాగ్రత్తగా పరిశీలించి అర్హులైన వారి పట్టికను తయారు చేయగలరని తెలియజేశారు.పేదవాడు సొంత ఇండ్లు నిర్మించుకునేందుకు ప్రజా ప్రభుత్వం ఐదు లక్షల రూపాయలను ఉచితంగా సబ్సిడీ కింద అందిస్తుందని, దేశంలో మరే రాష్ట్రంలో ఇంత పెద్దన సాయం అందడం లేదని, మిగిలిన రాష్ట్రాల్లో లక్షన్నర నుంచి 3 లక్షల వరకు ప్రభుత్వాలు సహాయం చేస్తుంటే మన తెలంగాణ ప్రభుత్వం ప్రతి ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలను అందిస్తుందని మంత్రి తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక పూర్తి నాణ్యతతో పారదర్శకంగా జరగుతుందని ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మరియు జిల్లా అధికారులు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్ తో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# “మహిళలు స్వయం ఉపాధితో ఆర్థిక స్వావలంబన దిశగా ఎదిగేలా చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం”.











**-పంచాయతీ రాజ్ & గ్రామీణాభివృద్ధి మరియు మహిళాభివృద్ధి & శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క**

తెలంగాణ రాష్ట్రం లో తొలిసారిగా మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ములుగు ఆధ్వర్యంలో డేటా ప్రో సంస్థ (NGO) ట్రైనింగ్ పార్టనర్ గా ములుగు జిల్లా జగ్గన్నపేటలోని మహిళలకు ఉచిత కుట్టు మిషన్ శిక్షణ శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.ఆదివారం జిల్లాలోని జగ్గన్నపేట గ్రామంలో ఈ శిక్షణ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని జిల్లా సంక్షేమ అధికారిణి శ్రీమతి కూచన శిరీష గారి అధ్యక్షతన నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి విచ్చేసిన పంచాయతీ రాజ్ గ్రామీణాభి వృద్ధి మరియు మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు శ్రీమతి డా. దనసరి అనసూయ సీతక్కగారు జిల్లా కలెక్టర్ శ్రీ దివాకర TS IAS గారితో కలిసి రిబ్బన్ కత్తిరించి ఈ శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది.అనంతరం ఈ కార్యక్రమానికి సభాధ్యక్షత వహించినటువంటి జిల్లా సంక్షేమ అధికారిణి శ్రీమతి కూచన శిరీష గారు స్వాగతోపన్యాసం చేస్తూ మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలోని జిల్లా మహిళా సాధికారత కేంద్రం ద్వారా జిల్లాలో మహిళా ఆర్థిక అక్షరాస్యతను పెంపొందించడం కోసం నిర్వహించినటువంటి వివిధ కార్యక్రమాలను గూర్చి వివరించారు. అనంతరం మహిళలను స్వయం ఉపాధి వైపు నడిపించేలా రాష్ట్రం లోనే ఎక్కడా లేని విధంగా, తొలి సారి మన ములుగు జిల్లాలో మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆర్థిక సౌజన్యంతో (నిధులతో), డేటా ప్రో సంస్థ ట్రైనింగ్ పార్టనర్ గా రూపొందించిన మహిళలకు ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమంలో భాగంగా 175 మంది మహిళలకు ఒక్కొక్కరికీ రూ.లు 15,000 చొప్పున మొత్తం 175 మందికి రూ.లు 26,25,000/- కేటాయించడం జరిగిందని, 30 రోజుల పాటు ఇట్టి శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.అనంతరం జిల్లా కలెక్టర్ శ్రీ దివాకర %ూ ×ూూ% గారు మాట్లాడుతూ సమాజంలో ఒకప్పుడు మహిళలపై ఉన్న వివక్ష నేడు లేదని, అందరూ సమానంగా ఉపాధి అవకాశాల కోసం ప్రయత్నిస్తూ కుటుంబ నిర్వహణలో పురుషులతో సమా నంగా స్త్రీలు కూడా భాగమవుతున్నారని అన్నారు. ప్రభుత్వం కూడా మహిళల అభ్యున్నతికోసం ఎన్నో కార్యక్రమాలను తీసుకు వస్తున్నాయని, తమలోని సామర్థ్యాలు ఏంటి అనేది మహిళలు ఆలోచించుకొని,వచ్చిన అవకాశాలను అందిపుచ్చుకుని మహిళలు ఉన్నతంగా ఎదగాలని సూచించారు. గౌరవ మంత్రివర్యులు గారి ప్రత్యేక చొరవతో అనేక కార్యక్రమాలను మొట్టమొదట సారిగా మన ములుగు జిల్లాలో నిర్వహించుకుంటున్నామన్నారు. అనంతరం గౌరవ మంత్రి వర్యులు శ్రీమతి డా. దనసరి అనసూయ సీతక్క గారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ...ఇల్లాలి అక్షరాస్యత ఇంటికి వెలుగు అని, ఇల్లాలి “ఆర్థిక అక్షరాస్యత ఈ దేశానికే వెలుగు” అని ప్రగాఢంగా నమ్మిన మన గౌరవ ముఖ్యమంత్రివర్యులు శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారి సారథ్యంలో మహిళలను కోటీశ్వరులను చేయాలని ఉద్దేశంతో, మహిళలు ఆర్థిక స్వావలంబనతో ఎదిగేలా చేయడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం ముందుకు వెళ్తుందని అన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో స్త్రీని ఇంటి మహా లక్ష్మిగా భావించడం జరుగుతుందని, అందులో భాగంగానే మన ప్రజా ప్రభుత్వం మహా లక్ష్మీ ఉచిత బస్సు పథకం తీసుకు రావడం జరిగిందని అన్నారు. అన్ని విషయాల్లో మహిళలు కూడా భాగస్వామ్యం వహించేలా వంటింటి నుండి వారి అడుగు బయటకు పడేలా ఒక గుణాత్మకమైన మార్పును తీసుకు వచ్చిందని అన్నారు. మన ప్రజా ప్రభుత్వము తీసుకు వస్తున్న ప్రతీ పథకం యొక్క ఉద్దేశ్యం తెలంగాణ రాష్ట్రంలోని మహిళలకు ఆర్థిక స్వావలంబన చేకూర్చి తద్వారా సాధికారతను సాధించడమే అని అన్నారు.అందులో భాగంగానే వివిధ రంగాల్లో మహిళలకు విశేషమైన ప్రోత్సాహం అందించడం జరుగుతుందని అన్నారు. మన తెలంగాణా ప్రభుత్వం ఆ కోణంలోనే ఆలోచించి మహిళలకు, మహిళా సంఘాల ఆధ్వర్యంలో బస్సులు కొనుగోలు చేసి తెలంగాణా %=జ% కి అద్దెకివ్వడం ద్వారా వారిని ఓనర్లుగా తీర్చిదిదడం జరుగుతుందని ఇలా కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దేలా ప్రభుత్వం లక్ష్యాన్ని నిర్దేశించుకుందని అన్నారు. ప్రభుత్వం ద్వారా అందించే ఇందిరమ్మ ఇండ్లు కావచ్చు మరేదైనా ఇతర సంక్షేమ పథకాలు అన్నీ ఇంటి ఆడబిడ్డ పేరు మీదనే మంజూరు చేస్తూ తెలంగాణా ప్రభుత్వం ఆడబిడ్డలకు అండగా ఉంటుందని తెలిపారు. ముఖ్యంగా గ్రామీణ స్థాయిలో ఉన్న మహిళలను చిరు వ్యాపారులుగా తీర్చిదిద్దాలనే ఉద్దేశ్యంతోనే మహిళలకు ఈ ఉచితకుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరుగుతుందని అన్నారు. మహిళా సాధికారత కేంద్రం మరియు డేటా ప్రో సంస్థ (%చీ+నా%) ల ఆధ్వర్యంలో ప్రారంభించుకున్న ఈ శిక్షణ ద్వారా మీరంతా స్వయం ఉపాధి వైపు అడిగేయాలని, మీరు ఇప్పుడు వేసే ఈ తొలి అడుగులే ఓ మహా వ్యాపార సామ్రాజ్యాన్ని ఏర్పాటు చేసేలా ముందుకు తీసుకు వెళతాయని, కాకపోతే దానికి తగిన ఓర్పు, పట్టుదల, అంకిత భావం, ముఖ్యంగా కుటుంబం నుండి ప్రోత్సాహం అవసరం అని ఈ శిక్షణకు వచ్చిన మహిళలకు సూచించారు. అనంతరం ఈ శిక్షణలో పాల్గొనబోతున్న అక్కా చెల్లెల్లు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి రామకృష్ణ, మహిళా సాధికారత కేంద్రం కోఆర్డినేటర్ రమాదేవి,జిల్లా బాలల పరిరక్షణ అధికారి జె.ఓంకార్, సఖి సెంటర్ అడ్మిన్ లావణ్య, చైల్డ్ లైన్ కోఆర్డినేటర్ నరేష్ మరియు వివిధ విభాగాల సిబ్బంది, ఇతర జిల్లా స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, డేటా ప్రో సంస్థ సిబ్బంది, జిల్లా సంక్షేమాధికారి కార్యాలయ సిబ్బంది, శిక్షణకు విచ్చేసిన గ్రామ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగంపై అవగాహన సదస్సు...

**ముఖ్య అతిథులుగా శౌరెడ్డి గోపి రెడ్డి మాజీ ఎంపీటీసీ మాచర్ల, బహుజన ముక్తి పార్టీ జాతీయ అధ్యక్షులు దాస్రం నాయక్.. తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి శిరిశాల శ్రీనయ్య....**



**నాగార్జునసాగర్ / విజయపురి సౌత్ 18 మే (న్యూస్ : 9 ):**ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పల్నాడు జిల్లా విజయపురి సౌత్‌లో గల మాతా సరోవర్ రిసార్ట్ నాగార్జునసాగర్ కళా వేదికలో ఆదివారం నాడు భారత రాజ్యాంగం ద్వారా కల్పించిన సామాజిక సమానత్వం, కుల వివక్ష నేరం, షెడ్యూల్ ట్రైబ్స్ చట్టాలపై అవగాహన కార్యక్రమం పై శౌరెడ్డి గోపిరెడ్డి యం.థార్ ఆధ్వర్యంలో నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బహుజన్ ముక్తి పార్టీ ( బి.ఎం.పి ) జాతీయ అధ్యక్షులు శిరీషాల శ్రీనయ్య, నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శి కోల కృష్ణ, పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా కార్యక్రమానికి వచ్చిన వారి ఉద్దేశించి మాట్లాడుతూ బహుజనులపట్ల మరియు బహుజన మహిళల పట్ల ప్రస్తుత పరిస్థితుల్లో భౌతిక దాడులతోపాటుగా లైంగిక వేధింపులకు గురిచేస్తూ వారి మృతికి కారణమవుతున్నారని ఈ పరిణామాలను ఎప్పటికప్పుడు గమనించి బహుజన నాయకులు బాధితుల పక్షాన నిలబడి వారికి న్యాయం అందించే దిశగా వారి తరపున నిలబడి న్యాయ పోరాటాల ద్వారా న్యాయం జరిగే వరకూ నిరంతరం కృషి చేయాలని తద్వారా ఈ దాడులను అరికట్టవచ్చని మాట్లాడడం జరిగింది.అలాగే జాతీయ పార్టీలైన ప్రధాన నాలుగు పార్టీలలో బ్రాహ్మణ ఆధిపత్యం నెలకొని ఉందని తద్వారా బహుజనులకు ఎటువంటి ఆర్థిక,సామాజిక,రాజకీయ న్యాయం చేకూరడం లేదని కాబట్టి బహుజన ముక్తి పార్టీ బ్రాహ్మణేతర పార్టీగా జాతీయస్థాయిలో రూపొందించుకుందని తద్వారా బహుజన బిడ్డలైన ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనారిటీ ప్రజలంతా ఏకతాటిపైకి వచ్చి బహుజన ముక్తి పార్టీ ద్వారా రాజ్యాధికారం సాధించుకోవాలని దాని ద్వారా మన హక్కులు మనం సాధించుకోగలుగుతామని ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బహుజన ముక్తి పార్టీ ప్రధాన శ్రేణి నాయకులు, ఉమ్మడి నల్లగొండ జిల్లా బహుజన్ ముక్తి పార్టీ కమిటీ సభ్యులు,పలువురు న్యాయవాదులు,ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనారిటీ ప్రజా సంఘాల నాయకులతో పాటుగా అనేకమంది ప్రజలు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అభిమానులు,పలువురు బుద్ధిష్టులు, సామాజికవేత్తల తో పాటుగా తదితరులు పాల్గొనడం జరిగింది.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# “ఇది రివేంజ్ కాదు.. న్యాయం”



**ఢిల్లీ:**ఏప్రిల్ 22న పహల్గాం ఉగ్రదాడి జరిగినప్పటి నుంచీ ప్రతీకారంతో రగిలి పోతున్న భారత్ రెండు వారాల సమయం తీసుకుని పక్కాగా ప్లాన్ చేసింది. ఇందులో భాగంగా.. ఆపరేషన్ సిందూర్ పేరుతో పాకిస్థాన్ లోని ఉగ్రస్థావరాలపై దాడులు చేసింది. ఈ క్రమంలో సుమారు 100 మ ందికి పైగా ఉగ్రవాదులను మట్టుపెట్టింది. వీరికి ఆశ్రయం కల్పించిన పాక్ ను ఉక్కిరిబిక్కిరి చేసేసింది!ఈ విధంగా ఆపరేషన్ సిందూర్ జరిగిన రోజు నుంచి మూడు రోజుల పాటు పాకిస్థాన్ సైన్యాన్ని ఉక్కిరిబిక్కిరి చేసేసింది. పాక్ లోని కీలకమైన ప్రాంతాలను టార్గెట్ చేసి, కచ్చితమైన లక్ష్యాలతో నాశనం చేసింది. ఈ క్రమంలో ఈ దాడులకు సంబంధించి ఇప్పటికే పలు వీడియోలను విడుదల చేసింది ఇండియన్ ఆర్మీ. ఈ క్రమంలో తాజాగా మరో ఆసక్తికర వీడియోను పంచుకుంది.అవును.. ఆపరేషన్ సిందూర్ కు సంబంధించి ఇప్పటికే పలు వీడియోలు పంచుకున్న ఇండియన్ ఆర్మీ.. తాజాగా మరో వీడియోను షేర్ చేసింది. ఉగ్రస్థావరాలపై కచ్చితత్వంతో కూడిన దాడులు చేయడానికి సైన్యం ఎలా ప్లాన్ చేసిందీ ఈ వీడియోలో వివరించింది! ఈ సందర్భంగా... “ప్లాన్డ్.. ట్రైయిన్డ్.. ఎగ్జిక్యూటెడ్” అంటూ ఎక్స్ వేదికగా ఈ వీడియోను పంచుకుంది.ఈ వీడియోలోని సైనికులు... పహల్గాం ఉగ్రదాడితో దేశ ప్రజలలో ఆక్రోశం లావాలా పొంగిందని.. ఈసారి పాకిస్థాన్ కు తరతరాలు గుర్తించుకునేలా గుణపాఠం నేర్పాలనే ఒకే ఒక ఆలోచన సైనికుల మనసుల్లో ఉందని.. ఇది ప్రతీకార చర్య కాదని.. బాధిత కుటుంబాలకు సైన్యం చేసిన న్యాయమని.. ఉగ్రవాదులను పోషిస్తోన్న పాక్ కు తగిన గుణపాఠమని అన్నారు.

## మాజీ ఎంపీ నందిగం సురేశ్‌పై మరో కేసు జైలుకు వెళ్లినా దూకుడు తగ్గ లేదా



**అమరావతి:**వైసీపీ నేత, మాజీ ఎంపీ నందిగం సురేశ్‌పై మరో కేసు నమోదైంది. రాజధాని పరిధిలోని ఉద్ధండరాయునిపాలెం గ్రామంలో టీడీపీ నేత రాజుపై మాజీ ఎంపీ, ఆయన సోదరుడు ప్రభుదాసు కలిసి దాడి చేశారని బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. మాజీ ఎంపీ చేసిన దాడిలో తీవ్రంగా గాయపడిన బాధి తుడిని కుటుంబ సభ్యులు ఆస్పత్రిలో చేర్పించారు. బాధితుడు ప్రస్తుతం మంగళగిరి ఎయిమ్స్ లో చికిత్స పొందుతున్నాడు.వైసీపీలో దళిత నేతగా గుర్తింపు పొందిన నందిగం సురేశ్ 2019–24 మధ్య బాపట్ల ఎంపీగా పనిచేశారు. మాజీ ముఖ్యమంత్రి జగన్ కు ఆయన అత్యంత సన్నిహితుడిగా చెబుతారు. వైసీపీ అధికారంలో ఉండగా, నందిగం సురేశ్ తిరుగులేని నేతగా చెలామణీ అయ్యారు. రాజధాని అమరావతి పరిధిలో నివసిస్తున్న మాజీ ఎంపీ సురేశ్.. అమరావతి వ్యతిరేక ఉద్యమం నడిపడంలో తెరవెనుక పాత్ర ఉందనే ఆరోపణలు ఉన్నాయి. దీంతో ఆయనను రాజధాని రైతులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో రాజధాని పరిధిలోని టీడీపీ నేతతో ఆయన ఘర్షణకు దిగడం చర్చనీయాంశమవుతోంది.టీడీపీ కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత మాజీ ఎంపీ నందిగం సురేశ్‌పై ప్రభుత్వం కఠిన వైఖరి ప్రదర్శించిందని అంటారు. వైసీపీ హయాంలో నమోదైన ఓ హత్య కేసులో మాజీ ఎంపీని నిందితుడిగా చేర్చి అరెస్టు చేశారు. ఒకే సామాజికవర్గానికి చెందిన రెండు వర్గాలు పరస్పరం దాడి చేసుకోవడం, ఆ ఘటనలో మరియమ్మ అనే మహిళ మరణానికి మాజీ ఎంపీ నందిగం కారణమని ఫిర్యాదుతో ఆయనను అరెస్టు చేసి సుమారు 90 రోజులు జైలులో ఉంచారు. అదేవిధంగా మరికొన్ని కేసులు కూడా నమోదు అవడంతో ఆయన కోర్టు, పోలీసుస్టేషన్ల మధ్యే తిరగాల్సివస్తోందని చెబుతున్నారు.అదేవిధంగా టీడీపీ కేంద్ర కార్యాలయంపై దాడి కేసులోనూ మాజీ ఎంపీ నందిగంపై ఆరోపణలు ఉన్నాయి. ప్రస్తుతం పాత కేసులు అన్నింటిపైనా బెయిల్ తెచ్చుకున్న ఆయన టీడీపీ నేతపై దాడి చేయడంతో ప్రభుత్వం ఎలా స్పందిస్తుందనేది ఉత్కంఠ రేపుతోంది.

## హైదరాబాద్‌కు తప్పిన పెను ముప్పు ఇద్దరు ఉగ్రవాదులు అరెస్టు



**హైదరాబాద్:**తెలంగాణ పోలీసుల అప్రమత్తతతో పెను ముప్పు తప్పింది. హైదరాబాద్లో పేలుళ్లకు కుట్రపన్నిన ఇద్దరు ఉగ్రవాదులను కౌంటర్ ఇంటెలిజెన్స్ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. సౌదీ నుంచి ఐసీస్ ఆదేశాలతో నగరంలో విధ్వంసం సృష్టించేందుకు దుం డగలు ప్రయత్నించారని పోలీసులు తెలిపారు. మన పోలీసుల అప్రమత్తత కారణంగా హైదరాబాద్ నగరానికి పెను ముప్పు తప్పిందని చెప్పవచ్చు. దుండగుల కుట్రను ఎలా ఛేదించిందీ పోలీసు అధికారులు వెల్లడించారు.సౌదీ నుంచి వచ్చిన ఆదేశాలతో నగరంలో విధ్వంసం సృష్టించేందుకు ఇద్దరు దుండగులు పక్కా ప్లానింగ్ తో నగరంలోకి అడుగు పెట్టారని మన కౌంటర్ ఇంటెలిజెన్స్ కు సమాచారం వచ్చినట్లు చెబుతున్నారు. ఇద్దరు దుండగుల్లో ఒకరు హైదరాబాద్ నగరానికి చెందిన వాడు కాగా, మరొకడు ఏపీలోని విజయనగరానికి చెందిన వాడిగా పోలీసులు గుర్తించారు.దుండగులు ఇద్దరు నగరంలో పేలుళ్లకు ప్లాన్ చేస్తుండటంతో పోలీసులు స్పెషల్ ఆపరేషన్ నిర్వహించారు. దుండగులు సిరాజ్, సమీర్ ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. విజయనగరంలో పేలుడు పదార్థాలు కొనుగోలు చేసి హైదరాబాద్ లో డమ్మీ బ్లాస్ట్ కు ఈ ఇద్దరు సిద్ధమయ్యారని పోలీసులు చెబుతున్నారు. దుండగులను అదుపులోకి తీసుకున్న పోలీసులు వారికి ఉగ్ర లింకులు ఎలా ఏర్పడిందీ విచారిస్తున్నారు. నగరంలో పేలుళ్లకు ప్రయత్నించిన వారిద్దరూ తెలుగు వారే కావడంపై ఆందోళన వ్యక్తమవుతోంది.

# యూఎస్ లో వంతెనను ఢీకొన్న నేవీ నౌక



**న్యూయార్క్ :**న్యూయార్క్ లోని బ్రూక్లిన్ వంతెనను మెక్సికన్ నేవీ శిక్షణా నౌక ఢీకొట్టింది. ఈ ప్రమాదానికి సంబంధించిన పలు వీడియోలు నెట్టింట వైరల్ గా మారాయి. ఓడకు సంబంధించిన మూడు మాస్ట్ ల పైభాగం ఐకానిక్ బ్రిడ్జ్ ని ఢీకొట్టడంతో ఈ ప్రమాదం చోటు చేసుకొంది. ఈ ఘటనలో ఇద్దరు మరణించగా.. సుమారు 19 మంది గాయపడ్డారు.అవును... బ్రూక్లిన్ వంతెనను మెక్సికన్ నౌక ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరు మృతి చెందగా.. 19 మంది గాయపడ్డారు. గాయపడినవారిలో ఇద్దరి పరిస్థితి విషయంగా ఉందని చెబుతున్నారు. మెక్సికన్ నౌక తూర్పు నది గుండా వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదం జరిగిన సమయంలో ఓడలో సుమారు 277 మంది ఉన్నారని చెబుతున్నారు.ఈ సందర్భంగా స్పందించిన న్యూయార్క్ మేయర్ ఎరిక్ ఆడమ్స్... ఈ ఘటనలో ఇద్దరు మరణించగా, 19 మంది గాయపడ్డారని, వారిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉందని తెలిపారు. ఈ సందర్భంగా స్పందించిన మెక్సికన్ నేవీ... సుమారు 297 అడుగుల పొడవు, 40 అడుగుల వెడల్పు గల అకాడమీ శిక్షణ నైక కువాటెమోక్ ఈ ప్రమాదంలో దెబ్బతిం దని తెలిపింది!ఇదే సమయంలో.. ఈ నౌక ప్రతీ సంవత్సరం మిలటరీ స్కూల్ శిక్షణ పూర్తి చేయ డానికి బయలుదేరుతుందని చెబుతున్నారు.

## ఇస్రో 101వ రాకెట్ ప్రయోగం దీనివల్ల ప్రయోజనాలేమిటో తెలుసా



**ఢిల్లీ:**భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) ఇటీవల పలు సంచలనాలు సృష్టిస్తోన్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో తాజాగా 101వ రాకెట్ ను ప్రయోగించింది. ఇందులో భాగ ంగా.. పీ.ఎస్.ఎల్.వీ – సీ 61 రాకెట్ నింగిలోకి దూసుకెళ్లింది. దీనితో.. ఈఓఎస్–09 (రీశాట్–1బి) ఉపగ్రహాన్ని పీ.ఎస్.ఎల్.వీ. నింగిలోకి తీసుకెళ్లింది. ఈ సమయంలో సాంకేతిక లోపం ఏర్పడింది.అవును... ఇస్రో చేపట్టిన 101వ రాకెట్ ప్రయోగం పీ.ఎస్.ఎల్.వీ – సీ 61 ప్రయోగంలో సాంకేతిక సమస్య ఎదురైంది. భూ పరిశీలనకు చెందిన ఈఓఎస్ – 09 ఉపగ్రహాన్ని నింగిలోకి తీసుకెళ్లిన కాసేపటి తర్వాత పీ.ఎస్.ఎల్.వీ – సీ 61 ప్రోగ్రాంలో సాంకేతిక సమస్య ఎదురైంది. దీంతో.. ఈ ప్రయోగం పూర్తి కాలేదు. దీనిపై ఇస్రో చైర్మన్ స్పందించారు.

# ఏపీ ఫ్యూచర్ లీడర్స్ మీద బీజేపీ ఫోకస్

**అమరావతి:**ఏపీలో బీజేపీకి ఏమి ఉంది ఎంత వరకూ బలం ఉంది అంటే రాజకీయాల మీద పూర్తి అవగాహన ఉన్న వారికి అన్నీ తెలుసు. బీజేపీ ఇచ్చేది పొత్తులలో నైతిక మద్దతు మాత్రమే. ఇక గ్రౌండ్ లో బీజేపీకి పెద్దగా బలం లేదు, అంతే కాదు సొంతంగా పోటీ చేస్తే డిపాజిట్లు రావు అన్నది కూడా తెలుసు.అయితే కేంద్రంలో బీజేపీ బలంగా ఉంది. ఆ పార్టీని దాటుకుని సమీప భవిష్యత్తులో ముందుకు వెళ్ళేందుకు మరో ఆల్టర్నేటివ్ పార్టీ కూడా జాతీయ స్థాయిలో లేకపోవడం బీజేపీకి వరంగా ఉంది. ఈ నేపథ్యంలో బీజేపీ కేంద్రంలో బలంగా ఉండడమే ఏపీ లాంటి చోట్ల ఆ పార్టీ పొత్తు రాజకీయాలకు రాయబేరాలకు ఎంగతానో ఉపయోగపడుతోంది.మరో వైపు చూస్తే బీజేపీ పొత్తులలోనే ఎపుడూ గెలుస్తూ వస్తోంది. ముఖ్యంగా టీడీపీ ఏర్పాటు అయ్యాక బీజేపీకి అప్పటిదాకా ఉన్న ఓటు బ్యాంక్ అటు టర్న్ అయింది అలా టర్న్ అయిన ఓటు బ్యాంక్ ని బీజేపీ తిరిగి పొందలేకపూఅతోంది. దాంతో టీడీపీతోనే ఉమ్మడి ఏపీలో విభజన ఏపీలో పొత్తు పెట్టుకునే సీట్లూ ఓట్లూ తెచ్చుకుంటోంది.తమాషా ఏంటి అంటే ఏపీలో ఉన్న మూడు ప్రాంతీయ పార్టీలు బీజేపీతో ప్రత్యక్షంగా పరోక్షంగా చెలిమి చేసేందుకు యత్నించడానికి చూడడమే. 2014 నుంచి 2018 దాకా బీజేపీ టీడీపీ ఘట బంధన్ కొనసాగించి. ఇక అదే టైంలో వైసీపీతో కూడా బీజేపీ సాఫ్ట్ కార్నర్ తో ఉంటూ వచ్చింది బహుశా ఇలాంటి అనుమానాలే బీజేపీతో టీడీపీ 2018లో కటీఫ్ ఇవ్వడానికి కారణం అయ్యాయని చెప్పాలి.ఇక 2019లో వైసీపీ అధికారంలోకి వచ్చింది. అలా బీజేపీతో పరోక్షంగా వైసీపీ స్నేహంగా ఉందని



అంతా అనుకున్నారు ఇక 2024లో చూస్తే జనసేన టీడీపీలతో బీజేపీ చేతులు కలిపి కూటమి ప్రభుత్వంలో చేరింది. ఇక చూస్తే 2019 నుంచి 2024 మధ్యలో బీజేపీ ఏపీ పాలిటిక్స్ లో ఫ్యూచర్ లీడర్స్ గా జగన్ ని పవన్ ని చూసేది. 2020లోనే జనసేనతో పొత్తు పెట్టుకున్న బీజేపీకి ఏపీలో మరో రెండు దశాబ్దాలకు పైగా రాజకీయం చేసే బలమైన రాజకీయ నేతలు యువ నేతలు కావాల్సి వచ్చిందని అంటారు.అలా జగన్ తో ఒక వైపు పవన్ తో మరో వైపు బీజేపీ ఉంటూ వచ్చిందని ప్రచారంలో ఉంది. ఇక 2024లో చూస్తే పవన్ తో పూర్తిగా మిత్రుత్వం ప్రదర్శిస్తూ వస్తున్న బీజేపీ ఇటీవల కాలంలో టీడీపీలో యువ నేత భావి నాయకుడు అయిన లోకేష్ ని కూడా చేరదీయడాన్ని అంతా చూస్తున్నారు. తన వద్దకు కోరి ప్రధాని నరేంద్ర మోడీ పిలిపించుకోవడాన్ని చూసిన వారు అంతా ఏపీలో యూత్ లీడర్స్ మీద బీజేపీ ఫోకస్ చేస్తోంది అని అంటున్నారు.ఇక చూస్తే కనుక లోకేష్ లోని నాయకత్వ లక్షణాలను కూడా గమనిస్తూ వస్తున్న బీజేపీ భవిష్యత్తు రాజకీయ అవసరాల దృష్ట్యానే ఆయనతో కూడా మంచి అనుబంధం పెనవేసుకోవాలని చూస్తోంది అని అంటున్నారు ఇక ఇక్కడ చూస్తే వైసీపీ అధినేత జగన్ మీద బీజేపీ పెద్దల ఆలోచనలు ఏమిటి అన్న చర్చ కూడా సాగుతోంది. ఏపీలో టీడీపీ కానీ జనసేన కానీ వైసీపీతో ఏ విధనా బీజేపీ సాఫ్ట్ కార్నర్ చూపించినా అసలు సహించరు అని అంటారు.

అయితే జాతీయ రాజకీయాలలో గండర గండడుగా పేరు గడించిన బీజేపీ ఏపీ రాజకీయాల్లో తనకు ఏది అనుకూలమో చూసుకుని తప్పకుండా చేస్తుందని భావిస్తున్నారు. అయితే జగన్ పాలనలో లిక్కర్ స్కాం జరిగిందని కూటమి ప్రభుత్వం కేసులు నమోదు చేస్తోంది. దీని మీద ఈడీ కూడా చూపు చూస్తోంది. ఈ నేపథ్యంలో జగన్ విషయంలో బీజేపీ కేంద్ర పెద్దల ఆలోచనలు ఏమిటి అన్నవి తొందరలోనే తెలుస్తాయని అంటున్నారుఏది ఏమైనా చంద్రబాబుని సీనియర్ పొలిటీషియన్ గా భావిస్తున్న బీజేపీ భవిష్యత్తులో తాను బలపడాలీ అంటే ఫ్యూచర్ లీడర్స్ తోనే చెలిమి చేయాలని లెక్క వేసుకుని మరీ కొత్త రాజకీయాలకు తెర తీస్తోంది అని అంటున్నారు. చంద్రబాబు రాజకీయ చాణక్యుడు. ఆయన కనుక రాజకీయ విశ్రాంతిని కోరుకుంటే బీజేపీ తరువాత తరం నేతలతో తనదైన రాజకీయాలను చాలా ఈజీగా పండించుకుంటూ ముందుకు అడుగులు వేస్తుందని అంటున్నారు. మరి బీజేపీ ఆశలు నెరవేరుస్తూ ఆ పార్టీ బంధంలో దీర్ఘ కాలం ప్రయాణం చేసే నమ్మకమైన యువ నేత ఏపీలో ఎవరు అన్నదే చర్చగా ఉంది.

# ఒవైసీపై పాక్ లో ట్రోల్స్ ‘బావమరిది’ అంటూ స్పందించిన ఎంపీ



**ఢిల్లీ:**పహల్గాం ఉగ్రదాడి అనంతరం పాకిస్థాన్ పై అవిరామంగా విరుచుకుపడుతున్నారు హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ. ఈ నేపథ్యంలో... విదేశాలకు వెళ్లే ఏడు ప్రతినిధి బృందాల్లో ఆయననూ ఎంపిక చేసింది కేంద్రం. ఈ సందర్భంగా హైదరాబాద్ లో మీడియాతో మాట్లాడిన ఆయన.. తనను పాకిస్థానీలు ట్రోల్స్ చేయడంపై స్పందిస్తూ.. ఆసక్తికర కౌంటర్ ఇచ్చారు.అవును... గత కొన్ని రోజులుగా పాకిస్థాన్ పై విపరీతంగా విరుచుకుపడుతూ, ఆ దేశం మానవాళి మనుగడకు ముప్పుగా మారిందని అంటున్నారు. పాక్ కు బుద్ధి చెప్పాల్సిందే అని ఫైరవుతున్నారు. దీంతో.. సోషల్ మీడియాలో పాకిస్థానీలు ఒవైసీని ట్రోల్స్ చేయడం మొదలుపెట్టారు. దీనిపై తాజాగా స్పందించిన ఎంఐఎం అధినేత.. నవ్వుతూ కౌంటర్ ఇచ్చారు.ఇందులో భాగంగా... పాకిస్థాన్ కు ఒక్క దుల్హే భాయి (బావమరిది) ఉంటే అది తానే అని.. తనను మించిన ధైర్యంగా, అందంగా మాట్లాడగలిగేవారెవరూ వారికి కనిపించడం లేదని.. వారికి భారత్ లో కనిపించేది తాను మాత్రమే అని అన్నారు. ఈ సందర్భంగా.. తనను చూడాలని, తన ప్రసంగాలు వినాలని.. ఫలితంగా మీ జ్ఞానం పెరుగుతుందని, మీ మెదడులో ఉన్న చెడు, అజ్ఞానం పోతుందని పాక్ కు సూచించారు ఒవైసీ!కాగా... పహల్గాం ఉగ్రదాడి అనంతరం కేంద్రం నిర్వహించిన అఖిలపక్ష సమావేశానికి తొలుత ఒవైసీని కేంద్రం ఆహ్వానించలేదు. ఒవైసీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. దీంతో.. అమిత్ షా స్వయంగా ఒవైసీని ఆహ్వానించారు. అప్పటి నుంచి.. అన్ని అఖిలపక్ష సమావేశాలకూ ఒవైసీ హాజరవుతూ వచ్చారు. ఈ సమయంలో విదేశాల్లో భారత వాణిని వినిపించడానికి ఆయనను కేంద్రం ఎంపికచేసింది.ఇక.. పహల్గాం ఉగ్రదాడి అనంతరం హైదరాబాద్ ఎంపీ ఒవైసీ తీవ్ర విమర్శలు చేసిన సంగతి తెలిసిందే. ఇదే సమయంలో.. శుక్రవారం ప్రార్థనల ముందు మసీదులో నలుపు రంగు పట్టీలను ధరించాలని సూచించారు. ఇదే సమయంలో పాక్ నేతలు చేస్తోన్న రెచ్చగొట్టే వ్యాఖ్యలకు ధీటుగా స్పందించారు. దేశ భద్రత విషయంలో భారత్ కు తాను అండగా నిలుస్తానని ప్రకటించారు.ఈ సందర్భంగా... పాకిస్థాన్ ముర్దాబాద్ హిందూస్థాన్ జిందాబాద్ అంటూ గట్టిగా నినదించిన ఆయన వీడియోలు మతాలకు అతీతంగా ఆయనకు మరింత ప్రజాదరణ తెచ్చిపెట్టాయనే చెప్పాలి! దీంతో.. పాక్ లో ఆయనపై ట్రోల్స్ మొదలయ్యాయి. దీనిపై స్పందించిన ఒవైసీ... తాను పాక్ కు బావమరిదిని అని సరదాగా స్పందించారు!

# డ్రోన్స్ ఎగుమతి హబ్ గా భారత్ షాకింగ్ గా జాబ్స్, మార్కెట్ లెక్కలు

**రష్యా :**భారత్ లో డ్రోన్ల పరిశ్రమ వేగంగా విస్తరిస్తోంది. ఈ క్రమంలో స్వదేశీ సాంకేతికపై దృష్టి సారిస్తూ అనేక సంస్థలు ముందుకు వస్తున్నాయి. ఇదే సమయంలో.. డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్ మెంట్ ఆర్గనైజేషన్ (డీ.ఆర్.డీ.ఓ) మానవ రహిత విమానం డ్రోన్లను అభివృద్ధి చేస్తోంది. ఇదే సమయంలో.. మరికొన్ని ప్రముఖ సంస్థలూ ఈ అధునాతన డ్రోన్ల తయారీని చేపడు తున్నాయి.అవును... భారత్ లో డ్రోన్ల పరిశ్రమ వేగంగా విస్తరిస్తోంది. ఇప్పటికే డీ.ఆర్.డీ.ఓ మానవ రహిత విమానం డ్రోన్లను అభివృద్ధి చేస్తోంది. మరోపక్క అదానీ డిఫెన్స్ అండ్ ఏరోస్పేస్, టాటా అడ్వాన్స్ సిస్టమ్స్, హిందూస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ వంటి ప్రముఖ సంస్థలు ఈ అధునాతన డ్రోన్ల తయారీని చేపడుతున్నాయి. వీటిని సరిహద్దులో నిఘా, యుద్ధం కోసం రూపొందిస్తున్నారు!వాస్తవానికి ఇటీవల భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ లో ఇజ్రాయెల్ టెక్నాలజీతో బెంగళూరు స్టార్టప్ తయారు చేసిన స్కై స్ట్రైకర్ ఆత్మాహుతి



డ్రోన్లను సైన్యం వినియోగించిన సంగతి తెలిసిందే. ఇదే సమయంలో.. హైదరాబాద్ కు చెందిన మారుత్ డ్రోన్స్ లాంటివి సైన్యానికి అవసరమైన ఔషధాలు, సరుకుల రవాణాకు కీలకంగా పనిచేశాయి.ఈ నేపథ్యంలో ఈ డ్రోన్ల రంగానికి అటు కేంద్ర ప్రభుత్వం, ఇటు రాష్ట్ర ప్రభుత్వాల నుంచి ప్రోత్సకాలు అందుతున్నాయి. ఇందులో భాగంగా.. 2024లో ప్రవేశపెట్టిన డ్రోన్ శక్తి పథకం, రక్షణ డ్రోన్ల అభివృద్ధికి నిధులను కేటాయించింది. ఈ సమయంలో స్టార్టప్ లకు రాయితీలు, రీసెర్చ్ కోసం గ్రాంట్లు అందిస్తోంది.ఈ క్రమంలో భారత డ్రోన్ మార్కెట్ విలువ రాబోయే ఐదారేళ్లలో (2030 నాటికి) సుమారు రూ.2 లక్షల కోట్లకు చేరుకుంటుందని అంచనా వేస్తున్నారు. ఇందులో రక్షణ డ్రోన్లదే అధిక వాటా కాగా... తర్వాత స్థానంలో వ్యవసాయం, విపత్తు నిర్వహణ, లాజిస్టిక్స్ మొదలైన విభాగాల్లోనూ డ్రోన్లకు అధిక గిరాకీ ఉంటోందని అంటున్నారు.ఈ విధంగా డ్రోన్ల తయారీ రంగం అభివృద్ధి చెంది, భవిష్యత్తులో మన దేశాన్ని డ్రోన్ల ఎగుమతి హబ్ గా మార్చేందుకు దోహదం చేస్తాయని అంటున్నారు. ఈ సందర్భంగా... ఈ రంగంలో వేలాది కొత్త ఉద్యోగాలు వస్తున్నాయి. ప్రధానంగా సాఫ్ట్ వేర్ డెవలప్ మెంట్, తయారీ రంగాల్లో నిపుణులకు అధిక గిరాకీ ఉంటోందని చెబుతున్నారు.

# అమెరికాను వణికించిన టోర్నడో 27 మంది మృతి కర్ఫ్యూ విధించిన అధికారులు



**అమెరికా:**అమెరికా మధ్య–పశ్చిమ ప్రాంతాన్ని ఒక భయంకరమైన తుఫాను అతలాకుతలం చేసింది. ఈ బీభత్సంలో ఇప్పటివరకు కనీసం 27 మంది ప్రాణాలు కోల్పోయారు. వీరిలో కెంటకీలో సంభవించిన పెనుగాలుల కారణంగా మరణించిన తొమ్మిది మంది కూడా ఉన్నారు. శుక్రవారం రాత్రి లారెల్ కౌంటీలో వచ్చిన టోర్నడో కారణంగా చాలా మంది తీవ్రంగా గాయపడ్డారని కెంటకీ అధికారులు తెలిపారు. లారెల్ కౌంటీ షెరీఫ్ జాన్ రూట్ కార్యాలయం సోషల్ మీడియాలో ఒక ప్రకటన విడుదల చేస్తూ, ప్రాణాలతో బయటపడిన వారి కోసం ప్రభావిత ప్రాంతంలో గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని తెలిపింది.ఇదిలా ఉండగా మిస్సోరీలో ఏడుగురు మరణించారు. అధికారులు ఇంటింటికి వెళ్లి చిక్కుకున్న లేదా గాయపడిన వారి కోసం వెతుకుతున్నారు. మిస్సోరీలో కనీసం ఒక టోర్నడోతో సహా అనేక తుఫానులు సంభవించాయి. ఈ తుఫానులు శుక్రవారం వచ్చిన భీకరమైన వాతావరణ వ్యవస్థలో భాగం, దీని కారణంగా విస్కాన్సిన్‌లో టోర్నడో వచ్చింది. గ్రేట్ లేక్స్ ప్రాంతంలో లక్షలాది మంది వినియోగదారులు విద్యుత్ లేకుండా ఉండాల్సి వచ్చింది. టెక్సాస్‌లో తీవ్రమైన వేడి గాలులు వీచాయి.తుఫాను కారణంగా భవనాలు ధ్వంసమయ్యాయి. చెట్లు, విద్యుత్ స్తంభాలు నేలకూలాయి. అధికారులు స్థానికులను సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని విజ్ఞప్తి చేశారు. సెయింట్ లూయిస్ మేయర్ కారా స్పెన్సర్ మాట్లాడుతూ.. ఈ విపత్తు కారణంగా 5,000 కంటే ఎక్కువ ఇళ్లు దెబ్బతిన్నాయని తెలిపారు.అనేక ప్రాంతాల్లో కర్ఫ్యూ విధించారు. పరిస్థితి నిజంగా వినాశకరమని స్పెన్సర్ అన్నారు. నగరంలో అత్యవసర పరిస్థితిని ప్రకటించే ప్రక్రియ కొనసాగుతోందని, అత్యధిక నష్టం జరిగిన ప్రాంతాల్లో కర్ఫ్యూ విధించామని ఆమె తెలిపారు. వాతావరణ శాఖ ప్రకారం.. సెయింట్ లూయిస్ ప్రాంతంలోని సంభవించింది.

# ఒకే రాత్రిలో 273 డ్రోన్లతో దాడి మూడేళ్లలో ఇదే అతిపెద్దదట

**రష్యా :**టర్కీ వేదికగా ఉక్రెయిన్, రష్యా మధ్య దాదాపు మూడేళ్లుగా కొనసాగుతున్న భీకర యుద్ధానికి తెరదించే ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ సమయంలోనే తూర్పు యూరప్‌లో పరిస్థితి మరింత దిగజారుతోంది. ఒకవైపు శాంతి చర్చల కోసం ఆశలు చిగురిస్తుండగా మరోవైపు రష్యా ఉక్రెయిన్‌పై తన సైనిక చర్యలను మరింత తీవ్రతరం చేసింది. తాజాగా రష్యా ఉక్రెయిన్‌పై భారీ డ్రోన్ దాడికి పాల్పడింది. ఉక్రెయిన్ అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం.. 2022లో రష్యా పూర్తిస్థాయిలో దండయాత్ర ప్రారంభించిన తర్వాత ఇది ఉక్రెయిన్‌పై జరిగిన అతిపెద్ద డ్రోన్ దాడుల్లో ఒకటిగా తెలుస్తోంది. ఈ దాడుల్లో ఒకరు ప్రాణాలు కోల్పోగా పలువురు గాయపడ్డారు.వార్తా సంస్థల కథనాల ప్రకారం.. ఆదివారం రాత్రి రష్యా ఉక్రెయిన్‌పై వందల సంఖ్యలో పేలుడు డ్రోన్‌లను ప్రయోగించింది. ఉక్రెయిన్ వైమానిక దళం తెలిపిన వివరాల ప్రకారం.. రష్యా ఒక్క రాత్రిలోనే ఏకంగా 273 పేలుడు పదార్థాలు నింపిన డ్రోన్‌లను ఉక్రెయిన్ గగనతలంలోకి పంపింది. అయితే, ఉక్రెయిన్ బలగాలు అప్రమత్తంగా వ్యవహరించి వాటిలో 88 డ్రోన్‌లను సమర్థవంతంగా



కూల్చివేశాయి. అంతేకాకుండా, దాదాపు 128 డ్రోన్‌లను ఎలక్ట్రానిక్ వార్‌ఫేర్ టెక్నాలజీని ఉపయోగించి గాలిలోనే జామ్ చేయగలిగాయి. అయినప్పటికీ, కొన్ని డ్రోన్‌లు లక్ష్యాలను చేరడంలో విజయం సాధించాయి. ఫలితంగా ప్రాణనష్టం, ఆస్తి నష్టం సంభవించింది.కీవ్ ప్రాంత గవర్నర్ మైకోలా కలాష్నిక్ ఈ దాడికి సంబంధించిన వివరాలను వెల్లడించారు. ఈ ప్రాంతంపై జరిగిన డ్రోన్ దాడిలో ఒక మహిళ ప్రాణాలు కోల్పోయింది. అంతేకాకుండా, ఈ దాడుల్లో మరో ముగ్గురు పౌరులు తీవ్రంగా గాయపడ్డారు. బాధితులకు తక్షణ వైద్య సహాయం అందించడానికి చర్యలు తీసుకుంటున్నారు. ఈ దాడులు శుక్రవారం మాస్కో, కీవ్ మధ్య సంవత్సరాల తర్వాత జరిగిన మొట్టమొదటి ప్రత్యక్ష చర్చల అనంతరం చోటుచేసుకోవడం గమనార్హం. టర్కీలో జరిగిన ఈ చర్చల్లో యుద్ధాన్ని నిలిపివేయడానికి ఎటువంటి ఒప్పందం కుదరలేదు.సైనిక చర్యలు కొనసాగుతుండగానే శనివారం ఒక ఆందోళనకరమైన నివేదికను ప్రచురించింది. ఆ నివేదిక ప్రకారం ఈశాన్య ఉక్రెయిన్‌లోని సుమీ ప్రాంతంలో ఒక ప్రయాణీకుల బస్సుపై రష్యా డ్రోన్ దాడి చేసింది. ఈ దారుణమైన దాడిలో కనీసం తొమ్మిది మంది ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. ఇలాంటి వరుస దాడులు రష్యా, ఉక్రెయిన్ మధ్య శాంతి నెలకొనే అవకాశాలను మరింత సంక్లిష్టం చేస్తున్నాయి. అంతకుముందు, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మధ్యవర్తిత్వంతో 30 రోజుల తాత్కాలిక కాల్పుల విరమణ ప్రకటించబడినప్పటికీ అది ఎక్కువ కాలం నిలవలేదు. ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోడిమిర్ జెలెన్స్కీ మాత్రం పూర్తి స్థాయి శాశ్వత కాల్పుల విరమణ కోసం గట్టిగా డిమాండ్ చేస్తున్నారు.

# పెద్దిరెడ్డి ఫ్యామిలీపై పెద్ద స్కెచ్ అందరినీ ఒకేసారి



**రాయలసీమ:**వైసీపీలో ప్రధాన నేత, మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుటుంబం మొత్తం ఒకేసారి చిక్కుల్లో పడిందా? వైసీపీ అధినేత జగన్ తర్వాత పార్టీలో అంత పవర్ ఫుల్ లీడరుగా పెద్దిరెడ్డికి గుర్తింపు ఉంది. పార్టీ అధికారంలో ఉండగా, రాయలసీమలోని నాలుగు ఉమ్మడి జిల్లాల్లో పెద్దిరెడ్డి హవా నడిచేది. అక్కడ ఆ యనే సీఎం అన్నట్లు ఉండేదంటారు. అయితే అప్పట్లో అంత పవర్ చూపిన పెద్దిరెడ్డికి ఇప్పుడు అదే సమస్యగా మారిందని అంటున్నారు. సీనియర్ నేత పెద్దిరెడ్డితోపాటు ఆయన కుమా రుడు ఎంపీ మిథున్ రెడ్డి, సోదరుడు ద్వారకానాథరెడ్డి, ఇతర కుటుంబ సభ్యులను ఒకేసారి జైలుకు పంపాలని ప్రభుత్వం వ్యూహం రచించినట్లు ప్రచారం జరుగుతోంది.వైసీపీలో కీలక నేత పెద్దిరెడ్డి కుటుంబాన్ని చిక్కుల్లో పడేయడం ద్వారా రాయలసీమలో రాజకీయంగా పట్టుసాధించాలని కూటమి ప్రభుత్వం వ్యూహరచన చేస్తున్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. అందుకే పెద్దిరెడ్డి కుటుంబంలో ప్రతిఒ క్కరిపై ఏదో ఒక కేసు నమోదు చేసేలా పావులు కదుప ుతున్న ట్లు చెబుతున్నారు. ఇప్పటికే పెద్దిరెడ్డి, ఆయన కుమారుడు మిథున్ రెడ్డి, సోదరుడు ద్వారాకానాథరెడ్డిపై కేసులు నమో దయ్యాయి. కుటుంబంలోని కొందరు మహిళలను కూడా నిందితుల జాబితాలో చేర్చారంటున్నారు. దీంతో ఏ క్షణమైనా వారి అరెస్టు జరగొచ్చనే టాక్ వినిపిస్తుంది. అంతేకాకుండా పెద్దిరెడ్డి కుటుంబంపై కేసులను ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ పర్యవే క్షిస్తున్నారని అంటున్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు, మాజీ మంత్రి పెద్దిరెడ్డిది ఒకే జిల్లా. చంద్రబాబుకు దీటుగా రాజకీ యాలు చేస్తున్న పెద్దిరెడ్డి గత ప్రభుత్వంలో చాలా కీలకంగా పని చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఆయన బావమరిది బాలక్రిష్ణ ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పం, హిందుపురం నియోజకవర్గాల్లో వారికి ఓటమి రుచి చూపించాలని ఉవ్విళ ూరారారు. అయితే మారిన రాజకీయ పరిస్థితుల్లో పెద్దిరెడ్డి తన సొంత నియోజకవర్గంలో అడుగుపెట్టలేని పరిస్థితిని ఎదుర్కొం టున్నారు. పెద్దిరెడ్డి పుంగనూరు ఎమ్మెల్యేగా ఉండగా, ఆయన సోదరుడు తంబళ్లపల్లె ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. వీరిద్దరు ప్రస్తుతం తమ నియోజకవర్గాలకు ఏడాదిగా దూరంగా ఉండా ల్సిన పరిస్థితి నెలకొంది. మరోవైపు పెద్దిరెడ్డి, ఆయన సోద రుడు ఇతర కుటుంబ సభ్యులపై అటవీ భూముల ఆక్రమణ కేసు నమోదయ్యాయి. పెద్దిరెడ్డి కుమారుడు ఎంపీ మిథున్ రెడ్డిపై లిక్కర్ స్కాం కత్తి వేలాడుతోంది. ఈ కేసులో ఆయనకు అరెస్టు నుంచి సుప్రీంకోర్టు రక్షణ కల్పిస్తోంది.ప్రభుత్వం సుప్రీంలో న్యాయపోరాటం ద్వారా మిథున్ రెడ్డి అరెస్టుకు పావులు కదుపుతోందని అంటున్నారు. ఈ కేసును ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యవేక్షిస్తున్నట్లు చెబుతున్నారు. లిక్కర్ స్కాంలో వైసీపీలో బిగ్ బాస్ ప్రమేయం ఉందనే అనుమానంతో ప్రభుత్వాధినేతే స్వయంగా రంగంలోకి దిగి రోజూ కేసు దర్యాప్తు సమాచారం తెలుసుకుంటున్నారని అంటున్నారు. దీంతో మిథున్ రెడ్డికి ఎక్కువ కాలం రక్షణ ఉండకపోవచ్చనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మరోవైపు డిప్యూటీ సీఎం పవన్ ప్రత్యక్ష పర్యవేక్షణతో పెద్దిరెడ్డిపై అటవీ శాఖ కేసు నమోదు చేసిందని అంటున్నారు. పోలీసు కేసులు కన్నా అటవీ కేసులు పకడ్బందీగా ఉంటాయనే ప్రచారంతో సీనియర్ నేత పెద్దిరెడ్డికి ఇక్కట్లు తప్పవని టాక్ వినిపిస్తోంది.ఇలా మొత్తం పెద్దిరెడ్డి కుటుంబాన్ని చిక్కులు పడేసి రాజకీయంగా రాయలసీమలో పట్టు పెంచుకోవాలని టీడీపీ కూటమి సన్నాహాలు చేస్తోందంటున్నారు. ఒకప్పుడు ముఖ్యమంత్రి చంద్రబాబును రాజకీయంగా దెబ్బతీయాలని చూసి కుప్పం రాజకీయాల్లో వేలు పెట్టిన పెద్దిరెడ్డికి చంద్రబాబు రిటర్న్ గిఫ్ట్ తో ఉక్కిరిబిక్కిరి చేస్తున్నారని అంటున్నారు. మరోవైపు పెద్దిరెడ్డి కుటుంబంపై కేసులను మంత్రి నారా లోకేశ్ కూడా ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారని అంటున్నారు. తన యువగళం పాదయాత్ర ప్రారంభంలో రాయలసీమలో అనేక సమస్యలు సృష్టించిన పెద్దిరెడ్డిని తేలిగ్గా వదలొద్దని అంటున్నారు.

# వైద్య రంగంలో సరికొత్త విప్లవం ప్రపంచంలోనే తొలి డాక్టర్' క్లినిక్ ప్రారంభం



**చైనా:**ప్రపంచ వైద్య చరిత్రలో ఒక కొత్త శకం మొదలైంది. ఇక మీదట రోగులను పరీక్షించడానికి, వ్యాధిని నిర్ధారించడానికి, చికిత్స సూచించడానికి మనుషులతో పాటు కృత్రిమ మేధసు ూకూడా రంగంలోకి దిగబోతోంది. అవును, మీరు చదువుతున్నది నిజమే. ప్రపంచంలోనే మొట్టమొదటి డాక్టర్' క్లినిక్ సౌదీ అరేబియాలో ప్రారంభమైంది. ఇది వైద్య రంగంలో ఒక విప్లవాత్మక మార్పునకు నాంది పలుకనుంది.సౌదీ అరేబియాలోని అల్ అహ్సా ప్రావిన్స్‌లో అల్‌మూసా హెల్త్ గ్రూప్, చైనాకు చెందిన సైన్నీ ఏఐ సంస్థతో కలిసి ఈ ప్రయోగాత్మక క్లినిక్‌ను ఏర్పాటు చేసింది. ఈ క్లినిక్ ముఖ్య ఉద్దేశం ఏమిటంటే.. రోగులతో మొదట మాట్లాడి వారి సమస్యలను తెలుసుకోవడం, వ్యాధిని గుర్తించడం, చికిత్సను సూచించడం వంటి పనుల నుంచి వైద్యులకు కొంత ఉపశమనం కలిగించడం.సైన్నీ సంస్థ తెలిపిన వివరాల ప్రకారం.. ఈ క్లినిక్ ఒక సరికొత్త వైద్య సేవల వ్యవస్థ. ఇందులో 'డాక్టర్ హువా' అనే సిస్టమ్ స్వతంత్రంగా రోగుల వివరాలు సేకరించడం నుంచి దలుకొని వారికి మందులు సూచించే వరకు అనేక రకాల సేవలను అందిస్తుంది. అయితే, భద్రతా చర్యగా వైద్యుల పర్యవేక్షణ మాత్రం కొనసాగుతుంది. వైద్యులు ద్వారా వచ్చిన వ్యాధి నిర్ధారణ, కిత్స ఫలితాలను క్షుణ్ణంగా పరిశీలిస్తారు.'డాక్టర్ హువా' ఎలా పనిచేస్తుంది?క్లినిక్‌కు వచ్చిన రోగి ఒక ట్యాబ్ ద్వారా 'డాక్టర్ హువా' సిస్టమ్ తో తమ వ్యాధి లక్షణాలను వివరిస్తారు. వెంటనే ఆ వ్యవస్థ మరిన్ని ప్రశ్నలు అడుగుతుంది. మానవ సహాయకుల ద్వారా సేకరించిన డేటా, వైద్య చిత్రాలను విశ్లేషిస్తుంది. ఈ ప్రక్రియ పూర్తయిన తర్వాత, డాక్టర్ హువా ఒక చికిత్స ప్రణాళికను అందిస్తుంది. ఈ ప్రణాళికను వైద్యుడు పూర్తిగా సమీక్షించి, ఆమోదం తెలుపుతూ సంతకం చేస్తారు. ఒకవేళ పరిశీలించలేని అత్యవసర కేసులు ఉంటే వాటి కోసం వైద్యులు అందుబాటులో ఉంటారు.ప్రస్తుతానికి ఈ డాక్టర్ ఉబ్బసం వంటి దాదాపు 30 రకాల శ్వాసకోశ సంబంధిత వ్యాధులకు కన్సల్టేషన్ సేవలను అందజేస్తుంది. రాబోయే రోజుల్లో వైద్యుల డేటాబేస్‌ను మరింత విస్తరించి 50 రకాల శ్వాసకోశ, జీర్ణకోశ, చర్మ సంబంధిత వ్యాధులకు కూడా ఈ సేవలను అందించాలని యోచిస్తోంది.

# నైట్ క్లబ్బుల్లో మనోడు హాట్ టాపిక్ గా ఎఫ్.బీ.ఐ చీఫ్ కాష్ పటేల్ యవ్వారం



**అమెరికా:**ప్రపంచంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన దర్యాప్తు సంస్థలలో ఒకటైన ఫెడరల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (ఎఫ్‌బీఐ) వ్యవహారశైలి ప్రస్తుతం అమెరికాలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ముఖ్యంగా భారతీయ మూలాలున్న కాష్ పటేల్ ను ట్రంప్ హయాంలో ఎఫ్‌బీఐ చీఫ్‌గా నియమించిన తర్వాత చోటుచేసుకుంటున్న పరిణామాలు విమర్శలకు తావిస్తున్నాయి. ఆయన తన కార్యాలయ విధుల కంటే నైట్ క్లబ్‌లకే ఎక్కువ ప్రాధాన్యమిస్తున్నారని, ఆయనను కలవాలంటే నైట్ క్లబ్‌లకు వెళ్లాల్సి వస్తోందని అమెరికా రాజకీయ వర్గాలలో గగ్గోలు రేగుతోంది.– ఆరోపణలు – విమర్శలు:ఎఫ్‌బీఐ మాజీ అధికారులు సైతం కాష్ పటేల్ ఎఫ్‌బీఐ హెడ్‌క్వార్టర్స్‌లోని హూవర్ భవనంలో కంటే నైట్‌క్లబ్‌లలో ఎక్కువగా కనిపిస్తున్నారని ఆరోపిస్తున్నారు. ఇది ఎఫ్‌బీఐ రోజువారీ కార్యకలాపాలపై తీవ్ర ప్రభావం చూపుతోందని, సంస్థలో "గందరగోళం" నెలకొని ఉందని, ఎవరికీ స్పష్టత లేదని వారు విమర్శిస్తున్నారు. గతంలో ప్రతీ రోజూ ఇచ్చే ఎఫ్‌బీఐ డైరక్టర్ రోజువారీ నివేదిక ప్రకటనలు ఇప్పుడు వారానికి రెండు సార్లు మాత్రమే ఇస్తున్నారని, ఇది నాయకత్వ లోపాన్ని స్పష్టంగా తెలియజేస్తోందని అంటున్నారు.– ఎఫ్‌బీఐ సామర్థ్యంపై ప్రభావం:కాష్ పటేల్ ఆఫీసుకు సక్రమంగా రాకపోవడం వల్ల ఎఫ్‌బీఐ సామర్థ్యం తగ్గిపోతోందని, దర్యాప్తు ప్రక్రియలు మందకొడిగా సాగుతున్నాయని ఆందోళన వ్యక్తమవుతోంది. దీనికి తోడు, పటేల్ ఎఫ్‌బీఐ ప్రైవేట్ జెట్‌లను వ్యక్తిగత ప్రయోజనాల కోసం వాడుతున్నారన్న ఆరోపణలు కూడా ఉన్నాయి. ఈ ఆరోపణలపై యుఎస్ గవర్నమెంట్ అకౌంటబిలిటీ ఆఫీస్ సమగ్ర దర్యాప్తు చేయాలని డిమాండ్లు బలంగా వినిపిస్తున్నాయి.– ఏటీఎఫ్ బాధ్యతలు కూడా నిర్లక్ష్యంకాష్ పటేల్ కేవలం ఎఫ్‌బీఐలోనే కాకుండా, ఆయుధాలు – బాంబుల నేరాలను దర్యాప్తు చేసే, తుపాకీ సంస్కృతిని నిరోధించడానికి ఉద్దేశించిన ఏటీఎఫ్ సంస్థకు యాక్టింగ్ డైరెక్టర్‌గా కూడా వ్యవహరిస్తున్నారు. అయితే, ఆయన ఈ బాధ్యతలను కూడా పట్టించుకోవడం లేదని విమర్శలు వస్తున్నాయి.– కాష్ పటేల్ స్పందన:ఈ ఆరోపణలపై కాష్ పటేల్ స్పందన విచిత్రంగా ఉంది. మీడియాకు లీకులు ఇస్తున్నారని ఎఫ్‌బీఐ సిబ్బందిపై పాలిగ్రాఫ్ టెస్టులు చేయిస్తున్నారన్న ఆరోపణలను ఆయన ఎదుర్కొంటున్నారు. అంతేకాకుండా, ఎఫ్‌బీఐ హెడ్‌క్వార్టర్ అయిన హూవర్ భవనం సురక్షితంగా లేదని, దాన్ని మారుస్తామని ఆయన అంటున్నట్లు సమాచారం.మొత్తంగా, కాష్ పటేల్ వ్యవహారం ప్రస్తుతం అమెరికాలో హాట్ టాపిక్‌గా మారింది. ఆయనపై వస్తున్న ఆరోపణలు ఎఫ్‌బీఐ వంటి కీలక సంస్థ ప్రతిష్టను, సామర్థ్యాన్ని దెబ్బతీసేవిగా ఉన్నాయని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఈ వ్యవహారంపై సమగ్ర దర్యాప్తు జరిపి, వాస్తవాలను నిగ్గు తేల్చాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# అమెరికా అబ్బాయి భారతీయ అమ్మాయి బంధాల మధ్య అడ్డుగోడలు ఇవీ



**అమెరికా:**ఈ కాలంలో భారతీయ అమెరికన్ సమాజంలో ఒక ఆసక్తికరమైన ధోరణి స్పష్టంగా కనిపిస్తోంది. అమెరికాలో పుట్టి పెరిగిన భారతీయ సంతతికి చెందిన యువత, తమ జీవిత భాగస్వామిని అమెరికాలోనే కాకుండా భారత్ వంటి సంప్రదాయ విలువలున్న దేశాల్లో వెతకాలని ఆకాంక్షిస్తున్నారు. అయితే ఇటువంటి అంతర్జాతీయ సంబంధాలు ప్రేమకు మాత్రమే పరిమితంగా ఉండక, చట్టపరమైన కొత్త సవాళ్లను కూడా తీసుకువస్తున్నాయి.–ఇమ్మిగ్రేషన్‌ఒక ప్రధాన అడ్డంకివివాహం చేసుకున్న వెంటనే భాగస్వామిని అమెరికాకు తీసుకురావడమంటే సులభమైన పని కాదు. వీసా దరఖాస్తుల ప్రక్రియ, నియమాలు, గ్రీన్ కార్డు కోసం ఎదురయ్యే సంవత్సరాలపాటు వేచి ఉండే పరిస్థితులు.. అన్నీ వ్యక్తిగత జీవితాల్లో జాప్యాలకు, ఒత్తిడికి దారితీస్తున్నాయి. అమెరికా యువతలో పెరుగుతున్న చైతన్యం కారణంగా, వారు ఈ అనుబంధాలను చట్టపరంగా, ముందస్తు ఆలోచనతో ఎలా సురక్షితంగా నడిపించుకోవచ్చన్న దానిపై దృష్టిపెడుతున్నారు. వివాహ పూర్వ ఒప్పందాల ప్రాముఖ్యతఇప్పటివరకు భారతీయ సాంప్రదాయంలో పెద్దగా ప్రాచుర్యం లేని 'వివాహ పూర్వ ఒప్పందం' అనే భావన, ఇప్పుడు భారతీయ–అమెరికన్ యువతలో ప్రాముఖ్యత సంతరించుకుంటోంది. ఇది భాగస్వాముల మధ్య నమ్మకం లేనిదిగా కాకుండా, చట్టపరమైన సంక్లిష్టతల మధ్య తమ బంధాన్ని రక్షించుకునే ఒక జాగ్రత్త చర్యగా అభివర్ణించబడుతోంది.వాస్తవానికి, చట్టబద్ధంగా రూపొందించిన ప్రెనప్ ఒప్పందం వీసా ప్రక్రియను అడ్డుకోదు. కానీ, ఒప్పందం న్యాయబద్ధంగా ఉండకపోతే ఉదాహరణకు, ఒక పక్షాన్ని బలవంతంగా ఒప్పించడంలా అనిపిస్తే ఇది గ్రీన్ కార్డ్ ప్రక్రియలో సమస్యలకూ, జాప్యాలకు కారణమవుతుంది. ఇలాంటివి వివాహం నిజమైనదేనా? అనే అనుమానాలను కూడా కలిగించవచ్చు.– నిపుణుల సలహా ప్రాధాన్యతఈ విధమైన సున్నితమైన, సంక్లిష్టమైన వ్యవహారాలలో ఇమ్మిగ్రేషన్ అటార్నీ, ఫ్యామిలీ లా అటార్నీ సలహా తీసుకోవడం అత్యంత అవసరం. కొందరు జంటలు ఇద్దరు నిపుణులను ఒకేసారి సంప్రదించి, ప్రెనప్ ఒప్పందాన్ని చట్టబద్ధంగా రూపొందించడమే కాక, వీసా దరఖాస్తు ప్రక్రియలో సమస్యలు రాకుండా చూసుకుంటున్నారు.ప్రేమ, సంబంధాలు సరిహద్దులను దాటి ప్రయాణిస్తున్న ఈ యుగంలో, చట్టపరమైన అవగాహన కూడా అంతే అవసరం. సాంప్రదాయ విలువలతో పాటు చట్టపరమైన భద్రతను కలిపి సంబంధాలను బలోపేతం చేయడమే ఈ నూతన ధోరణి. ఇది ప్రేమలో ఉన్న జంటల మధ్య నమ్మకాన్ని నెరిపే మార్గం మాత్రమే కాక, భవిష్యత్తులో వచ్చే ప్రతీ చట్టపరమైన సవాలును పెంచుతుంది.

# స్పృహ తప్పిన పైలెట్.. గాల్లోనే చక్కర్లు కొట్టిన విమానం



**ఢిల్లీ:**గాల్లో ప్రయాణిస్తున్న విమానంలో ఒక్కసారిగా పైలట్ స్పృహ తప్పిపోతే ఎలా ఉంటుంది. ఊహించుకుంటేనే భయానకంగా ఉంది కదూ. సరిగ్గా అలాంటి ఘటనే గతేడాది లుఫ్తాన్సా విమానంలో జరిగింది. స్పెయిన్‌కు వెళు ్తున్న ఈ విమానంలో కో-పైలట్ హఠాత్తుగా స్పృహ కోల్పోవడంతో ఏకంగా 10 నిమిషాల పాటు విమానం పైలట్ లేకుండానే గాల్లో చక్కర్లు కొట్టింది. ఆ తర్వాత ఏం జరిగిందో తెలుసుకుంటే షాక్ అవుతారు.గతేడాది ఫిబ్రవరి 17న ఫ్రాంక్‌ఫర్ట్ నుంచి స్పెయిన్‌లోని సెవిల్లేకు లుఫ్తాన్సా ఎయిర్‌బస్ 321 విమానం బయలుదేరింది. విమానం గాల్లో ఉండగా కెప్టెన్ బాత్రూమ్‌కు వెళ్లారు. కాక్‌పిట్‌లో ఒంటరిగా ఉన్న కో-పైలట్ హఠాత్తుగా స్పృహ కోల్పోయాడు. ఈ విషయాన్ని స్పానిష్ ప్రమాద పరిశోధన సంస్థ నివేదిక ద్వారా వెల్లడించింది.
199 మంది ప్రయాణికులు, ఆరుగురు సిబ్బందితో ఉన్న ఆ విమానం ఏకంగా 10 నిమిషాల పాటు పైలట్ లేకుండానే విమానం గాల్లో ప్రయాణించింది. ఈ విషయాన్ని లుఫ్తాన్సా సంస్థ కూడా ధృవీకరించింది. తమ విమాన భద్రతా విభాగం కూడా దీనిపై దర్యాప్తు చేసిందని తెలిపింది. అయితే దర్యాప్తు ఫలితాలను మాత్రం వెల్లడించలేదు.స్పృహ కోల్పోయిన కో-పైలట్ అనుకోకుండా ఫ్లైట్ కంట్రోల్స్ ఆపరేట్ చేసినప్పటికీ అదృష్టవశాత్తూ ఆటోపైలట్ వ్యవస్థ సక్రమంగా పనిచేయడంతో విమానం స్థిరంగా ప్రయాణించగలిగింది. ఈ సమయంలో కాక్‌పిట్‌లోని వాయిస్ రికార్డర్‌లో తీవ్రమైన ఆరోగ్య అత్యవసర పరిస్థితికి సంబంధించిన వింత శబ్దాలు రికార్డయ్యాయి.
కెప్టెన్ కాక్‌పిట్‌లోకి వెళ్లడానికి సాధారణ డోర్ ఓపెనింగ్ కోడ్‌ను ఐదుసార్లు ప్రయత్నించాడు. కానీ తలుపు తెరుచుకోలేదు. ఒక ఎయిర్ హోస్టెస్ కూడా లోపలున్న కో-పైలట్‌ను ఆన్‌బోర్డ్ టెలిఫోన్ ద్వారా సంప్రదించడానికి ప్రయత్నించింది. చివరికి, కెప్టెన్ ఎమర్జెన్సీ కోడ్‌ను ఉపయోగించి తలుపును తెరవడానికి ప్రయత్నించాడు. అయితే, తలుపు ఆటోమేటిక్‌గా తెరుచుకునే కొద్ది క్షణాల ముందు, అనారోగ్యంతో ఉన్నప్పటికీ కో-పైలట్ లోపలి నుంచి తలుపు తెరిచాడు.ఆ తర్వాత పైలట్ వెంటనే అప్రమత్తమై మాడ్రిడ్‌లో అత్యవసరంగా విమానాన్ని ల్యాండ్ చేశాడు. స్పృహ కోల్పోయిన కో-పైలట్‌ను వెంటనే ఆసుపత్రికి తరలించారు. ఆటోపైలట్ వ్యవస్థ సకాలంలో స్పందించడం వల్లే పెను ప్రమాదం తప్పిందని అధికారులు తెలిపారు. ఈ ఘటనపై పూర్తిస్థాయి విచారణ కొనసాగుతోంది.

# డబ్బుల్ని ధాన్యం బస్తాలో దాచాడు తెలీక అమ్మేసిన భార్య



**భూపాలపల్లి:**కొన్ని విషయాలు భార్యలకు తెలీకుండా గోప్యంగా ఉంచేసే భర్తలు ఉండటం తెలిసిందే. అలాంటి భర్తకు దిమ్మ తిరిగే షాక్ ఎదురైంది. తెలంగాణలోని జయ శంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలం గాంధీనగర్ కు చెందిన పోతరాజు వీరయ్య అనే రైతు కొన్ని రోజుల క్రితం తన ఎడ్లను అమ్మాడు. దీంతో అతనికి రూ. 1.50 లక్షల డబ్బులు వచ్చాయి.ఆ డబ్బుల్ని ఇంట్లో వారికి చెప్పకుండా ధాన్యం బస్తాలో దాచేశాడు. పని కోసం బయటకు వెళ్లాడు. ఇదిలా ఉండగా.. ఊరికి వాహనంలో వచ్చిన ఒక వ్యాపారి వచ్చి ధాన్యం కొనేందుకు ముందుకు వచ్చాడు. చిల్లర అవసరాల కోసం ఇంట్లో ఉన్న ధాన్యం బస్తాల్లో ఒక బస్తాను సదరు రైతు వీరయ్య భార్య అమ్మేసింది.బయటకు వెళ్లి ఇంటికి వచ్చిన వీరయ్య.. తాను డబ్బులు దాచి ఉంచిన ధాన్యం బస్తా లేకపోవటంతో.. ఏమైందని అడగ్గా.. చిల్లర అవసరాల కోసం బస్తా ధాన్యాన్ని అమ్మేసినట్లుగా చెప్పింది. దీంతో. అసలు విషయం తెలిసిన భార్య షాక్ తిన్నది. వాహనంలో ధాన్యం కొనుగోలు చేసి వెళ్లిన వ్యాపారి కోసం చుట్టు పక్కల ప్రాంతాల్లో వాకబు చేయగా.. అతడి ఆచూకీ లభించలేదు. దీంతో వారు పోలీసులకు ఫిర్యాదు చేయగా.. ఆ వ్యాపారి ఆచూకీ కోసం పోలీసులు గాలిస్తున్నారు.

# 'నేడు కాల్పుల విరమణకు చివరి తేదీ'



**ఢిల్లీ:**భారత్ – పాక్ మధ్య తీవ్ర ఉద్రిక్తతల అనంతరం ఈ నెల 10 సాయంత్రం 5 గంటల నుంచి ఇరుదేశాలు కాల్పుల విరమణ అంగీకారానికి వచ్చిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో.. ఈ నెల 18 (నేటితో) భారత్ పాక్ మధ్య కాల్పుల విరమణ ముగుస్తుందని.. ఈ రోజు ఇరు దేశాల డీజీఎంవోలు మరోసారి చర్చలు జరుపుతారని వస్తోన్న వార్తలపై ఆర్మీ స్పందించింది.అవును... భారత్ పాక్ మధ్య ఉద్రిక్తతల అనంతరం కాల్పుల విరమణ అంగీకారానికి ఇరుదేశాలు వచ్చిన సంగతి తెలిసిందే. ఈ సమయంలో నేటితో ఆ విరమణ ముగుస్తున్నట్లు వార్తలొస్తున్నాయి. ఈ సందర్భంగా స్పందించిన రక్షణ శాఖ వర్గాలు.. ఆ వార్తలను, ప్రచారాన్ని ఖండిస్తూ.. కాల్పుల విరమణ అవగాహనకు ముగింపు తేదీ లేదని తెలిపాయి.ఇదే సమయంలో... ఈ నెల 10న ప్రకటించిన కాల్పుల విరమణ అవగాహనే కొనసాగుతోందని స్పష్టం చేశాయి. ప్రస్తుతానికి ఆ రోజు ఇరుదేశాల డీజీఎంవోల మధ్య జరిగిన చర్చల్లో నిర్ణయాలే కొనసాగుతాయని పేర్కొన్నాయి. ఇదే సమయంలో నేడు ఇరు దేశాల డీజీఎంవో ల మధ్య ఎలాంటి చర్చలు జరగడం లేదని స్పష్టం చేశాయి.కాగా... ఏప్రిల్ 22న జరిగిన పహల్గాం ఉగ్రదాడి అనంతరం భారత్ చేపట్టిన ప్రతీకారచర్యలతో పాక్ వణికిపోయిన సంగతి తెలిసిందే! ఇందులో భాగంగా.. భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్.. పాక్, పీవోకేలలోని 9 ఉగ్రశిబిరాలను, 100 మంది ఉగ్రవాదులను మట్టుబెట్టింది. తర్వాత ప్రతీకార చర్యలకు దిగిన పాకిస్థాన్ ఆర్మీని ఉక్కిరిబిక్కిరి చేసేసింది.ఈ సమయంలో పరిస్థితి చేయి దాటిపోతోందని గ్రహించిన పాకిస్థాన్.. ప్రపంచదేశాల చుట్టూ తిరగడం మొదలుపెట్టింది.. అనంతరం కాల్పుల విరమణ కోసం భారత్ ను అర్థించింది. దీంతో.. ఈ నెల 10 సాయంత్రం 5 గంటల తర్వాత కాల్పుల విరమణకు భారత్ అంగీకరించింది.
అయితే.. ఆ కాల్పుల విరమణ ఒప్పందం నేటితో ముగుస్తోందనే ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో.. ఆ ప్రచారాన్ని ఇండియన్ ఆర్మీ ఖండించింది. ఇదే సమయంలో... ఈ రోజు ఇరుదేశాల డీజీఎంవో ల మధ్య ఎలాంటి చర్చలు లేవని స్పష్టం చేసింది.

# హైదరాబాద్ లో భారీ అగ్నిప్రమాదం




**హైదరాబాద్:**హైదరాబాద్ లో భారీ అగ్నిప్రమాదం జరిగింది. సిటీలోని చార్మినార్ పరిధిలోని గుల్జార్ హౌస్ లో భారీ అగ్నిప్రమాదం జరిగి ంది. ఈ సమయంలో.. భవనం మొదటి అంతస్తులో మంటలు పెద్ద ఎత్తున చెలరేగాయి. ఈ సమయంలో అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు.అవును... హైదరాబాద్ లోని గుల్జార్ హౌస్ లో భారీ అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. ఈ భవనంలో నాలుగు కుటుంబాలు చిక్కుకున్నాయని అంటున్నారు. ఈ ఘటనలో 8 మంది మృతి చెందగా.. ముగ్గురు చిన్నారులతో సహా 14 మందికి గాయాలయ్యాయి! వీరందరినీ ఉస్మానియా, మలక్ పేట యశోద, అపోలో, డీఆర్డీవో ఆసుపత్రులకు తరలించారు.ఈ సందర్భంగా ఘటనా స్థలంలో ముగ్గురు, ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఐదుగురు మృతిచెందారు! మృతుల్లో ముగ్గురు పురుషులు, ఐదుగురు మహిళలు ఉన్నారని తెలుస్తోంది. వీరిలో 7 సంవత్సరాల బాలిక, రెండేళ్ల బాలుడు కూడా ఉన్నట్లు చెబుతున్నారు. అయితే.. షార్ట్ సర్క్యూట్ వల్లే ఈ ప్రమాదం జరిగినట్లు అధికారులు అనుమానిస్తున్నారు.ఈ భవనంలో మొత్తం 30 మంది ఉంటున్నారని స్థానికులు చెబుతున్నారు. ఈ సమయంలో మంటలను అదుపుచేసేందుకు 10 ఫైరింజన్లు చేరుకున్నాయి. ఈ ఘటనలో మంటలు భారీ వ్యాపించడంతో చార్మినార్ కు వెళ్లే దారులు మూసివేశారు. ఇక.. ఘటన గురించి తెలుసుకున్న కేంద్రమంత్రి కిషన్ రెడ్డి.. ఘటనా స్థలానికి పరిశీలించారు.

# మద్యం ప్రియులకు దిమ్మతిరిగే షాక్..మళ్ళీ ధరల పెంపు



**హైదరాబాద్:**తెలంగాణ రాష్ట్రంలో మందు బాబులకు ఊహించని షాక్ తగిలింది. ఇప్పటికే ధరా ఘాతంతో ఇబ్బంది పడుతున్న మందుబాబులు, తాజాగా మరో మారు లిక్కర్ ధరలు పెంచాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంతో వడదెబ్బ కొట్టినట్టు షాక్ లో ఉన్నారు. ఇటీవల బీర్ల ధరలను పెంచిన రాష్ట్ర ప్రభుత్వం, ఇప్పుడు ఇతర మద్యం ధరలను కూడా పెంచడానికి సిద్ధమైంది.మద్యం ధరల పెంపు సర్క్యులర్‌మార్కెట్ ధరల ఆధారంగా కొత్త రేట్లు అమలులోకి రానున్నాయని తెలుస్తుంది. తాజాగా తెలంగాణ రాష్ట్రంలో కొత్త ధరలు అమలులోకి వచ్చే అవకాశం కనిపిస్తుంది. మద్యం ధరలను పెంచుతున్నట్టు ఇప్పటికే మద్యం షాపులకు ఎక్సైజ్ శాఖ అధికారులు సర్క్యులర్లు పంపినట్లు సమాచారం. ఆ సర్కులర్ ప్రకారం లిక్కర్ ధరలను పెంచి విక్రయించవలసి ఉంటుంది. ఈ మేరకు లిక్కర్ షాపులు సిద్ధం అవుతున్నాయి.దీని ప్రకారం 180 మిల్లీ లీటర్లకు క్వార్టర్ బాటిల్ పైన పది రూపాయలు, హాఫ్ బాటిల్ పైన 20 రూపాయలు, ఫుల్ బాటిల్ పైన 40 రూపాయలు లిక్కర్ ధరలు పెంచుతున్నట్టు సమాచారం. అయితే మద్యం దుకాణాలకు జారీ చేసిన సర్కులర్ లో ఈ విషయాన్ని ఎక్సైజ్ శాఖ స్పష్టంగా పేర్కొన్నట్లు తెలుస్తుంది. ఇప్పటికే ఈ సంవత్సరం ఫిబ్రవరి మాసంలో బీరు ధరలను 15 శాతం పెంచింది ప్రభుత్వం.అధికారిక ప్రకటన చెయ్యని ఎక్సైజ్ శాఖలిక్కర్ ధరలను కూడా పెంచడానికి ప్రతిపాదనలు సిద్ధం చేసింది. 10 నుంచి 15 శాతం వరకు లిక్కర్ ధరలను పెంచాలని తెలంగాణ ప్రభుత్వం భావించింది. ఇక ఫైనల్ గా త్వరలోనే మద్యం ధరల షాక్ ఇవ్వడానికి రంగం సిద్ధం చేస్తుంది.

# పిఠాపురం ఎమ్మెల్యే తాలూకా అని చెప్పిన వినలేదు మామా



**ఢిల్లీ:**విదేశీ గడ్డపై విద్యా కాంతులు నింపాలని వెళ్లిన కొందరు తెలుగు విద్యార్థులు, తమ అతి ప్రవర్తనతో ఇప్పుడు నవ్వులపా లవుతు న్నారు. యూనివర్సిటీల ప్రాంగణాలు, ఎన్నో ఏళ్ల కష్టం తర్వాత డిగ్రీ పట్టాలు అందుకునే వేదికలు... కానీ కొందరు మాత్రం వీటిని రాజకీయ ప్రదర్శనల కోసం వాడుకుం టున్నారు. గ్రాడ్యుయేషన్ డే నాడు, ఎంతో గర్వంగా తమ డిగ్రీలు అందుకుంటున్న సమయంలో, కొందరు విద్యార్థులు హఠాత్తుగా రాజకీయ పార్టీల జెండాలను ఎగురవేస్తున్నారు. ఈ చర్యతో అక్కడి ప్రొఫెసర్లు తీవ్ర అసహనానికి గురవుతున్నారు. చదువు పూర్తయిన ఆనందంలో ఉండాల్సిన వేడుకను, కొందరు తమ రాజకీయ పైత్యాన్ని ప్రదర్శించేందుకు వేదికగా మార్చుకోవడంతో వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఏకంగా విద్యార్థుల చేతుల్లోంచి జెండాలను లాగేసి పక్కన పడేస్తున్నారు.ఈ ఘటనలకు సంబంధించిన వీడియోలు ఇప్పుడు మారాయి.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# తిరుపతి వెళ్లే భక్తులకు కేంద్రం భారీ వరం



**తిరుమల:**తిరుమల తిరుపతికి వెళ్లే భక్తుల కు కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రప ంచ వ్యాప్తంగా తిరుమలకు నిత్యం వేల సంఖ్యలో భక్తులు వస్తూ ఉంటారు. తాజాగా రద్దీకి అనుగుణంగా టీటీడీ పలు నిర్ణయాలు తీసుకుంటోంది. కొత్తగా దర్శనంలో ఏఐ ఆధారిత సేవలను ప్రారంభిస్తోంది. ఇదే సమయంలో అలిపిరిలోనే బేస్ క్యాంపు ఏర్పాటు ద్వారా వసతి..కౌంటర్లు అందుబాటులోకి తీసుకొ స్తోంది. ఇదే సమయంలో కేంద్రం తిరుపతికి వచ్చే భక్తుల కోసం కొత్త ప్రతిపాదనలకు పాలనా పరంగా - ఆర్థిక పరమైన అనుమతులను మంజూరు చేసింది.తిరుపతిలో అద్భుతంగాభక్తుల సౌకర్యం కోసం తిరుపతిలో కొత్త అద్భుతం సిద్దం అవుతోంది. భక్తుల రాకపోకలతో నిత్యం రద్దీగా ఉండే తిరుపతి సెంట్రల్ బస్ స్టేషన్‌ను మరిన్ని కమర్షియల్ అంశాలతో అభివృద్ధి చేసేందుకు డీపీఆర్ సిద్దమైంది. బస్సు టర్మినల్ నుంచి రైల్వే స్టేషన్‌కు స్కై వే సిద్దం కానుంది. దాదాపు రూ. 500 కోట్లతో జీ-ప్లస్ 10 అంతస్తులతో అధునాతన భవన నిర్మాణం చేపట్టాలని నిర్ణయించింది. కొత్త హంగులతో తిరుపతి బస్ స్టేషన్ త్వరతోనే ఇంటిగ్రేటెడ్ బస్ టెర్మినల్‌గా మారబోతోంది. ఈ మేరకు కేంద్రం డిజైన్స్, డీపీఆర్ సిద్దం చేసింది. 13 ఎకరాల్లో ఉన్న తిరుపతి బస్టేషన్ లో ప్రస్తుతం 66 ప్లాట్ ఫాంలు ఉన్నాయి. నిత్యం దాదాపు 1.60 లక్షల మంది రాకపోకలు సాగిస్తూ ఉంటూరు. దేశ వ్యాప్తంగా శ్రీవారి దర్శనం కోసం వచ్చే యాత్రికుల కోసం పూర్తి హంగులతో తీర్చి దిద్దాలని నిర్ణయించారు.ఇందు కోసం నిర్మాణ బాధ్యతలకు నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా స్వీకరించింది. తాజాగా ఎన్‌హెచ్ఎం కమిటీ తిరుపతి రైల్వే స్టేషన్‌ను పరిశీలించింది. ప్రయాణికులకు కల్పించే సదుపాయాలు, వాణిజ్య సముదాయాలు, హోటళ్ళు, మరుగుదొడ్లు, ప్లాట్‌ఫాంలు, కార్యాలయా , ఎంట్రెన్స్ ఎగ్జిట్ పాయింట్స్, నలువైపులా ఉన్న రహదారులు, బస్సు టర్మినల్ నుంచి రైల్వే స్టేషన్‌కు స్కైవే, అండర్ పాసింగ్ తదితర అంశాలపై చర్చించారు. దాదాపు రూ. 500 కోట్లతో జీ-ప్లస్ 10 అంతస్తులతో అధునాతన భవన నిర్మాణం చేపట్టాలని నిర్ణయించింది. ఇక ఇంటిగ్రేటెడ్ బస్ టెర్మినల్‌పై హెలి అంబులెన్స్ రాకపోకలు వీలుగా హెలిప్యాడ్ కూడా రాబోతోంది. వచ్చే 30 ఏళ్ల వరకు సమస్య లేకుండా నిత్యం 5 వేల బస్సుల రాకపోకలు, రెండున్నర లక్షల మంది ప్రయాణికుల సందర్శనకు అనుకూలంగా నిర్మాణాలు ఉండాలని డిపిఆర్ సిద్ధం చేసింది.

## మాజీ మంత్రి నిరంజన్ రెడ్డిపై ఎమ్మెల్యే మెగారెడ్డి సంచలన వ్యాఖ్యలు



**గద్వాల:**వనపర్తి: మాజీమంత్రి నిరంజన్ రెడ్డిపై కాంగ్రెస్ వనపర్తి ఎమ్మెల్యే తూడి మెగారెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. మాజీమంత్రి నిరంజన్ రెడ్డి భూ కబ్జాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. కృష్ణానది స్థలాన్నిఆయన ఆక్రమించారని విమర్శించారు. ఇవాళ( ఆది వారం) వనపర్తిలోని కాంగ్రెస్ కార్యాలయంలో మెగారెడ్డి మీడియాతో మాట్లాడారు. ఆ నది పరివాహక ప్రాంతంలో మట్టిని తోడేస్తూ, దుర్వినియోగం చేస్తూ ఆయన భూ కబ్జాల నిరంజన్ రెడ్డిగా మారారని ఆరోపణలు చేశారు. గద్వాల జిల్లా మానవపాడు మండలం చందూరు శివారులోని సర్వే నంబరు 57లో విలువైన భూమిని నిరంజన్ రెడ్డి, ఆయన కుటుంబ సభ్యులు కబ్జా చేశారని మండిపడ్డారు. వారు ఆ భూమిని కబ్జా చేసినట్లు ఆధారాలతో సహా నిర్ధారణ అయిందని ఎమ్మెల్యే తూడి మెగారెడ్డి చెప్పారు.గత కేసీఆర్ ప్రభుత్వంలో నిరంజన్ రెడ్డి రూ.25 లక్షల సబ్సిడీ తీసుకుని ఆయన బిడ్డల పేర్ల మీద ఆ భూమిని మార్చుకున్నారని ఎమ్మెల్యే తూడి మెగారెడ్డి విమర్శలు చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో మంత్రిగా ఉంటూ వనపర్తి నియోజకవర్గంలో అవినీతి, అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపించారు. నిరంజన్ రెడ్డి వ్యవ హారాన్ని ఆధారాలతో సహా బట్టబయలు చేశామని అన్నారు. నిరంజన్ రెడ్డిని బీఆర్ఎస్ నుంచి కేసీఆర్, కేటీఆర్ సస్పెండ్ చేస్తారా, సమర్థిస్తారా తేల్చాలంటూ సవాల్ విసిరారు. పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టులో 90 శాతం పనులను బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పూర్తి చేశామని నిరంజన్ రెడ్డి అవాస్తవాలు మాట్లాడుతున్నారని ఎమ్మెల్యే తూడి మెగారెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## వచ్చే వారం రానున్న ఐపీఓలు ఇవే ఈసారి ఎన్ని వస్తున్నాయంటే




**హైదరాబాద్:**ఇన్వెస్టర్లకు కీలక అలర్ట్. ఎందుకంటే మళ్లీ (మే 19 నుంచి) ఐపీఓల వీక్ రానే వచ్చేసింది. అయితే ఈసారి వచ్చే వారంలో ఎన్ని ఐపీఓలు వస్తున్నాయనే విషయాలను ఇక్కడ తెలుసుకుందాం. ఈ క్రమంలో స్టాక్ మార్కెట్లో ఒకటి కాదు, రెండు కాదు, ఏకంగా ఐదు రాబోతు న్నాయి. ఇది పెట్టుబడిదారులకు మంచి అవకాశాలను అందిస్తుంది. మరోవైపు మూడు కంపెనీలు కూడా స్టాక్ మార్కెట్లో లిస్ట్ కానున్నాయి.మే 19 నుంచి మొదలయ్యే వారంలో రానున్న ఐపీఓలుబోరానా వీవ్స్: బోరానా వీవ్స్ మే 20, 2025న ప్రారంభమై, మే 22, 2025న ముగుస్తుంది. దీంతో పాటు, ఇది రూ. 144.89 కోట్లను సేకరించబోతోంది. దీని ముఖ విలువ రూ. 10 కలిగిన తాజా ఇష్యూ రాబోతుంది. బోరానా వీవ్స్ లిమిటెడ్ వస్త్ర తయారీలో ప్రసిద్ధి చెందిన బ్రాండ్.విక్టరీ ఎలక్ట్రిక్ వెహికల్స్: విక్టరీ ఎలక్ట్రిక్ వెహికల్స్ మే 20, 2025న మొదలై, మే 23, 2025న పూర్తవుతుంది. ఈ ద్వారా దాదాపు రూ. 40.66 కోట్లను సేకరించాలని యోచిస్తోంది. విక్టరీ ఎలక్ట్రిక్ వెహికల్స్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ ఎలక్ట్రిక్ వాహనాల రూపకల్పన, ఉత్పత్తి, పంపిణీలో పాల్గొంటుంది.డార్ క్రెడిట్: డార్ క్రెడిట్ మే 21, 2025న ప్రారంభమై, మే 23, 2025న ముగుస్తుంది. ఈ పరిమాణం రూ. 25.66 కోట్లు, దీని ముఖ విలువ రూ. 10గా ప్రకటించారు. డార్ క్రెడిట్ క్యాపిటల్ అనేది వ్యక్తిగత, అసురక్షిత, సెక్యూర్డ్ రుణాల వంటి ఆర్థిక సేవలను అందిస్తుంది.బెల్రైజ్ ఇండస్ట్రీస్: ఈ ఐపీఓ మే 21, 2025న ప్రారంభమవుతుంది. మే 23, 2025న ముగుస్తుంది. ఇది దాదాపు రూ. 2,150 కోట్లు సేకరించాలని యోచిస్తోంది. ఈ ఇష్యూ పూర్తిగా కొత్తగా ఉంటుంది. దీని ముఖ విలువ రూ. 5. 1996లో స్థాపించబడిన బెల్రైజ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ బాగా స్థిరపడిన ఆటోమోటివ్ కాంపోనెంట్ తయారీదారు. ఇది ద్విచక్ర వాహనాలు, త్రిచక్ర వాహనాలు, నాలుగు చక్రాల వాహనాలకు భద్రతా, ఇంజనీరింగ్ పరిష్కారాలను అందించడంలో ప్రసిద్ధి చెందింది.యూనిఫైడ్ డేటా-టెక్: యూనిఫైడ్ డేటా-టెక్ ప్రారంభ తేదీ మే 22, 2025, ముగింపు తేదీ మే 26, 2025. దీని ధర పరిధి ఒక్కో షేరుకు రూ.260 నుంచి రూ.273 వరకు ఉంటుంది. ఈ పరిమాణం రూ.144.47 కోట్లు. రూ. 10 ముఖ విలువ కలిగిన ఉంటాయి.

## ఈపీఎఫ్ఓ నుంచి వచ్చిన 5 కీలక మార్పుల గురించి తెలుసా మీకు..




**హైదరాబాద్:**ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ ఈ సంవత్సరం తన చందా దారుల కోసం కీలక మార్పులు చేసింది. చేసిన మార్పులు 7 కోట్లకు పైగా క్రియాశీల సభ్యులకు వివిధ సౌకర్యాలను అందిస్తాయి. ఇది మాత్రమే కాదు, రాబోయే రోజుల్లో అనేక మార్పులు కూడా జరగనున్నాయి. అయితే ఇప్పటివరకు జరిగిన ముఖ్యమైన ఐదు మార్పుల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.1. ప్రొఫైల్ అప్‌డేట్ సులభంఇప్పుడు ప్రొఫైల్‌ను అప్‌డేట్ చేసే ప్రక్రియను చాలా సులభతరం చేసింది. మీ యూనివర్సల్ అకౌంట్ నంబర్ ఆధార్‌తో లింక్ చేసి ఉంటే, ఇప్పుడు మీరు మీ పేరు, పుట్టిన తేదీ, లింగం, జాతీయత, తల్లిదండ్రుల పేరు, వైవాహిక స్థితి, జీవిత భాగస్వామి పేరు, ఉద్యోగ ప్రారంభ తేదీని ఆన్‌లైన్‌లో ఎటువంటి పత్రం లేకుండా అప్ డేట్ చేసుకోవచ్చు.గతంలో ఉద్యోగాలు మారేటప్పుడు బదిలీ చేయడం సుదీర్ఘమైన ప్రక్రియగా ఉండేది. కంపెనీ అనుమతి లేకుండా పని సాధ్యం అయ్యేది కాదు. కానీ ఇప్పుడు ఈ ప్రక్రియ చాలా సులభతరం చేశారు. చాలా సందర్భాలలో బదిలీకి పాత లేదా కొత్త యజమాని ఆమోదం అవసరం లేదు. దీంతో డబ్బు కొత్త ఖాతాకు త్వరగా, సులభంగా బదిలీ అవుతుంది.3. ఉమ్మడి ప్రకటన ఉమ్మడి ప్రకటన ప్రక్రియను డిజిటలైజ్ చేసింది. ఈ క్రమంలో మీరు మీ ఆధార్‌తో అనుసంధానించబడి ఉంటే లేదా ఆధార్ ఇప్పటికే ధృవీకరించబడితే మీరు ఉమ్మడి ప్రకటనను ఆన్‌లైన్‌లో సమర్పించుకోవచ్చు.

# కాంగ్రెస్ ‘4’ పేర్లను పక్కన పెట్టి శశిథరూర్ ఎంపిక

**ఢిల్లీ:**దాయాదిపై దౌత్య యుద్ధానికి సిద్ధమవుతున్న మోడీ సర్కారు.. అందుకు తగ్గట్లు అన్ని పార్టీలకు చెందిన పలువురి నేతలతో కలిసి అఖిలపక్షం నేతలతో పాటు.. ఏడు టీంలను ఎంపిక చేసింది. ఉగ్రవాదులకు అండగా నిలుస్తూ.. హింసకు తెర తీస్తున్న పాక్ తీరును ఐక్య రాజ్యసమితి భద్రతా మండలి సహా ప్రపంచ దేశాల్లో ఎండగట్టేందుకు.. ఉగ్రవాదంపై భారత్ తీరును వివరించేందుకు ఈ ఏడు టీంలు పని చేయనున్నాయి.ఈ అఖిలపక్షనేతల ఎంపిక విషయంలో కేంద్రం వ్యవహరించిన వైఖరి ఇప్పుడు సంచలనంగా మారింది. కాంగ్రెస్ పార్టీ నాలుగు పేర్లతో ఒక జాబితాను ఇవ్వగా.. కేంద్రం ఆ నలుగురిని పక్కన పెట్టేసి.. పార్టీకి చెందిన సీనియర్ నేత శశి థరూర్ ను ఎంపిక చేయటం ద్వారా కాంగ్రెస్ పార్టీకి షాకిచ్చింది. అంతేకాదు.. సదరు శశిథరూర్ ఏడు టీంలలో ఒక టీంకు నాయకత్వం వహిస్తారని వెల్లడైంది.తాజా పరిణామం కాంగ్రెస్ పార్టీకి.. శశిథరూర్ కు మధ్య దూరాన్ని పెంచేలా చేస్తుందని చెప్పక తప్పదు. బీజేపీ పట్ల శశిథరూర్ సానుకూలతను వ్యక్తం చేయటాన్ని కాంగ్రెస్ జీర్ణించుకోలేకపోతోంది. భారత్ తరపు విదేశీ వేదికలపై వాణిని వినిపించేందుకు ఎంపిక చేసిన ఏడు



టీంలకు నాయకత్వం వహించే నేతల్లో తాము ఎంపిక చేసిన నేతల పేర్లు లేకపోవటాన్ని ఆ పార్టీ ప్రశ్నిస్తోంది. కాంగ్రెస్ సీనియర్ నేత కం మీడియా ఇన్ ఛార్జి జైరామ్ రమేశ్ స్పందిస్తూ.. తాము ప్రతిపాదించని వ్యక్తిని ఎంపిక చేయటం ఏమిటి? ప్రశ్నించారు.పార్లమెంటరీ వ్యవహారాల శాఖా మంత్రి కిరణ్ రిజిజు తమ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే.. రాహుల్ గాంధీతో మాట్లాడినట్లు చెప్పారు. విదేశాలకు పంపే ప్రతినిధి బృందంలో నలుగురు పేర్లను కాంగ్రెస్ ఖరారు చేసింది. ఆ నలుగురు ఎవరంటే..ఈ నలుగురు పేర్లను కాంగ్రెస్ పార్టీ ఎంపిక చేసి పంపగా.. అనూహ్యంగా ఈ నలుగురికి బదులుగా శశిథరూర్ ను ఎంపకి చేయటమే కాదు.. ఒక టీంకు నాయకత్వం వహించేలా ఎంపిక చేయటం ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది. పాక్ తో కాల్పుల విరమణ వేళ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ జోక్యం చేసుకోవటాన్ని పాలక బీజేపీని విపక్షాలు అభ్యంతరం వ్యక్తం చేశాయి. ఆ నిర్ణయాన్ని తప్పు పట్టాయి. అనూహ్యంగా శశిథరూర్ మాత్రం కేంద్ర ప్రభుత్వానికి దన్నుగా నిలుస్తూ.. మోడీ సర్కారును వెనకేసుకొచ్చారు.అయితే.. తాను చేసిన వ్యాఖ్యలు వ్యక్తిగత స్థాయిలో చేసినవిగా ఆయన స్పష్టం చేస్తున్నారు. అఖిలపక్ష టీంకు నాయకత్వం వహించే ఛాన్సు కేంద్రం తనకు కల్పించటంగొప్ప గౌరవంగా భావిస్తున్నాని.. తన సేవలు అవసరమని కేంద్రం భావిస్తే అందుకు తాను సిద్ధమని పేర్కొన్నారు. దేశ ప్రయోజనాల కోసం పరిరక్షణ కోసం తన వంతు సేవల్ని కచ్చితంగా చేస్తానని స్పష్టం చేశారు. ఈ పరిణామాలు థరూర్ ను కాంగ్రెస్ కు దూరం చేసేలా ఉన్నాయన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. మరేం జరుగుతుందో కాలమే డిసైడ్ చేయాలి.

# గుల్జార్ హౌస్ అగ్నిప్రమాదం చంద్రబాబు, పవన్ కళ్యాణ్ తీవ్రదిగ్భ్రాంతి



**హైదరాబాద్:**హైదరాబాద్లో చోటు చేసుకున్న భారీ అగ్నిప్రమాద ఘటనలో 17మంది మృత్యువాత పడ్డారు. చార్మినార్ సమీపంలోని గుల్జార్ హౌస్ వద్ద ఒక భవనంలో ఏసీ కంప్రెషర్ పేలడంతో ఈ ఘటన జరిగినట్టుగా భావిస్తున్నారు. ఘటనా స్థలంలోనే ముగ్గురు అగ్నికి ఆహుతి కాగా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరో 14మంది మృత్యువాత పడ్డారు. ఇక ఈ భారీ అగ్నిప్రమాద ఘటనలో గాయపడిన వారికి మలక్పేట యశోదలో, అపోలో, డిఆర్డిఓ ఆసుపత్రులలో చికిత్స అందిస్తున్నారు.భారీ అగ్ని ప్రమాదం.. స్పందించిన పీఎం మోదీ, సీఎం రేవంత్ఈ ప్రమాద ఘటనపై భారతదేశ ప్రధాని మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసి మృతుల కుటుంబాలకు రెండు లక్షల రూపాయల పరిహారం ప్రకటించగా, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి భారీ అగ్ని ప్రమాద ఘటనలో మృతి చెందిన మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అగ్నిప్రమాద ఘటనపైన తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసి, గాయపడిన వారికి తక్షణ వైద్య సేవలు అందించాలని అధికారులను ఆదేశించి, ఎప్పటికప్పుడు పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారు.ఇదిలా ఉంటే ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి బండి సంజయ్, తెలంగాణ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావు తదితరులు భారీ అగ్నిప్రమాద ఘటనలో చోటు చేసుకున్న విషాదం పైన తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. చంద్రబాబు నాయుడు గుల్జార్ హౌస్ ప్రమాదం పైన స్పందించారు.హైదరాబాద్లోని గుల్జార్ హౌస్ వద్ద అత్యంత విషాదకరమైన అగ్ని ప్రమాదంలో ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమని ఏపీ సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆ భగవంతుని ప్రార్థిస్తున్నానని ఆయన ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు. స్పందించిన ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్మరోవైపు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అగ్ని ప్రమాద ఘటన పైన స్పంది ంచారు. గుల్జార్ హౌస్ అగ్ని ప్రమాద ఘటన తన మనసును కలచి వేసిందని ఆయన అన్నారు ఈ ప్రపంచంలో 17 మంది మృతి చెందడం బాధాకరమైన పేర్కొన్న ఆయన బాధ్యత కుటుం బాలను తెలంగాణ ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# బంగారం ధరలు తగ్గాయా పెరిగాయా నేడు విజయవాడ, హైదరాబాద్ లలో ధరలిలా

**హైదరాబాద్:**బంగారం ధరలపై మళ్ళీ ప్రజల దృష్టి కేంద్రీకృతమైంది. బంగారం ధరలు తగ్గటం అందుకు కారణం. అయితే మే నెలలో కాస్త తగ్గినట్టు అనిపించినా బంగారం ధరలు మొన్న కాస్త పెరిగి ప్రస్తుతం స్థిరంగా కొనసాగుతున్నాయి. ఈరోజు ప్రధాన నగరాలలో బంగారం ధరలు ఎలా ఉన్నాయి. బంగారం కొనాలనుకునే తెలుగు రాష్ట్రాల ప్రజలకు ఇక్కడ ధరలు ఎలా ఉన్నాయి అనేది ప్రస్తుతం చూద్దాం.
దేశంలో నేడు స్థిరంగా బంగారం ధరలునేడు దేశంలో బంగారం ధరలు నిన్నటి ధరలలానే స్థిరంగా కొనసాగుతున్నాయి. 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర 95,130 రూపాయలుగా ఉంది. 10 గ్రాముల 22 క్యారెట్ల 87 వేల 200 రూపాయలుగా ఉంది. మొన్న శుక్రవారం నాడు బంగారం ధర 24 క్యారెట్ల బంగారానికి 1200 రూపాయలు, 22 క్యారెట్ల బంగారానికి 1100 రూపాయలు మేర పెరిగింది. ఇక ఆ ధర నిన్న, ఈ రోజు స్థిరంగా కొనసాగుతుంది.బంగారం ధరలలో ఎక్కువ ధర



నమోదయ్యే దేశ రాజధాని ఢిల్లీలో 10 గ్రాముల 24క్యారెట్ల బంగారం ధర 95 వేల 250 రూపాయలుగా, 22 క్యారెట్ల బంగారం ధర 87 వేల 350 రూపాయలుగా కొనసాగుతుంది. దేశ ఆర్థిక రాజధాని ముంబైలో10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర 95 వేల 130 రూపాయలుగా, 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర 87 వేల 200 రూపాయలుగా కొనసాగుతుంది.తెలుగు రాష్ట్రాల్లో ప్రధాన నగరాల్లో బంగారం ధరలిలాఏపీ, తెలంగాణ రాష్ట్రాలలో ముఖ్యంగా విజయవాడ, విశాఖపట్నం, హైదరాబాద్, వరంగల్ వంటి ప్రధాన నగరాలలో 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర 95,130 రూపాయలుగా, 10గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర 87,200 గా నేడు కొనసాగుతుంది. చెన్నైలో బంగారం ధరలు నేడు పెరిగిన లెక్కల ప్రకారం 10గ్రాముల 22 క్యారెట్ల పసిడి ధర 87, 200, 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర 95,130 రూపాయలు వద్ద కొనసాగుతుంది.నేడు బంగారం ధరలతో పాటు, వెండి ధరలు స్థిరంగా కొనసాగుతున్న పరిస్థితి కనిపిస్తుంది. ఈరోజు కిలో వెండి రేటు ఒక లక్షా ఎనిమిది వేల వద్ద విక్రయం అవుతుంది. దేశవ్యాప్తంగా వెండి ధరలు ఒకే విధంగా ఉన్నప్పటికీ ఢిల్లీలో మాత్రం కేజీ వెండి ధర 97 వేల రూపాయల వద్ద కొనసాగుతుంది.

# చంద్రబాబు మాకు నేర్పుతున్న పాఠాలివే వైసీపీ మాజీ మంత్రి షాకింగ్




**అమరావతి:**ఏపీలో గత వైసీపీ ప్రభుత్వంలో జరిగినట్లు ఆరోపిస్తున్న మద్యం స్కాంలో అప్పటి కీలక అధికారుల్ని అరెస్టులు చేసి జైలుకు పంపడం రాజకీయంగా తీవ్ర కలకలం రేపుతోంది. మద్యం స్కాంలో నిందితుల్ని వరుస అరెస్టులు చేయడం ద్వారా వైసీపీ అధినేత జగన్ ను టార్గెట్ చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందన్న ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో వైసీపీ మాజీ మంత్రి అనిల్ కుమార్ ప్రభుత్వం తీరుపై ఇవాళ మరోసారి ఫైర్ అయ్యారు.రాష్ట్రంలో రెడ్‌బుక్ రాజ్యాంగంతో అరాచకం సృష్టిస్తున్నారని వైసీపీ నేత అనిల్ యాదవ్ ఆరోపించారు. ఏడాది పాలనలో హామీల అమలు ఊసే లేదన్నారు. లేని స్కామ్‌లను సృష్టించి ప్రభుత్వ అధికారులపైనా కక్షసాధింపుకు దిగుతున్నారన్నారు. ఏపీ వైపు చూడాలంటేనే బ్యూరోక్రాట్స్ భయపడుతున్నారని ఆయన ఆరోపించారు. చంద్రబాబుకు తెలిసిందల్లా రాజకీయ కక్ష సాధింపు, ప్రతిపక్షంపై అక్రమ కేసులు, గత ప్రభుత్వంలో పనిచేసిన అధికారుల అరెస్టులు మాత్రమేనన్నారు.రాష్ట్రంలో ప్రతిపక్షంను అణిచివే యడానికి, తప్పుడు కేసులతో భయపెట్టడానికి చంద్రబాబు చేస్తున్న దిగజారుడు రాజకీయాలను ప్రజలు గమనిస్తున్నారని అనిల్ ఆరోపించారు. ఎటువంటి ఆధారాలు లేకుండా, కేవలం కక్షసాధించాలనే లక్ష్యంతోనే, సంబంధం లేని అధికారులకు కూడా అవినీతి బురద అంటిస్తున్న చంద్రబాబు దాష్టికాన్ని ప్రజలు ఏవగించుకుంటున్నారన్నారు. సీఎంఓలో పనిచేసిన మాజీ ఐఎఎస్ అధికారి ధనుంజయరెడ్డి, ఓఎస్డీ కృష్ణమోహన్‌రెడ్డిల అక్రమ అరెస్ట్ ప్రజల్లో చర్చనీయాంశం అయ్యిందన్నారు. ఆధారాలు లేకుండా అరెస్ట్ చేసి ప్రత్యర్థులను వేధించవచ్చని చంద్రబాబు తమకు నేర్పుతున్నారని అనిల్ తెలిపారు.మరోవైపు నెల్లూరు జిల్లాలో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర‌రెడ్డిని అడ్డం పెట్టుకుని చంద్రబాబు మైనింగ్ మాఫియాను పెంచి పోషిస్తున్నారని అనిల్ ఆరోపించారు. ఈ మాఫియా కారణంగా నెల్లూరులో మైనింగ్ నిలిచిపోయి వేలాది కుటుంబాలు ఉపాధి లేక అల్లాడిపోతున్నాయన్నారు. నెల్లూరు జిల్లాలో దాదాపు 180 మైన్లు ఉంటే అందులో కేవలం 25 నుంచి 30 మాత్రమే నడుస్తున్నాయన్నారు. అది కూడా ఫైన్లు వేసిన మైన్స్ ఓపెన్ చేసి, మైనింగ్ చేస్తున్నారన్నారు. ఎటువంటి జరిమానాలు లేకపోయినా అనేక క్వారీలు ఇంకా మూతపడే ఉన్నాయని, దీనికి కారణం ఆయా క్వారీ యజమానులు ఎంపీ వేమిరెడ్డి మైనింగ్ మాఫియాను అంగీకరించకపోవడమే అన్నారు.

# ఏపీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఇలా పరిధిపై మాత్రం

**కర్నూలు:**ఏపీలో కూటమి ప్రభుత్వం మహిళలకు ఇచ్చిన ఎన్నికల హామీ అయిన ఉచిత బసు ప్రయాణం త్వరలో ప్రారంభం కాబోతోంది. ఆగస్టు 15న ఈ పథకం ప్రారంభిస్తామని సీఎం చంద్రబాబు తాజాగా కర్నూలు జిల్లా పర్యటనలో ప్రకటించారు. ఈ నేపథ్యంలో ఆర్టీసీ దీని అమలుకు చర్యలు ప్రారంభించింది. ఇందులో భాగంగా బస్సుల్లో ఎక్కే మహిళా ప్రయాణికులకు టికెట్ల జారీతో పాటు ఇతర అంశాల్ని ఖరారు చేసింది. వీటి వివరాలు ఓసారి పరిశీలిద్దాం..ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ పథకాన్ని సీఎం చంద్రబాబు ఆగస్టు 15న ప్రారంభించగానే ఆర్టీసీ కూడా దీన్ని అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటోంది. ఇందులో భాగంగా బస్సుల్లో ఎక్కే మహిళలకు మాత్రం జీరో టికెట్ జారీ చేయబో తున్నారు. అంటే టికెట్ ఇస్తారు కానీ డబ్బులు తీసుకోరు. ఇది కూడా ఆర్టీసీ ఈ టికెట్ల వివరాలు ప్రభుత్వానికి సమర్పించి దానికి అయిన ఖర్చు రీయింబర్స్ మెంట్ చేసుకునేందుకు మాత్రమే.
మరోవైపు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పరిధిపై మాత్రం ప్రభుత్వం సస్పెన్స్ కొనసాగిస్తోంది. గతంలో అసెంబ్లీలో మంత్రి



గుమ్మిడి సంధ్యారాణి చెప్పిన దాని ప్రకారం అయితే ప్రస్తుతానికి ఈ పథకాన్ని జిల్లాల వరకే అనుమతిస్తారు. అంటే ఏ జిల్లా పరిధిలో ఉన్న వారు ఆ జిల్లాలో మాత్రమే ఉచిత ప్రయాణం చేసేందుకు వీలు ఉంటుంది. అలా కాకుండా రాష్ట్రవ్యాప్తంగా అనుమతిస్తే ఎక్కడి నుంచి ఎక్కడికి అయినా ఎన్నిసార్లు అయినా ప్రయాణం చేయవచ్చు. దీనిపై ప్రభుత్వం త్వరలో క్లారిటీ ఇవ్వబోతోంది. అటు రాష్ట్రంలో ఆర్టీసీ టికెట్ల జారీ ద్వారా ప్రభుత్వానికి ఏడాదికి రూ.3708 కోట్లు వస్తుంటే అందులో 40 శాతం మహిళల ప్రయాణాల ద్వారా రూ.1483 కోట్లు వస్తున్నట్లు అంచనా. ఈ పథకం అమలు చేస్తే మహిళలు ఎక్కువగా ప్రయాణాలు చేస్తారని, దీంతో మొత్తం రాబడి రూ.5051 కోట్లకు చేరుతుందని, అందులో మహిళల వాటా రూ.3182 కోట్లు ఉంటుందని అంచనా. కాబట్టి దీనికి అనుగుణంగా ప్రభుత్వం ఈ పథకం అమలుకు విధివిధానాలు ఖరారు చేయాల్సి ఉంది. ఈ పథకం అమలైతే రోజుకు రాష్ట్రవ్యాప్తంగా అదనంగా మరో 11 లక్షల మంది మహిళలు ప్రయాణాలు చేస్తారని ప్రభుత్వం అంచనా వేస్తోంది.

# చివరి పరీక్షను ఇలా గెలుద్దాం!



**వరాహ ద్వాదశి**
జీవితంలోని ఆఖరి క్షణంలో చేసే ఆలోచన చివరి పరీక్షలాంటిది. ఈ చివరి పరీక్షకు జీవితాంతం సిద్ధం కావాలి. జీవితమంతా ఆ భగవతుణ్ణి స్మరించే సాధన చేయగలిగితే మన ఆఖరి క్షణాల్లో రాసే ఆ చిట్ట చివరి పరీక్షలో తప్పకుండా ఉత్తీర్ణులం అవుతాం. మనమందరం మన రోజువారీ జీవితాలలో తీరిక లేకుండా గడిపేస్తున్నాం. మనుగడ కోసం చేసే ఈ పోరాటంలో మనం ఎన్నో కష్ట సుఖాలను ఎదుర్కొంటూ ఉంటాం. మన రోజువారీ విధులను నిర్వర్తిస్తూనే భగవంతుడికి చేరువయ్యే మార్గాన్ని 'భగవద్గీత' బోధించింది. అదే విధంగా మనకు ఎన్నో పండుగలు, విశేషమైన ఉత్సవాలు ఉన్నాయి. వాటిని జరుపుకోవడం ద్వారా భగవన్నామస్మరణను మరింత ఎక్కువగా చేసుకోవచ్చు. భగవం తుణ్ణి, ఆయన దివ్య లీలల్లోని అంతరార్థాన్నీ పరిపూర్ణంగా అర్థం చేసుకున్న వారు మోక్షాన్ని పొందుతారని, భగవత్ సన్నిధానాన్ని చేరుకుంటారనీ పెద్దలు చెప్పారు. అటువంటి ఒక అవకాశమే శ్రీ వరాహ ద్వాదశి. ఇది శ్రీ వరాహస్వామిగామహా విష్ణువు అవత రించిన రోజు.

**వరాహస్వామి వాగ్దానం**
శ్రీ వరాహావతార లీలను ప్రపంచవ్యాప్త హరేకృష్ణ ఉద్యమ సంస్థా పకాచార్యుడైన శ్రీల ప్రభుపాదులు వివరిస్తూ"సృష్టి ఆరంభం నుంచి దేవతలు, దైత్యులు అనే ఇరు వర్గాల వారు విశ్వంలోని లోకాలన్నిటినీ శాసించేవారు. భగవంతుడు ఏర్పరచిన ఈ సృష్టిలో నిర్దిష్ట నియమానుసారం... గ్రహాలన్నీ అంతరిక్షంలో తేలియాడుతూ ఉండేవి. వాటిలో కొన్ని జలాలతో నిండి ఉండగా, మిగిలిన సగం అసంఖ్యాకమైన గ్రహాలతో కూడిన లోకాలతో నిండి ఉండేది. ఈ గ్రహాలు కక్ష్యలో తిరిగే క్రమానికి అసురుడైన హిరణ్యాక్షుడు విఘాతం కలిగించాడు. దీనితో భూలోకం తన భార రహిత స్థితిని కోల్పోయి జలాలలోకి జారి పోయింది. ఆ సమయంలో... ఈ జగత్తుకు స్థితికారకుడైన మహా విష్ణువు... భీకరమైన సూకర రూపాన్ని ధరించి, తన దంతాలతో భూమండలాన్ని జలాల నుంచి పైకి ఎత్తి పట్టాడు. ఆ సందర్భంలో వరాహస్వామిని హిరణ్యాక్షుడు అడ్డగించబోగా... స్వామి తన దంతాలతో అతణ్ణి గుచ్చి సంహరించాడు. భగవంతుడి అవతారాలకు ఉన్న విశిష్టత ఇదే. అసాధారణమైన పరిస్థితుల్లోనే ఆయన అవతరిస్తాడు. మనుష్యుడి ఆలోచనకైనా అందని పరమాద్భుతమైన రీతిలో తన లీలలను ప్రదర్శిస్తాడు. అటువంటి భగవంతుణ్ణి సదా స్మరించుకోవడమే ముక్తికి మార్గం అని పురాణాలు చెబుతున్నాయి. మరి మేము ప్రతిరోజూ భగవన్నామ స్మరణ చేస్తున్నాం. కానీ జీవితంలోని ఆఖరి క్షణంలో దేవుణ్ణి స్మరించుకోలేని ప్రమాదకర పరిస్థితిలో ఉంటే ఎలా? అని కొందరు భక్తులకు సందేహం కలుగవచ్చు. "ఒకవేళ నా భక్తుడు మరణ సమయంలో దేహానికి కలిగే అవాంతరాల కారణంగా నన్ను స్మరించలేకపోతే... నేనే నా భక్తుణ్ణి స్మరించి, నా దివ్య ధామానికి తీసుకువెళ్తాను" అని 'వరాహ పురాణం'లో శ్రీవరాహస్వామి చేసిన వాగ్దానం... ఆ సందేహానికి సమాధానం ఇస్తుంది. వరాహ ద్వాదశి రోజున... వరాహమూర్తిని స్మరించాలి. హరేకృష్ణ మంత్రాన్ని జపించాలి. అన్నదానం, గోసేవలను నిర్వహించడం వల్ల స్వామి అనుగ్రహం కలుగుతుంది.

## శనిదేవుడు మోసుకొస్తున్న లక్ష్మీ యోగం..ఈ రాశుల వారి జతకాలు మారిపోయినట్టే..!




భారతీయ జ్యోతిషశాస్త్రంలో శనిని ఒక ముఖ్యమైన గ్రహంగా పరిగణిస్తారు. దీనిని కర్మ కారకుడిగా, న్యాయానికి అధిపతిగా భావిస్తారు. శని వ్యక్తి యొక్క కర్మలను బట్టి ఫలితాలను ఇస్తాడు అని నమ్ముతారు. శని అనుగ్రహం ఉంటే, వ్యక్తికి కష్టపడే తత్వం, నిబద్ధత, మరియు ఓర్పు వంటి లక్షణాలు లభిస్తాయి. వారు జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకుంటారు మరియు సమాజంలో గౌరవం పొందుతారు. శని దోషం ఉంటే, వ్యక్తి అనేక సమస్యలను ఎదుర్కోవలసి వస్తుంది. ఆర్థిక ఇబ్బందులు, ఆరోగ్య సమస్యలు, కుటుంబ కలహాలు, మరియు ఉద్యోగంలో ఒత్తిడి వంటివి కలుగుతాయి. శనిదేవుని అనుగ్రహం ప్రధానం గా కొన్ని రాశుల వారి మీద చూపించనుంది. ఆ రాశులను ఓసారి పరిశీలిస్తే శని దేవుడికి అత్యంత ఇష్టమైన రాశులలో కుంభ రాశి కూడా ఒకటి. కుంభ రాశి వారికి శనిదేవుని అనుగ్రహం పుష్కలంగా ఉంటుంది. ఈ రాశి వారు ఎప్పుడు ఉల్లాసంగా ఉంటారు. ఈ రాశి వారు సాధారణంగా యాక్టివ్‌గా ఉంటారు. సమాజంలోమంచి పేరు గౌరవం పొందుతారు. పని ప్రదేశంలో ప్రశంసలు అందుతారు.

# స్థిరమైన బుద్ధి



మన జీవిత ప్రయాణం లో మనం ఎన్నో విషయాల ను వింటూ ఉంటాం. వాటిలో ఒకే అంశం గురించి విరుద్ధమైన అభిప్రాయాలు ఉంటాయి. ఇది మనకు కలవరపాటు కలిగిస్తాయి. వార్తలు కావచ్చు, ఇతరుల అనుభవాలు కావచ్చు, నమ్మకాలు కావచ్చు. వాటి మీద వివిధ అభిప్రాయాలు, వాదనలు విన్నప్పుడు కూడా మన బుద్ధి స్థిరంగా ఉన్నప్పుడే అత్యున్నతమైన యోగ స్థితిని పొందుతామని 'భగవద్గీత'లో శ్రీకృష్ణుడు బోధించాడు. దీనిలోని అంతరార్థాన్ని అవగాహన చేసుకోవడానికి చెట్టు సరైన ఉదాహరణ. చెట్టు పైభాగం మనకు కనిపిస్తుంది. దాని కింది భాగం వేర్ల మూల వ్యవస్థతో కూడి ఉంటుంది. అది బయటకు కనిపించదు. పైభాగం తీవ్రమైన గాలులకు ఊగుతూ ఉంటుంది. కానీ దానివల్ల వేర్ల వ్యవస్థ ప్రభావితం కాదు. ఎగువ భాగం బాహ్య శక్తుల ప్రభావంతో ఊగిపోతూ ఉంటే... దిగువ భాగం నిశ్చలంగా, సమాధి స్థితిలో ఉన్నట్టు ఉంటుంది. అది స్థిరంగా ఉడడంతోపాటు మొత్తం చెట్టుకు పోషకాహారాన్ని అందించే బాధ్యతను నిర్వహిస్తుంది. బాహ్యాభాగం ఊగిసలాడుతూ... అంతర్గతంగా నిశ్చలంగా ఉండడమే చెట్టుకు యోగ స్థితి. అజ్ఞాన స్థితిలో ఉన్నప్పుడు మన బుద్ధి చంచలంగా ఉంటుంది. అది బయటి విషయాల ప్రభావానికి గురైదానంతట అదే ఊగిసలాడుతూ ఉంటుంది. తాత్కాలికమైన స్పందనలు, ఉద్వేగాలు, కోపాల రూపంలో ఈ ఊగిసలాట మన నుంచి బయటకు వస్తుంది. మన జీవితాలను సమస్యాత్మకం చేస్తుంది. మన వ్యక్తిగత జీవితాలనే కాదు, మన కుటుంబ సభ్యుల జీవితాలను, మనం పని చేసే చోట తోటి వారి జీవితాలను కూడా ఇది సమస్యాత్మకంగా మారుస్తుంది. కొందరు ఈ ఊగిసలాటను అణచివెయ్యడం కోసం ముఖానికి ఒక ముసుగు తొడుక్కుంటారు. అందరిముందూ ధైర్యంగా, ఆహ్లాదంగా ఉన్నట్టు ప్రవర్తిస్తారు. కానీ ఇది ఎక్కువకాలం సాగదు. ఈ బాహ్యమైన ఊగిసలాటలు అనిత్యమైనవని తెలుసుకొని... నిశ్చలంగా ఉన్న అంతరాత్మను చేరుకోవడమే దీనికి పరిష్కారమని శ్రీకృష్ణుడు స్పష్టం చేశాడు.

# శాంతిపథంలో తొలి మెట్టు




మనం చదువుకోవాలంటే బడికి వెళ్ళాలి. ఆడుకోవాలంటే ఆట వస్తువులు బజార్లో దొరుకుతాయి. ఇలా మనకు కావలసింది ఏదైనా మన దగ్గర లేదనే విషయాన్ని ప్రపంచం మనకు నేర్పుతుంది. శాంతి విషయంలోనూ ఇలాగే ఆలోచిస్తాం. కానీ అది ఎక్కడో బయట ఉండదు. మన లోపలే ఉంటుంది. ఇది మనం తెలుసుకోవలసిన అతి ముఖ్యమైన విషయం. శాంతి పథంలో ఇదే తొలిమెట్టు.

**శాంతి మీలోనే ఉంది :** మీరు తొలి అడుగు వెయ్యవలసింది ముందుకు కాదనీ, వెనక్కి అనీ నేను చెప్పినప్పుడు చాలామంది 'ఎప్పుడూ ముందుకే అడుగు వెయ్యాలి కదా!' అని ఆలోచిస్తూ ఉంటారు. కానీ మనం ముందుకు కాదు, లోపలివైపు అడుగు వెయ్యాలి. ఎందుకంటే మీకు అవసరమైన శాంతి మీలోనే నిక్షిప్తం అయి ఉంది. ఇప్పుడు కూడా ఉంది. మీరు కోపంతో రగిలిపోతున్న సమయంలో కూడా ఉంటుంది. అలాగే మీరు దుఃఖంలో విల విలలాడిపోతున్న సమయంలో, సుఖసంతో షాలతో తులతూగుతున్న సమయంలో కూడా ఉంటుంది. ప్రపంచంలో ఎవరు ఎక్కడ ఉన్నా, కటిక పేదవారైనా, గొప్ప ఐశ్వర్య వంతులైనా ప్రతి ఒక్కరూ దాన్ని స్వయంగా అనుభూతి పొందవచ్చు.

**అది అసాధ్యం కాదు**
ఎవరికో దాహంగా ఉందని తెలిసి... నేను నాలుగు గ్లాసుల నీరు ఇచ్చి వచ్చాను. "అతని దాహం తీరిపోయి ఉంటు ందా?" అని ఎవరైనా అడిగిత "నేను నాలుగు గ్లాసుల నీరు ఇచ్చి వచ్చాను, తప్పకుండా తీరిపోయి ఉంటుంది" అని చెబుతాను. కానీ ఆ వ్యక్తి నీరు తాగకుండా ఉంటే దాహం ఎలా తీరుతుంది? శాంతి విషయంలో కూడా ఇలాగే జరుగుతుంది. యుద్ధాలు జరగకపోతే శాంతి ఏర్పడుతుందని భావిస్తారు. కానీ శాంతిగా ఉన్నప్పుడు యుద్ధం ఎలా మొదలైంది? కాబట్టి ఏవైతే జరుగుతున్నాయో వాటన్నిటికీ కారణం శాంతి లోపించడం. 'ఇంతమందిని శాంతి పథంలో నడిపించడం అసాధ్యం' అని మీకు అనిపించవచ్చు.

కానీ ఈ ప్రపంచంలో యాభై శాతం మంది శాంతిపథంలో అడుగు పెట్టినా మిగిలిన వారిపై ఆ ప్రభావం తప్పకుండా ఉంటుంది. మీరు గడిపే ఏ క్షణమైన మళ్ళీ తిరిగిరాదని గుర్తించి, ప్రతి రోజునూ కాపాడు కోవాలి. వృథాగా గడిచి పోకుండా చూసుకోవాలి.

# భీష్మ ఏకాదశి.. ఆ రోజు ఏం చేస్తే మంచిదంటే..?



ఏడాదికి 12 మాసాలు వాటిలో అత్యంత పవిత్రమైన మాసాల్లో ఒకటి మాఘమాసం. ప్రత్యక్ష నారాయణుడు సూర్య భగవానుడికి ప్రీతికరమైన మాసం ఇది. ఈ మాసంలో చేసే నదీ, సముద్ర స్నానం కానీ పూజలకు కానీ ఎంతో ప్రత్యేకత ఉంటుంది. అటువంటి మాఘ మాసంలో శుక్లపక్ష ఏకాదశిని.. భీష్మ ఏకాదశిగా జరుపుకొంటారు. భీష్మ ఏకాదశి రోజు విష్ణు సహస్రనామాలు చదివితే అద్భుతమైన ఫలితం ఉంటుందని శాస్త్ర పండితులు వివరిస్తున్నారు. ఈ భీష్మ ఏకాదశిని జయ ఏకాదశి, అంతర్వేది ఏకాదశి అని కూడా పిలుస్తారని చెబుతున్నారు.

**భీష్మ ఏకాదశి రోజు.. వీటిని తప్పక పాటించాలి :**
భీష్మ ఏకాదశి రోజు ఇంటిని శుభ్రంగా ఉంచుకోవాలి. గడపకు పసుపు, కుంకుమ రాసి గుమ్మానికి తోరణాలు కట్టాలి. తల స్నానం చేసి పసుపు రంగు దుస్తులు లేదంటే సుచిగా ఉన్న దుస్తులను ధరించి శ్రీమహా విష్ణువును ఆరాధించాలి. ఉపవాసం ఉండాలి. రాత్రి జాగరణ చేస్తే ఇంకా మంచిది. భీష్ముడు తండ్రికి ఇచ్చిన మాటని నిలబెట్టుకోవాలని జీవితాంతం బ్రహ్మచారిగా ఉన్నారు. విష్ణు సహస్రనామాలు చదవడం వల్ల దు:ఖాల నుంచి బయట పడవచ్చు. కురుక్షేత్ర యుద్ధంలో భీష్ముడు గాయపడతాడు. ఆయన అంపశయ్యపై ఉన్నప్పుడు ధర్మరాజుకు విష్ణు సహస్రనామాన్ని బోధిస్తాడు. ఈ పరమ పవిత్రమైన రోజుని భీష్మ ఏకాదశిగా ప్రజలంతా జరుపుకొంటారు. విష్ణు సహస్రనామాల జపించడం వల్లే.. కురుక్షేత్ర యుద్ధంలో పాండవులు విజయాన్ని అందుకున్నారని చెబుతారు. అదీకాక విష్ణు సహస్రనామ పారాయణం చాలా విశిష్టమైనది. ఇది ప్రతి రోజు పారాయణం చేయడం వల్ల విశేష ఫలితం సంప్రాప్తిస్తుందని చెబుతారు.

# మహా కుంభమేళాలో నాగ సాధువులు.. వారి గురించి ఈ ఆశ్చర్యకర విషయాలు తెలుసా?



ప్రస్తుతం ప్రయోగరాజ్‌లో జరుగుతున్న కుంభ మేళాలో తొలి రోజు పవిత్ర స్నానం ఆచరించిన నాగ సాధువులు సాధారణ భక్తులను మంత్రముగ్ధులను చేశారు. నాగసాధువులు స్నానం చేయడం వల్ల పుణ్య జలాలకు మరింత పవిత్రత వస్తుందని అందరూ భావిస్తారు. అందుకే కుంభమేళా సమయంలో తొలి స్నానాన్ని నాగసాధువులకు కేటాయిస్తారు. తల నుంచి కాలి వరకు బూడిద.. త్రిశూలాలు, కత్తులు, ఢమరకం ధరించి విచిత్ర ఆహార్యం.. వాళ్లకు బంధాలు, అనుభంధాలు ఉండవు. సర్వం పరిత్యజించిన సన్యాసులు. చలి కాలమైనా, వేసవి కాలమైనా దిగంబరులుగానే ఉంటారు. జనావాసాలకు దూరంగా సాధనే ప్రపంచంగా గడుపుతారు. కుంభమేళా సమయంలో మాత్రమే జన సామాన్యంతో కలుస్తారు. ప్రస్తుతం ప్రయోగరాజ్ లో జరుగుతున్న కుంభమేళా లో తొలి రోజు పవిత్ర స్నానం ఆచరించిన నాగ సాధువులు సాధారణ భక్తులను మంత్ర ముగ్ధులను చేశారు నాగసాధువులు స్నానం చేయడం వల్ల పుణ్య జలాలకు మరింత పవిత్రత వస్తుందని అందరూ భావిస్తారు. అందుకే కుంభమేళా సమయంలో తొలి స్నానాన్ని నాగ సాధువులకు కేటాయిస్తారు. బూడిద, భస్మం, గంధం మొదలైన అలంకరణలతో వచ్చే నాగ సాధువులు పవిత్ర స్నానం తర్వాత తిరిగి జన సామాన్యులకు దూరం అయిపోతారు.

ప్రపంచం లోనే అతి పెద్ద మత సమ్మేళనం అయిన కుంభమేళా ప్రారంభం కాగానే, నాగ సాధువుల గురించి చర్చ మళ్లీ మరోసారి తెర పైకి వచ్చింది. దేవాలయాలలో పూజారులు లేదా మఠాలలో నివసించే సన్యాసుల వలే కాకుండా, నాగ సాధువులు పవిత్ర స్నానం తర్వాత మళ్లీ కనిపించరు.

# లక్ష్మీదేవికి గుడ్లగూబ, విష్ణుమూర్తికి గరుత్మంతుడు వాహనం ఎలా అయ్యిందంటే..





నారదుడు గానబంధు వద్ద సంగీతం వెయ్యేళ్ల పాటు నేర్చుకున్నాడట. కఠోర దీక్షతో నారదుడు 3,60.006 రాగాలలో మంచి ప్రావీణ్యం గడించాడు. సహ పాఠకులంతా పొగిడేస్తుంటే సంగీతంలో తనకు తిరుగులేదనే గర్వంతో ఉబ్బి పోయాడు. నారదుడి ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. ఇక ఆనందంతో గురువు ఉలూకపతి వద్దకు వెళ్లి గురు దక్షిణగా ఏం కావాలో కోరుకోమన్నాడు. దీనికి ఉలూకపతి ఈ ధరాతలం ఉన్నంత వరకూ సంగీత కళతో పాటు తాను కూడా గుర్తుండిపోయే వరాన్ని ప్రసాదించమని కోరాడు. అలా తన మనసులోని మాట బయట పెట్టాడు. నారదుడు మాత్రం అది చాలా చిన్న కోరిక అని.. అది తను తీర్చాల్సిన అవసరం లేదని.. ఉలూకపతికి ఉన్న సంగీత పాండిత్యమే తీర్చుతుందని చెప్పాడు. భూమిపై సంగీతకళ నిలిచియున్నంత వరకు మీ కీర్తికి ఢోకా లేదని తెలిపాడు. తనకు సంగీత విద్యను నేర్పినందుకు ప్రతిగా తానే గురుదక్షిణ చెల్లిస్తానని చెప్పాడు. గురుదక్షిణగా లక్ష్మీనారాయణుల కటాక్షము, వారి సేవా భాగ్యమును, శాశ్వత సన్నిధానమును ప్రసాధిస్తున్నానని నారదుడు వెల్లడించాడు. అలాగే ప్రళయం సంభవించినవేళ శ్రీ మహావిష్ణువునకు గరుత్మంతునివలె శ్రీమహాలక్ష్మికి నీవు వాహనమై తరిస్తావని చెప్పాడు. నారదుడు ఇచ్చిన వరంతో ఉలూకపతి.. శ్రీ మహావిష్ణువునకు గరుత్మంతునివలె శ్రీమహాలక్ష్మికి వాహనంగా మారాడు.

# థార్ ఎడారి సమీపంలోని ఈ ఆలయాల గురించి తెలిస్తే..



రాజస్థాన్‌లోని బార్మర్ నుంచి 35 కి.మీ దూరంలో, థార్ ఎడారి సమీపంలో ఉన్న పట్టణంలో ఐదు దేవాలయాలున్నాయని తెలుసుకున్నాం కదా. ఇప్పటికే బార్మర్ కొండపై ఉన్న రెండు ఆలయాల గురించి తెలుసుకున్నాం కదా.. ఇప్పుడు మిగిలిన మూడు ఆలయాల గురించి తెలుసుకుందాం. 3వ శతాబ్దంలో నిర్మించబడిన అతి పురాతన ఆలయం శ్రీ నకోడ జైన్ దైవాలయం. ఈ ఆలయాన్ని చాలా సార్లు పునర్నిర్మాణం జరిగింది. ఈ ఆలయాన్ని 13వ శతాబ్దంలో ఆలంషా ఆక్రమించి దోచుకున్నాడు. అయితే ఈ ఆలయంలోని విగ్రహాన్ని స్థానికులు దాచడంతో ఆలంషాకు చిక్కలేదు. ఆ తరువాత 15వ శతాబ్దంలో విగ్రహం తిరిగి తీసుకొచ్చి ఆలయాన్ని పునరుద్ధరించారు. ఈ ఆలయాల్లో మిగిలిన రెండు దేవాలయాల్లో ఒకటి.. దేవక-సూర్య దేవాలయం. ఈ ఆలయాన్ని 12వ లేదా 13వ శతాబ్దంలో బార్మర్ నుండి 62 కి.మీ.ల దూరంలో బార్మర్-జైసల్మేర్ రోడ్డు వెంబడి ఉన్న దేవ్కా అనే చిన్న గ్రామంలో ఉన్న ఈ ఆలయ నిర్మాణం జరిగింది. ఈ ఆలయం అద్భుతమైన వాస్తు శిల్పకళకు నిలువెత్తు నిదర్శనం. ఈ గ్రామంలో గణేశుడి రాతి శిల్పాలున్న మరో రెండు దేవాలయాల శిధిలాలు కూడా ఉన్నాయి. జసోల్‌లో రాణి భటియాని అనే ఆలయం ఉంది. రాణి భటియాని మంగనియార్‌కు దివ్య దర్శనం ఇచ్చినట్లు చెబుతారు.

కాబట్టి రాణి భటియాని.. మంగనియర్ బార్డ్ కమ్యూనిటీ ప్రత్యేకంగా పూజిస్తారు. ఈ దేవతను మజిసా లేదా తల్లి అని కూడా పిలుస్తారు. రాజపుత్ర రాణి అయిన ఆమె తర్వాతి కాలంలో దేవతగా మారిందట.

# తిరునల్లార్ శని దేవాలయంలోని నల పుష్కరిణి విశిష్టత



తమిళనాడు రాష్ట్రంలోని తంజావూర్ జిల్లాలో రెండు నదుల మధ్య తిరునల్లార్ శని దేవాలయం ఉంది. ఈ ఆలయంలో శనితో పాటు శివుడు కూడా కొలువై ఉన్నాడు. ఇక్కడ ముందుగా శనీశ్వరుడిని దర్శించుకున్న మీదట శివుడిని దర్శించుకుంటారు. ఇక్కడ ఉన్న నల పుష్కరిణిలో స్నానమాచరిస్తే సకల శని దోషాలు తొలగిపోతాయని చెబుతారు. అందుకే భక్తులు తప్పనిసరిగా ఇక్కడకు వస్తే నలపుష్కరిణిలో స్నానమాచరిస్తారు. నలపుష్కరిణి విశిష్టతను తెలిపే కథ ఒకటుంది. అదేంటో ఇప్పుడు తెలుసుకుందాం. విదర్భ చక్రవర్తి భీమునికి దమయంతి అనే కూతురు ఉంది. ఆమె అపురూపమైన అందగత్తె. ఆమె ముగ్ధ మనోహర రూపానికి రాజులు, దేవతలంతా దాసోహమై ఆమెను వివాహం చేసుకునేందుకు యత్నించారు. దమయంతి మాత్రం వారం దరినీ కాదని నల మహారాజును వివాహం చేసుకుంది. తమను కాదని నల మహారాజును దమయంతి వివాహం చేసుకోవడం దేవతలకు అస్సలు నచ్చలేదట. వారంతా శని దేవుని వద్దకు వెళ్లి ఆ జంటను ఇబ్బందులు పెట్టమని వేడుకున్నారంట. సరేనన్న శనీశ్వరుడు నలుడిని అష్టకష్టాల పాలు చేశాడట. రాజ్యం, సిరి సంపదలు అన్నీ పోవడంతో బంధువులు కూడా దూరం పెట్టారట. చివరకు నలుడికి భార్య కూడా దూరమైందట. దుర్భర దారిద్ర్యాన్ని అనుభవించాడు. దేశదేశాలు తిరిగి తిరునల్లార్ శని దేవాలయానికి వచ్చి అక్కడి పుష్కరిణిలోస్నానమాచరించి శివుడిని పూజించాడట. అంతే నలునికి శని బాధలు తొలగిపోయి ఆయన రాజ్యం ఆయనకు దక్కిందట. అందుకే ఈ పుష్కరిణికి 'నలతీర్థం' అని పేరు వచ్చింది.

న్యూస్-9 సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# రోడ్డు భద్రత నిబంధనలను అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం

**మంగళగిరి పట్టణ సిఐ డి వినోద్ కుమార్ హెచ్చరిక. పెండింగ్ లో ఉన్న జరిమానాలు కట్టించేందుకు స్పెషల్ డ్రైవ్.**



**మంగళగిరి:** ద్విచక్ర వాహన చోదకులు, నాలుగు చక్రాల వాహనాలలో ప్రయాణం చేసే వారు విధిగా రోడ్డు భద్రత నిబంధనలను పాటించాలని మంగళగిరి పట్టణ సీఐ డి వినోద్ కుమార్ సూచించారు. నిబంధనలను అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. దీర్ఘ కాలంగా పెండింగ్‌లో ఉన్న జరిమానాలను వసూలు చేసేందుకు సీఐ వినోద్ కుమార్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది పాత బస్టాండ్ సెంటర్లో ఆదివారం సాయంత్రం స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ వినోద్ కుమార్ మాట్లాడుతూ, రోడ్డు భద్రత నిబంధనలను పాటించకుండా రాకపోకలు సాగించిన వారికి జరిమానా విధించడం జరిగిందని గతంలో విధించిన ఈ జరిమానాలను కట్టకుండా తిరిగే వారి వద్ద నుంచి వసూలు చేసేందుకు స్పెషల్ డ్రైవ్ చేపట్టినట్లు పేర్కొన్నారు. ఇటీవల జరిగిన, జరుగుతున్న రోడ్డు ప్రమాదాల్లో అనేక మంది కేవలం నిబంధనలు పాటించకపోవడం కారణంగానే ప్రాణాలను విడిచారని ఆవేదన వ్యక్తం చేశారు. దీని వలన కుటుంబానికి కన్నీటి వ్యధ మిగులుతుందని ఆయన పేర్కొన్నారు. ద్విచక్ర వాహనంపై ప్రయాణం చేసే వారు హెల్మెట్ ధరించాలని, నాలుగు చక్రాల వాహనాలలో వెళ్లేవారు సీటు బెల్టు విధిగా ధరించాలని సూచించారు. ద్విచక్ర వాహనంపై ఇద్దరుకు మించి ప్రయాణించకూడదని తెలిపారు. ప్రతి రోజు సాయంత్రం స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తామని పేర్కొన్నారు. పరిమితికి మించిన వేగం తో వెళ్లకూడదని అన్నారు. నిబంధనలను పాటించి సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మంగళగిరి పట్టణ ఎస్సై నాయక్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దేశ భక్తి ఉట్టిపడేలా మంగళగిరిలో తిరంగా యాత్ర

**కుల మతాలకు అతీతంగా స్వచ్ఛందంగా ర్యాలీలో పాల్గొన్న ప్రజలు, మాజీ సైనికులు**
**శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థానం నుండి గాంధీ చౌక్ వరకు సాగిన ర్యాలీ**





**మంగళగిరి టౌన్:** ఆపరేషన్ సిందూర్ విజయవంతం చేసిన సైనిక దళాలకు సంఘీభావంగా ఆదివారం సాయంత్రం మంగళగిరి పట్టణంలో ఘనంగా తిరంగా యాత్ర నిర్వహించారు. టీడీపీ, జనసేన, బీజేపీ ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం నుండి మెయిన్ బజార్, పాత కూరగాయల మార్కెట్, గాంధీ చౌక్ వరకు జాతీయ పతాకాలతో తిరంగా ర్యాలీ సాగగా 'భారత్ మాతా కీ జై' అంటూ నినాదాలు చేశారు. యుద్ధంలో వీర మరణం పొందిన సైనికులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ మాట్లాడుతూ పాకిస్థాన్ ఉగ్రవాదులకు ఆపరేషన్ సిందూర్ ద్వారా గుణపాఠం చెప్పిన భరతమాత ముద్దు బిడ్డలు, వీర సైనికుల విజయకేతనానికి సంఘీభావం తెలుపుతూ ర్యాలీ నిర్వహించడం జరిగిందన్నారు. త్రివర్ణ పతాకంతో దేశ ప్రజలు రుణపడి ఉన్నారన్నారు. భారత్ జోలికి వస్తే ఏం జరుగుతుందో ఆపరేషన్ సిందూర్ ద్వారా ప్రపంచానికి తెలిసిందన్నారు. సైన్యానికి ఎలాంటి నష్టం జరగకుండా అత్యంత చాకచక్యంతో పాక్‌ని ఉగ్రవాద శిబిరాలను ధ్వంసం చేశారన్నారు. ఈ ఘనత నిస్సందేహంగా సైనికులదే అని కొని యాడారు. దేశ శౌర్య పరాక్రమాలను చాటిన సైనికు లు, త్రివిధ దళాలకు సంఘీభావంగా నిర్వహించిన తిరంగా ర్యాలీకి ప్రజల నుంచి ఆ పూర్వ మద్దతు లభించిందన్నారు. జవాన్లకు మద్దతుగా నిలవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి, టిడిపి, జనసేన పార్టీల కు చెందిన నాయకులతో విద్యార్థులు, యువత, వ్యాపారులు, మాజీ సైనికులు,ప్రజాప్రతినిధులు, మాజీ సైనికులు పాల్గొన్నారు.

# చింతలపూడి నియోజకవర్గం స్థాయిలో మినీ మహానాడు కార్యక్రమం



**లింగపాలెం:** తెలుగువాడి తెలుగుదేశం పార్టీ మహానాడు అని చింతలపూడి నియోజకవర్గం ఎమ్మెల్యే సొంగ రోషన్ కుమార్ అన్నారు.లింగపాలెం మండలంలో చింతలపూడి నియోజకవర్గం స్థాయిలో ఏర్పాటు మినీ మహానాడు కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చింతల పూడి నియోజకవర్గం అభివృద్ధిలో ముందు ఉంచుతామని తెలిపారు. చింతలపూడి లో సీసీ రోడ్లు, రోడ్డు మరమ్మతులు చేసేమని,తెలిపారు.చింతలపూడి సెంట్రల్ లైటింగ్ పూర్తిచేస్తున్నామని తెలిపారు.చింతలపూడి ఎత్తిపోతల పథకం పూర్తి చేస్తామని తెలిపారు. చింతలపూడి వంద పడకల హాస్పిటల్ పూర్తి చేసి ప్రజలకు మెరుగైన వైద్యం అందిస్తామని తెలిపారు. ఎక్కడ రాజీ పడకుండా, ఎంపీ సహాయ సహకారాలతో చింతలపూడి నియోజకవర్గాన్ని ముందుకు తీసుకువెళతామని తెలిపారు. ప్రతి కార్యకర్తకి, నాయకులకు ఎప్పటికి రుణపడి ఉంటామని తెలిపారు.మీ కష్టం ద్వారానే మాకు పదవి వచ్చాయని, దానితో బాధ్యత పెరిగిందని తెలిపారు.ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ యాదవ్ మాట్లాడుతూ 11 నెలలు కాలంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమలు ఎమ్మెల్యే చేస్తున్నారని తెలిపారు.చింతలపూడి 73 ఎకరాలలో ఇండస్ట్రీ పెడుతున్నామని,చింతలపూడి ఎత్తిపోతల పథకం వచ్చే ఏడాది పనులు ప్రారంభం జరుగుతుందని, కొవ్వూరు భద్రాచలం పనులు రోడ్డు ప్రారంభించామని తెలిపారు.మాకు ప్రజలకు సేవ చేయటానికి అవకాశం కల్పించారని, పొగాకు రైతులకు గిట్టుబాటు ధర రావటానికి కృషి చేస్తున్నాను అని తెలిపారు. పామాయిల్ రైతులు 50 శాతం 27 వేలు గిట్టుబాటు ధర కల్పిస్తున్నామని తెలిపారు. కోకో రైతులకు గిట్టుబాటు ధర కోసం కృషి చేస్తున్నాను అని తెలిపారు. వచ్చే తు క్రవారం నాడు ఢిల్లీ వెళ్తున్నాము వారికి న్యాయం జరుగుతుం దని, రైతులు కంగారు పడవద్దని,రైతులకు న్యాయం జరిగే వరకు కృషి చేస్తున్నామని తెలిపారు. కోకో రైతులకు జూన్ క్రియేట్ చేయటానికి కృషి చేస్తున్నామని తెలిపారు. జంగారెడ్డిగూడెం రోడ్డు త్వరలో వేస్తున్నామని తెలిపారు. చింతలపూడి లో సెంట్రల్ లైట్స్ వేస్తున్నామని తెలిపారు. ఇంటర్ విద్యార్థులకు మెలకువలు నేర్పటానికి 2కోట్లు రూపాయలు ఇస్తున్నామని తెలిపారు.ఎన్ ఆర్ జి ఎస్ నుండి నిధులు 170 కోట్లు తీసుకువచ్చి నిధులు ఖర్చు చేస్తామని తెలిపారు. రైల్వేకి నిధులు ఐకే 12 ఆరోలేసు 700 కోట్లు సెంట్రల్ గవర్నమెంట్ ఏలూరుకి నిధులు తీసుకు వస్తున్నామని తెలిపారు. కొల్లేరు రైతులు న్యాయం చేయటానికి కృషి చేస్తున్నామని, జాబ్ మేళా పెట్టి 500 మందికి ఉద్యోగాలు ఇప్పాము.ఇంకా 6వ తేదీన జాబ్ మేళా ఉందని అందరూ ఉపయోగించుకోవాలని కోరారు.దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసి 11 నెలలు అవుతుందని, అభివృద్ధి లో ముందు ఉందని తెలిపారు. గ్రామలు, మండలం, నియోజకవర్గం అభివృద్ధి కి సహకారం చేయాలని, అందరూ కృషి వల్లనే అధికారం లోకి వచ్చామని తెలిపారు. 4000 పెన్షన్ ఇచ్చాము అని, దీపావళి కి ఉచిత గ్యాస్ బండ ఇచ్చాము అని తెలిపారు. ధాన్యం డబ్బులు వెంటనే రైతులు ఖాతాలో వేసేమని తెలిపారు.కొన్ని రోడ్లు వేసేమని, కొన్ని రోడ్లు మరమ్మతులు చేసేమని తెలిపారు. చింతలపూడి నియోజకవర్గం అభివృద్ధికి ఎప్పుడు తోడు ఉంటాము, నాయకులు అందరూ కలసిమెలసి ఉండాలి, చింతలపూడి నియోజకవర్గంలో ఎప్పుడు టీడీపీ పార్టీ జెండా ఎగరాలని తెలిపారు. వైసీపీ ప్రభుత్వం లో చాలా మందికి పెన్షన్ రావటం లేదని, కూటమి ప్రభుత్వం లో ఎవరితో సంబంధం లేకుండా పెన్షన్ ఇస్తున్నామని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి చేస్తున్నారని తెలిపారు. రాబోయే పంచాయతీ ఎన్నికలు, జడ్పీటీసీ, ఎంపీపీ ఎన్నికలలో గెలిపించండి బాధ్యత ఉందని అన్నారు. తప్పులు చేసి ఉంటే మా వద్దకు తీసుకురావాలని తెలిపారు. పదవి అంటే బాధ్యత అని, కార్యకర్తలు నాయకులు కష్టపడితే మా గెలుపు అని తెలిపారు.అప్కాబ్ చైర్మన్ గన్ని వీరంజనేయులు మాట్లాడుతూ సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అన్న ఎన్టీఆర్ రామారావు నిర్వహిస్తున్న మహానాడు పండుగ వాతావరణం నెలకొంది అన్నారు. 27,28,29 జరిగే మహానాడుకు ప్రతి ఒక్కరు రావాలని అన్నారు. 22 వ తేదీన ముసునూరులో మహానాడు జరుగుతుందని అందరూ రావాలని కోరారు. రాష్ట్ర%-% ఉన్న సమస్యలు అన్ని ఒక్కొకటి అన్ని పరిష్కారం చేస్తూ రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి ముందుకు తీసుకువెళ్తున్నారని తెలిపారు. 7 నియోజకవర్గాలు గెలిపించినందుకు ఏలూరు డీసీసీబీ చైర్మన్ ఇచ్చినందుకు ముఖ్యమంత్రి కి కృతజ్ఞతలు తెలిపారు. 13 జిల్లాలో రైతులకు ఎక్కడ ఇబ్బంది వచ్చిన ముఖ్యమంత్రి దృష్టిలో పెట్టి పరిష్కారం చేస్తాను అని తెలిపారు. ఎంపీ మాటలు తక్కువ, పనులు ఎక్కువ చేస్తున్నారని, పోలవరం, చింతలపూడి ఎత్తిపోతలు పూర్తి చేస్తామని తెలిపారు. కూటమి బలోపేతం నికి అందరు కృషి చేయాలని కోరారు.బీసీ రాష్ట్ర నాయకులు దాసరి శేషు మాట్లాడుతూ 43 సంవత్సరాలుగా రాష్ట్ర స్థాయి కార్పొరేషన్ చైర్మన్ చింతలపూడి నియోజకవర్గం ఇవ్వాలి. చింతలపూడి నియోజకవర్గం రైల్వే ట్రాక్ నిర్మించాలని కోరారు.మాజీ ఏఎంసీ చైర్మన్ జగ్గవరపు ముత్తారెడ్డి మాట్లాడుతూ ఈ మినీ మహానాడు పండుగ వాతావరణం నెలకొంది.ప్రతి కార్యకర్త కష్టం ఈ మినీ మహానాడు కార్యక్రమం అని అన్నారు. మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళి రామకృష్ణ మాట్లాడుతూ ప్రతి కార్యకర్తకి అండగా ఉంటామని, కార్యకర్తల సమస్యలు పరిష్కారం అవ్వకపోవటంతో ఇబ్బందులు పడుతున్నారు వాటిని పరిష్కారం చేయాలని అన్నారు. కామవరపుకోట వెంకటేశ్వర జూనియర్ కాలేజీని వెంటనే పునరుద్ధరణ చేయాలి అని కోరారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాలుగు మండలాల అధ్యక్షులు, టౌన్ అధ్యక్షులు సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సత్ప్రవర్తనతో నడుచుకోవాలి...నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలి

**జిల్లా ఎస్పీ శ్రీ కె.వి మహేశ్వర రెడ్డి ఐపిఎస్ ఆదేశాలతో జిల్లాలో రౌడీ షీటర్లు లకు కౌన్సిలింగ్ నిర్వహించిన పోలీసు అధికారులు.**



**శ్రీకాకుళం :** నేర ప్రవృత్తికి స్వస్తి పలకి, సత్ప్రవర్తనతో నడుచుకోవాలి అని జిల్లాలో గల రౌడీ షీటర్లు లకు పోలీసు అధికారులు కౌన్సిలింగ్ నిర్వహించారు.జిల్లా ఎస్పీ కె.వి మహేశ్వర రెడ్డి ఐపిఎస్ ఆదేశాలతో ఆదివారం పలు పోలీసు స్టేషను పరిధిలో రౌడీ షీటర్లు లకు పోలీసు అధికారులు కౌన్సిలింగ్ నిర్వహించారు.ఈ క్రమంలో శ్రీకాకుళం జిల్లా పట్టణ కేంద్రంగా రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ తో పాటు జిల్లాలో పలు పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీ షీటర్లు, చెడు నడతగలవారిని పోలీస్ స్టేషన్లో కౌన్సిలింగ్ నిర్వహించి నేరాలు చట్ట వ్యతిరేక కార్యకలాపాలు, ఘర్షణలుకు దూరంగా ఉండాలన్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఎలాంటి నేరాలకు పాల్పడకుండా నేర ప్రవృత్తిని మాని మంచి నడవడికతో, సత్ప్రవర్తనతో మెలగాలని, ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలలో పాల్గొనడం చేయరాదని, ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, అలాగేకాకుండా గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాల వినియోగం, అక్రమ రవాణా చేయకుండా ఉండాలని తెలిపారు.ప్రతి ఒక్కరు చెడు వ్యసనాలను దూరం చేసుకుని మంచి ప్రవర్తనతో మెలగాలని సూచించారు. ఎటువంటి కారణాలు లేకుండా ఘర్షణలు సృష్టించిన ప్రతి ఒక్కరిపై పోలీస్ వారి నిఘా ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఎవ్వరైనా ఎక్కడైనా గొడవలు, ఇతర నేరాలలో పాల్గొంటే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీసు అధికారులు హెచ్చరించారు.

# ఘనంగా బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపన

**గుడిబండ:** గుడిబండ మండలంలోని హీరేతుర్పి గ్రామంలో నూతనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపన హీరేతుర్పి గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో వైయస్ఆర్ సీపీ మడకశిర నియోజకవర్గం సమన్వయకర్త ఈరలక్కప్ప ,జిల్లా ప్రధాన కార్యదర్శి జిబి శివకుమార్ , స్థానిక నాయకు తో కలిసి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఈరలక్కప్ప మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం ఆయన అడుగుజాడలు ప్రతి ఒక్కరు తమ పిల్లలను చదివించాలి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చేసిన



# ఘనంగా తిరంగా ర్యాలీ

**ఆమదాలవలస పట్టణం లో ఘనంగా తిరంగా ర్యాలీ నిర్వహించిన ఎమ్మెల్యే & రాష్ట్ర పియుసి చైర్మన్ కూన రవి కుమార్**



**శ్రీకాకుళం :** ఆపరేషన్ సిందూర్ విజయవంతం చేసిన భారత సైనిక దళాలకు సంఘీ భావంగా ఆమదాలవలస నియోజ కవర్గం ఎమ్మెల్యే కూన రవి కుమార్ ఆధ్వర్యంలో కంద్ర పేట గాంధీ మహాత్ముని విగ్రహం నుండి కృష్ణా పురం జంక్షన్ వరకు భారీ ర్యాలీ చేపట్టి ఘనంగా 'తిరంగా యాత్ర' చేసారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆపరేషన్ సిందూర్ తో ప్రపంచం మొత్తం భారత్ వైపు చూసిందని భారత్ సైనిక శక్తి ప్రపంచానికి తెలిసిందని భారత సైనికుల ధైర్య సాహసాలు ప్రశంసించారు భారత్ మీద దాడులు చేయాల నే ఆలోచన ఏ దేశానికీ కూడా రాకుండా భారత్ సైనిక శక్తి పాకిస్తాన్ కు తగిన గుణపాఠం చెప్పిందన్నారు.అంతేకాకుండా అంతర్జాతీయ వేదికపై కూడా భారత్ పాకిస్తాన్ దుశ్చర్యలను, ఉగ్రవాదం అడ్డం పెట్టుకుని చేస్తున్న పిరికిపంద చర్యలను బయటపెట్టిందన్నారు. అమాయక ప్రజలపై పాకిస్తాన్ ఉగ్రవాదులతో కలిసి చేసిన క్రూరమైన దాడిని భారత్ ఎప్పటికీ మర్చిపోలేనిదన్నారు బదులుగా పదిరెట్లు దాడిని ఆపరేషన్ సింధూర్ తో చేసి చూపించమన్నారు . కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ పీరుకట్ల విశ్వ ప్రసాద్ మరియు మార్కుఫెడ్ స్టేట్ డైరెక్టర్ అనేపు రామ కృష్ణ మరియు కళింగ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్ , డిసిసిబి చైర్మన్ శివ్వాల సూర్యం , మున్సిపల్ ఎక్స్ చైర్ పర్సన్ గీత విద్యాసాగర్ , మొదలవలస రమేష్ , జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు తమ్మినేని సుజాత మరియు మాజీ సైనికులు, అధికారులు,NCC ఎన్డీఏ కూటమి ముఖ్య నాయకులు,కార్యకర్తలు,ప్రజలు తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీకాకుళం బస్ స్టేషన్ నుండి సాలూరుకు ప్రత్యేక బస్సులు!

**శ్రీకాకుళం:** ఈ నెల 18 నుంచి 21 వరకు సాలూరులో జరిగే శ్రీ శ్రీ శ్రీ శ్యామలాంబ అమ్మవారి పండగ సందర్భంగా ప్రయాణికుల సౌకర్యార్థం పాలకొండ, పలాస, టెక్కలి, శ్రీకాకుళం 1 %ు% శ్రీకాకుళం 2వ డిపోల నుండి 356 బస్సులు నడుపబడుచున్నవి. వీటిలో శ్రీకాకుళం నుండి రాజాం వరకూ 80 బస్సులు, రాజాం నుండి సాలూరు వరకూ 180 బస్సులు, బొబ్బిలి నుండి సాలూరు వరకూ 96 బస్సులు నడుపుతున్నట్లు జిల్లా ప్రజా రవాణా అధికారి ఏ.విజయకుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సాలూరు శ్యామలాంబ అమ్మవారి పండగ సందర్భంగా శ్రీకాకుళం జిల్లా నుండి బయలుదేరే దూరప్రాంత సర్వీసులు మినహా, మిగిలిన అన్ని మార్గాలలో తిరిగే బస్సులను క్రమబద్ధీకరించి మళ్లించడం వలన, ప్రయాణీకులకు కొంతమేరకు అసౌకర్యం కలుగును కనుక సహకరించవలసినదిగా కోరుతూ, ప్రయాణికులు ఈ ప్రత్యేక బస్సుల సౌకర్యాన్ని వినియోగించుకోవాలని కోరారు.

## జుట్టు తెల్లబడి ఇబ్బంది పడుతున్నారా.. ఈ చిట్కాలను పాటిస్తే సహజసిద్ధంగానే జుట్టు నల్లగా మారుతుంది..

ఒకప్పుడు కేవలం వయస్సు మీద పడిన వారికి మాత్రమే జుట్టు తెల్లగా అయ్యేది. కానీ ప్రస్తుతం చిన్న వయస్సులో ఉన్నవారు కూడా జుట్టు తెల్లబడే సమస్యను ఎదుర్కొంటున్నారు. ఇందుకు అనేక కారణాలు ఉంటున్నాయి. పోషకాహార లోపం, ఒత్తిడి, దీర్ఘకాలిక వ్యాధులు ఉండడం, ఆందోళన, కాలుష్యం, తగినన్ని నీళ్లను తాగకపోవడం, నిద్ర సరిగ్గా లేకపోవడం వంటి అనేక కారణాల వల్ల జుట్టు తెల్లబడే సమస్యను చిన్న వయస్సులోనే ఎదుర్కొంటున్నారు. అయితే ఇందుకు ఖరీదైన చికిత్సలు చేయించుకోవాల్సిన పనిలేదు. పలు చిట్కాలను పాటిస్తే చాలు.. తెల్లబడ్డ జుట్టును సహజసిద్ధంగా నల్లగా మార్చుకోవచ్చు. దీంతోపాటు శిరోజాలు దృఢంగా, ఆరోగ్యంగా ఉంటాయి. ఒత్తుగా పెరుగుతాయి. చుండ్రు నుంచి సైతం విముక్తి లభిస్తుంది.ఉసిరి ముక్కలతో..కొన్ని ఎండిన ఉసిరి ముక్కలను తీసుకుని ఒక కడాయిలో వేయాలి. అందులోనే కాస్త కొబ్బరినూనె లేదా నువ్వుల నూనెను ముక్కలు మునిగే వరకు పోయాలి. తరువాత వాటిని బాగా మరిగించాలి. దీంతో కాసేపటికి నూనె నల్లగా మారుతుంది. తరువాత స్టవ్ ఆఫ్ చేసి ఆ నూనెను వడపోసి సీసాలో నిల్వ చేయాలి. దీన్ని జుట్టుకు రాసి 2 గంటలు అయ్యాక తలస్నానం చేయాలి. ఇలా తరచూ చేస్తుంటే శిరోజాలు ఒత్తుగా, దృఢంగా పెరగడమే కాదు, తెల్లగా ఉన్న జుట్టు సహజసిద్ధంగా నల్లగా మారుతుంది. అలాగే ఉసిరిక పొడిలో హెన్నా పొడి, పెరుగు కలిపి మిశ్రమంగా చేసి దీన్ని జుట్టుకు రాసి కాసేపు అయ్యాక తలస్నానం చేయాలి. ఇలా చేస్తున్నా కూడా సమస్య తగ్గుతుంది.బ్లాక్ టీ లేదా కాఫీ..బ్లాక్ టీని తయారు చేసి దాన్ని జుట్టుకు బాగా మర్దనా చేయాలి. గంట సేపు అయ్యాక కడిగేయాలి. ఇలా తరచూ చేస్తున్నా కూడా తెల్ల జుట్టును నల్లగా మార్చుకోవచ్చు. అలాగే బ్లాక్ కాఫీ కూడా బాగానే పనిచేస్తుంది. దీన్ని కూడా జుట్టుకు పట్టించి 20 నిమిషాల అయ్యాక తలస్నానం చేయాలి. దీంతో కూడా శిరోజాలు సహజసిద్ధంగా నల్లగా మారుతాయి. ఒక కడాయిలో కొబ్బరినూనెను వేసి అందులో కొన్ని కరివేపాకులను మునిగేలా వేసి మరిగించాలి. ఆకులు నల్లబడ్డాక స్టవ్ ఆఫ్ చేసి మిశ్రమాన్ని చల్లార్చాలి. అనంతరం దీన్ని వడకట్టి ఒక సీసాలో నిల్వ చేయాలి. దీన్ని జుట్టుకు రాత్రి పూట మసాజ్ చేసి మరుసటి రోజు ఉదయం తలస్నానం చేయాలి. ఇలా చేస్తుంటే తప్పక ఫలితం కనిపిస్తుంది.ఉల్లిపాయ రసం..ఉల్లిపాయల నుంచి జ్యూస్‌ను తీయాలి. దీన్ని జుట్టుకు నేరుగా మర్దనా చేయాలి. 60 నిమిషాల అయ్యాక తలస్నానం చేయాలి. అవసరం అయితే కాస్త పెరుగు లేదా నిమ్మరసం కలుపుకోవచ్చు. ఈ మిశ్రమాన్ని తరచూ రాస్తుంటే చుండ్రు తగ్గుతుంది. శిరోజాలు నల్లగా మారుతాయి. బీరకాయలను చిన్న ముక్కలుగా కట్ చేసి ఎండలో ఎండబెట్టాలి. అనంతరం వాటిని కొబ్బరినూనెలో వేసి నల్లగా అయ్యే వరకు మరిగించాలి. తరువాత ఆ నూనెను సేకరించి నిల్వ చేసుకోవాలి. ఈ నూనెను తరచూ రాస్తుంటే తెల్లబడ్డ జుట్టు మళ్లీ నల్లగా మారుతుంది. శిరోజాలు ఒత్తుగా పెరిగి దృఢంగా మారుతాయి. కాంతివంతంగా తయారవుతాయి. ఇలా పలు చిట్కాలను పాటించడం వల్ల శిరోజాలను నల్లగా మార్చుకోవడమే కాక జుట్టును ఒత్తుగా, దృఢంగా పెరిగేలా చేయవచ్చు.

## డోలో 650 ట్యాబ్లెట్లను వాడుతున్నారా.. అయితే ఈ విషయాలను కచ్చితంగా తెలుసుకోవాల్సిందే..!

డోలో 650.. ఈ పేరు మన దేశంలో చాలా మందికి పరిచయం ఉన్నది. ముఖ్యంగా కోవిడ్ సమయంలో డోలో ట్యాబ్లెట్లను ప్రజలు భారీ ఎత్తున కొనుగోలు చేసి ఇళ్లలో నిల్వ చేసుకునేవారు. చిన్నపాటి జ్వరం వచ్చినా కోవిడ్ వచ్చిందేమోనని అనుమానించి వెంటనే డోలో ట్యాబ్లెట్లను వాడేవారు. అలా డోలో ట్యాబ్లెట్ చాలా పాపులర్ అయింది. నోరు తిరగని వారు లేదా చదువు రాని వారు కూడా ఈ ట్యాబ్లెట్లను చాలా సులభంగా పలకగలుగుతారు. ఈ ట్యాబ్లెట్ పాపులర్ అవ్వడం వెనుక ఉన్న కారణాల్లో ఇది కూడా ఒకటి. అయితే డోలో ట్యాబ్లెట్లను ప్రస్తుతం చాలా మంది డాక్టర్ సూచన లేకుండా అధిక మొత్తంలో వాడుతున్నారని ఇటీవలే చేపట్టిన కొన్ని అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. డోలో ట్యాబ్లెట్లను అధికంగా వాడుతున్న వారు లేదా డాక్టర్ సూచన లేకుండా వాడుతున్నవారు జాగ్రత్తగా ఉండాలని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.నొప్పులు, జ్వరానికి మాత్రమే..డోలో ట్యాబ్లెట్లలో 650 మిల్లీగ్రాముల మోతాదులో పారాసిటమాల్ ఉంటుంది. పారాసిటమాల్ అధిక మొత్తంలో ఉండే ట్యాబ్లెట్లలో డోలో కూడా ఒకటి. విదేశాల్లో పారాసిటమాల్‌ను ఎసిటామైనోఫెన్‌గా వ్యవహరిస్తారు. డోలో ట్యాబ్లెట్లు అనాల్జెసిక్‌గా పనిచేస్తాయి.అంటే శరీరంలోని ఆయా భాగాల్లో వచ్చే నొప్పులను తగ్గించేందుకు సహాయం చేస్తాయి.అలాగే ఈ ట్యాబ్లెట్లు యాంటీ పైరెటిక్‌గా కూడా పనిచేస్తాయి. అంటే జ్వరాన్ని తగ్గిస్తాయన్నమాట. మన దేశంలో ఏ మారుమూల ప్రాంతానికి వెళ్లినా చిన్నపాటి మెడికల్ షాపుల్లోనూ డోలో ట్యాబ్లెట్లు లభిస్తాయి. అందుకనే ప్రజల్లో ఇవి బాగా పాపులర్ అయ్యాయి. ఇన్ఫెక్షన్లు, ఇతర వ్యాధులు, వాక్సిన్ తీసుకున్నప్పుడు లేదా పలు ఇతర కారణాల వల్ల వచ్చే జ్వరాన్ని తగ్గించేందుకు డోలో ట్యాబ్లెట్లను ఉపయోగిస్తారు. డోలో ట్యాబ్లెట్లను వాడితే తలనొప్పి, ఒళ్లు నొప్పులు, కండరాల నొప్పులు, దంతాల నొప్పి, చెవి నొప్పి, మహిళలకు వచ్చే రుతుక్రమ నొప్పి వంటి నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది.గరిష్ట డోసు ఎంతంటే..డోలో ట్యాబ్లెట్లను 12 ఏళ్లకు పైబడిన వారికి డాక్టర్లు సూచిస్తారు. డోలో ఒక ట్యాబ్లెట్ డోసు 650 మిల్లీగ్రాములు. రోజుకు 4 ట్యాబ్లెట్లను గరిష్టంగా తీసుకోవచ్చని డాక్టర్లు సూచిస్తారు. ఇది

# పుణ్యక్షేత్రాలలో మరింత మౌలిక సదుపాయాలను కల్పిస్తాం....

**సోమేశ్వర స్వామి ఆలయ గాలి గోపురానికి పూజ కార్యక్రమాలు చేసిన ఎమ్మెల్యే అంజిబాబు....**



**భీమవరం :** పుణ్యక్షేత్రాల దర్శనాలకు వచ్చే భక్తులకు ఎటువంటి లోటుపాట్లు లేకుండా మరింత మౌలిక సదుపాయాలను కల్పిస్తామని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు(అంజిబాబు) అన్నారు. శనివారం పంచారామక్షేత్రంలో ఒకటైన భీమవరం శ్రీసోమేశ్వర జనార్ధన స్వామి దేవస్థానం గాలి గోపురానికి రంగులు వేసే నిమిత్తం పూజ కార్యక్రమాలను ఎమ్మెల్యే అంజిబాబు నిర్వహించారు. ఆలయ అర్చకులు కందుకూరి సోంబాబు, చేరుకూరి రామ కృష్ణ లు పూజా కార్యక్ర మాలను చేపట్టారు. ఎమ్మెల్యే అంజిబాబు పూజ రాటా వేసి పనులను ప్రారంభించి మాట్లాడారు. సుమారు రూ 8 లక్షలతో ఒక భక్తుని సహకారంతో గాలి గోపురానికి రంగులు వేయడం జరుగుతుందన్నారు. ఆలయ ఈవో రామకృష్ణంరాజు, నల్లం చిట్టిబాబు, కొప్పినిడి శ్రీనివాస్, బ్యాంక్ బాబీ, రెడ్డి సత్తిబాబు, వేలూరి సుబ్రహ్మణ్యం ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం





**గోపాలపురం :** గోపాలపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2001, 2002 సంవత్సరంలో పదవ తరగతి చదివిన విద్యార్థులు గెట్ టుగెదర్ కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. స్థానికంగా ఉన్న ఒక కళ్యాణ మండపంలో ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఆనాడు ఈ విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను ఈ సందర్భంగా సన్మానించి వారి ఆశీస్సులను తీసుకున్నారు. అలాగే తమ వంతు గుర్తుగా పాఠశాల ఆవరణలో విద్యార్థులు కు సైకిల్ షెడ్ నిర్మాణం గావించారు.ఈ సందర్భంగా ఆ విద్యార్థులను పలువురు అభినందిస్తున్నారు

# శ్రీశైలం మల్లన్న సన్నిధిలో మద్దిపాటి



**గోపాలపురం ,** శ్రీశైలం మల్లన్న సన్నిధిలో గోపాలపురం నియోజకవర్గం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట్ రాజ్ మల్లన్న స్వామినేదర్శించుకున్నారు.మల్లన్నకు ప్రత్యేక పూజలు చేయించగా నియోజకవర్గ అభి వృద్ధిలో స్వామివారి ఆశీస్సులు పొందాలని ప్రజలు సుఖశాంతులతో జీవించాలని స్వామివారిని వేడుకున్నాను అన్న మద్దిపాటి, ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు గోపాల పురం ఏఎంసీ చైర్మన్ బ్రహ్మ రాజ్, ద్వారకా తిరుమల మండల అధ్యక్షులు లంక సత్యనారాయణ,పసుమర్తి రతీష్, పోలిన శ్రీను స్వామివారిని దర్శించుకున్నారు.

# ఈ నెల 19,20 తేదీల్లో పిడుగుపాట్ల హెచ్చరిక

**జిల్లాలో 40-50 కిమీ వేగంతో గాలులు, ఉరుములతో వర్షాలు**
**ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: కలెక్టర్ స్వప్నిల్**



**శ్రీకాకుళం, :** ఈ నెల 19, 20 ,21,22,23తేదీల్లో జిల్లా లోఅక్కడక్కడ 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో గాలులు , ఉరుములు, మెరుపుల అవకాశం ఉందని, 21,22,23 తేదీల్లో కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు కూడా కురిసే సూచనలు ఉన్నాయని వాతావరణశాఖ హెచ్చరించిం ది. పిడుగులు పడే ప్రమాదం కూడా ఉండటం తో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని, జిల్లా కలెక్టర్ డా. స్వప్నిల్ దినకర్ పుండ్కర్ సూచించారు.ప్రజలు ప్రాణనష్టం లేకుండా ఉండేందుకు, ప్రభుత్వ శాఖలు ముందస్తుగా చర్యలు చేపట్టాయని తెలిపారు. విపత్తు నిర్వహణ శాఖ ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తూ జాగ్రత్తలపై సూచనలు జారీ చేశారు. విపత్తుల నిర్వహణ శాఖ సూచించిన జాగ్రత్తలు ఇవే:వానల సమయంలో బహిరంగ ప్రదేశాల్లో ఉండరాదు.చెట్ల కింద, విద్యుత్ స్తంభాల దగ్గర నిలవకూడదు.మొబైల్ ఫోన్లు, హెడ్‌ఫోన్లు వాడకూడదు.ఇంట్లో ఉన్న పిల్లలు, వృద్ధులు బయటకు వెళ్లకుండా చూడాలి.పశువులను కప్పుతో కూడిన షెడ్లులో ఉంచాలి.టీవీ, ఫ్రిజ్, మోటార్లు వంటి విద్యుత్ పరికరాల ను స్విచ్ ఆఫ్ చేయాలి.నీటి మోటర్లు నడపరాదు. చేయకూడనివి:గాలివానల వేళ పంట పొలాల్లోకి వెళ్లకూడదు.బైకులు, ఆటోలు నడిపేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలి. ఎలక్ట్రానిక్ పరికరాలను వాడకూడదు.పుకార్లను నమ్మకూడదు. అధికారిక సమాచారాన్ని మాత్రమే అనుసరించాలి. సమగ్రంగా విపత్తును ఎదుర్కొనేందుకు సిద్ధం :విపత్తుల సమయంలో జిల్లా విపత్తు నిర్వహణ కేంద్రం 24 గంటల పాటు పనిచేస్తుందని కలెక్టర్ తెలిపారు."ప్రాణాలే ముఖ్యమైనవని గుర్తుంచుకుని, ప్రజలంతా సూచనలు పాటించి భద్రతగా ఉండాలి" అని కలెక్టర్ స్పష్టం చేశారు.

# "మెగా"సమ్మర్ క్రికెట్ టోర్నమెంట్



**అనంతగిరి:** అల్లూరి జిల్లా, అనంతగిరి మండలం, పినకోట పంచాయితీ కేంద్రంలో పినకోట క్రికెట్ కమిటీ, గ్రామస్తులు సంయుక్తంగా మే19నుండి మెగా సమ్మర్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు నిర్వాహలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ మెగా క్రికెట్ టోర్నమెంట్ కు విజయనగరం, అల్లూరి, అనకాపల్లి జిల్లాలకు చెందిన సుమారు 40పైగా టీమ్ లు పాల్గొంటాయాన్నారు,ఆయా సూదుర ప్రాంతాల నుండి వచ్చిన క్రీడాకారులకు ఎటువంటి ఆసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకున్నట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో పినకోట క్రికెట్ కమిటీ సభ్యులు, టోర్నమెంట్ నిర్వహణ సభ్యులు పాల్గొన్నారు.

# నియోజకవర్గం లో టిడిపి మినీ మహానాడు కు విస్తృతంగా ఏర్పాట్లు పరిశీలించిన యనమల....

**కోటనందూరు:** కాకినాడ జిల్లా తుని నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ మినీ మహానాడుకు విస్తృత ఏర్పాట్లు చేస్తుంది. నియోజకవర్గ తెలుగు దేశం కార్యకర్తలకు మహానాడు, మినీ మహానాడు కొత్తేమీ కాదు.యనమల పసుపు జెండా చేతబట్టి అప్పట్నుంచీ లగాయితూ ఇప్పటి వరకూ ఏయేడాదికి ఆ ఏడాది మినీ మహానాడు జరుపుకుంటూనే ఉన్నారు.అయితే ఈనెల 20 వతేదీన జరిగే మినీ మహానాడు కు ఓ ప్రత్యేకత ఉంది. ఏంటంటా రా..జననేత్రి సారథ్యంలో తొలి మినీ మహానాడు ఇదే కావాడం స్పెషాలిటీ.అందుకే జాతరను తలపించేలా మినీ మహానాడు నిర్వహించాలని నిర్ణయం తీసుకుందీ తుని తెలుగు దేశం పార్టీ..అందుకు అనుగుణంగా తేటగుంట క్యాంప్ కార్యాలయం వద్ద భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. పోలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు ఏర్పాట్లను పరిశీలించి క్షేత్ర



స్థాయి నాయకులకు దిశానిర్దేశం చేశారు .ఈకార్యక్రమంలో సీనియర్ నేతలు యనమల రాజేష్ సుర్ల లోవరాజు చింతంనీడి అబ్బాయి మోతుకూరి,యనమల లక్ష్మణరావు ,మీసాల రాజు,మల్ల గణేష్, గాడి రాజబాబు పెంటకోట భాస్కర సత్యనారాయణ,అంకంరెడ్డి రమేష్,తమరాన సత్యనారాయణ, తమరాన రామకృష్ణ అరిగెల నర్సింహమూర్తి, చిటికెల శ్రీనివాసరావు, మంతెన గంగాధర్ ,గింజాల లోవరాజు పోలిశెట్టి రామలింగేశ్వర రావు, తదితరులు పాల్గొన్నారు.

# మహానాడు జయప్రదం చేయండి.-తోట సీతా రామలక్ష్మి....

**భీమవరం:** భీమవరం నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ మహానాడు సమావేశాన్ని భీమవరం పట్టణంలోని ఆనంద ఫంక్షన్ హాల్ యందు నియోజకవర్గ ఇన్చార్జ్ పోలిట్ బ్యూరో సభ్యురాలు తోట సీతారామలక్ష్మి అధ్యక్షతన నిర్వహించారు. ముందుగా టిడిపి జెండా ఆవిష్కరణ అనంతరం మహానాడు సమావేశాన్ని ప్రారంభించి స్వర్గీయ నందమూరి తారక రామా రావు విగ్రహానికి నివాళి అర్పించిన అనంతరం కాశ్మీర్ పెహల్గాం లో ఉగ్రవాది దాడి మరియు గత రెండు సంవత్సరాల కాలంలో మరణించిన టిడిపి నాయకులకు సంతాపాన్ని ప్రకటిస్తూ మౌనం పాటించారు.ఈసందర్భంగా తోట సీతారామ లక్ష్మీ మాట్లాడుతూ గ్రామల్,వార్డు మండల,పట్టణ కమిటీల సంస్థగత ఎన్నికల ప్రతిపాదనలు జిల్లాపార్టీ నుండి రాష్ట్ర పార్టీకి పంపనున్నామని ఈనెల 24వ తేదీన తణుకులో నిర్వహించే జిల్లా మహానాడు 27,28,29 తేదీలలో కడపలో నిర్వహించే రాష్ట్ర మహానాడు సమావేశాలకు నియోజకవర్గ టిడిపి శ్రేణులు అధిక సంఖ్యలో హాజరు కావాలన్నారు.టిడిపి రాష్ట్ర కార్యదర్శి కోళ్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఎన్డీఏ కుటమీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన



వెంటనే నారా చంద్రబాబు ప్రకటించిన సూపర్ సెక్స్ పథకాల అమలు ప్రారంభమైందని ఎన్నికల హామీ లలో భాగంగా పెన్షన్ రూ 4 వెలు అందిస్తున్నామని ఉచిత గ్యాస్ సిలిండర్ లబ్ది దారుల కు బ్యాంకుల్లో నగదు జమ,మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, తల్లికి వందనం ఇతర సూపర్ సిక్స్ పథకాలను ప్రారంభిస్తున్నామన్నారు. ఈకార్యక్రమంలో టిడిపి రాష్ట్ర అంగన్వాడీ డ్వాక్రా సంఘాల ప్రధాని కార్యదర్శి మెరగని నారాయణమ్మ టిడిపి రాష్ట్ర కార్యదర్శి వెంద్ర శ్రీనివాస్ ఏఎంసీ మాజీ చైర్మన్ ఇందు



కూరి రామలింగరాజు భీమవరం పట్టణ టిడిపి అధ్యక్ష కార్యదర్శులు ఇందుకూరి సుబ్రహ్మణ్యరాజు గుడూరి సుబ్బారావు వీరవాసరం భీమవరం మండలాల అధ్యక్ష కార్యదర్శులు కొల్లేపర శ్రీనివాస్ వీరవల్లి శ్రీనివాస్ రేవు వెంకన్న కౌరు పృథ్వీశంకర్ బీసీ కార్పొరేషన్ డైరెక్టర్లు ఉప్పులూరి చంద్రశేఖర్ పామర్తి వెంకట రామయ్య నాగిడి తాతాజీ మాదాసు కనకదుర్గ సయ్యద్ నసీమ బేగం ఎండి షబీనా గంధం రాధ ఎద్దు ఏసుపాదం మరియు జిల్లారాష్ట్ర నియోజవర్గ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జనం కోసం జన విజ్ఞాన వేదిక

**మర్రిపాడు మహాసభలో జేవీవీ వక్తలు వక్తలు**
**నూతన కార్యవర్గం ఎంపిక**

**మర్రిపాడు/నెల్లూరు బ్యూరో:** జనం కోసం జన విజ్ఞాన వేదిక పనిచేస్తుందని జేవీవీ వక్తలు అభిప్రాయం వ్యక్తం చేశారు. మండల కేంద్రమైన మర్రిపాడు యుటిఎఫ్ కార్యాలయంలో ఆదివారం మండలం మహాసభకు హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో ప్రతి ఒక్కరూ అవగాహనను పెంచుకొని ఉండి తీరాలన్నారు. ప్రస్తుతం ప్లాస్టిక్ నిషేధం ఎంతో అవసరంతో కూడుకున్న పని అని అన్నారు. అనంతరం ఆ ప్లాస్టిక్ వల్ల వచ్చే అనర్థాలు గురించి వివరించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్లాస్టిక్ నిషేధాన్ని విధించినప్పటికీ విచ్చలవిడిగా వాడుతున్నారే తప్ప వాటి వల్ల వచ్చే అనర్థాలను మారుస్తున్నారన్నారు. అందువలన ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ నిషేధం పై దృష్టి సారించాల్సిన అవసరం ఎంతై



నా ఉందన్నారు. అనంతరం ఆ నిషేధంపై పలు సూచనలు సలహాలు ఇచ్చారు.నూతన కమిటీ ఎన్నిక: ఈ మహాసభలో మండల నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. మండల గౌరవాధ్యక్షులుగా డాక్టర్ గోపీనాథ్, ఆరికట్ల పుల్లయ్యను, అధ్యక్షులుగా ఎం వి సుబ్బారెడ్డి, ఉపాధ్యక్షులుగా కన్నెమరకల శ్రీనివాసులు, కె. వేణుగోపాల్, ప్రధాన కార్యదర్శిగా షేక్ రసూల్ బాబు లతోపాటు మరో పదిమంది సభ్యులను నియమించడం జరిగింది. అనంతరం వైద్యాధికారి గోపీనాథ్ ను శాలువాతో



సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు కే శ్రీనివాసులు, జిల్లా ప్రధాన కార్యదర్శి చక్రపాణి, జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాసులు,కొక్కంటి పోలయ్య, ఆంధ్రప్రదేశ్ జిల్లా రైతు సంఘం నాయకులు మూలివెంగయ్య, ఐద్వా నాయకురాలు మూలి ప్రమీల, మాజీ మండల వైసీపీ కన్వీనర్ గంగవరపు శ్రీనివాసులు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# చాట్రాయి లో ఉత్సాహంగా తిరంగా యాత్ర

**సరిహద్దుల్లో పోరాడుతున్న సైనికులకు మద్దతుగా నినదించిన చాట్రాయి**
**సైనికా సలాం అంటూ సాగిన తిరంగ యాత్ర**
**భిన్నత్వంలో ఏకత్వానికి తిరంగా ర్యాలీ ఒక చిహ్నం**
**రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి**

**చాట్రాయి:-** దేశ సరిహద్దులో త్రివిధ దళాల సైనికులు చేస్తున్న పోరాటం,త్యాగాల వల్లే భారత భూభాగంలో మనందరం ఆనందంగా జీవిస్తున్నామని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. ఆపరేషన్ సిందూరుకు మద్దతుగా ఆదివారం సాయంత్రం నిర్వహించిన తిరంగా ర్యాలీలో మంత్రి కొలుసు పార్థసారథి పాల్గొన్నారు. ప్రధాన మంత్రి నరేంద్రమోడీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన పిలుపు మేరకు నూజివీడు నియోజక వర్గంలోని చాట్రాయి ఎన్టీఆర్ సెంటర్ వికాస్ స్కూల్ దగ్గర నుంచి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వరకు సుమారు మూడు కిలోమీటర్ల మేర నిర్వహించిన తిరంగ యాత్రలో వర్షాన్ని సైతం లెక్క చేయకుండా భారీగా ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పహల్గాం ఉగ్రమూకల దాడిలో అసువులు బాసిన భారత పౌరులకు, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన అమరవీరుడు మురళీ నాయక్ ఆత్మకు శాంతి చేకూరాలని మంత్రి ప్రార్థించారు.ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ పెహల్గామ్ ఉగ్రదాడికి వ్యతిరేకంగా, ఉగ్రవాదులను అణచడానికి, భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సింధూర్ విజయోత్సవం సందర్భంగా త్రివిధ దళాల సైనికులకు సంఘీభావంగా తిరంగా యాత్ర నిర్వహిస్తున్నామన్నారు. పాకిస్థాన్ ఉగ్రమూకల పీచమణచడానికి సరిహద్దుల్లో పోరాటం సాగిస్తున్న సైనికులకు తామంతా వెన్నంటి ఉంటామని రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి స్పష్టం చేసారు. ఎంతో ధైర్యంతో భారతదేశం ముందడుగు వేసి భారతీయత చాటి ప్రజలే భారతీయత - ప్రజలే దేశమని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెలుగెత్తి చాటాయన్నారు. భిన్నత్వంలో ఏకత్వానికి తిరంగా ర్యాలీ ఒక చిహ్నమని, భారతీయతకు ఇదొక నిదర్శన మన్నారు. మన స్త్రీల నుదుటి సింధూరాన్ని చెరిపివేస్తే ఆ దుష్టముష్కరులపై ఏ రకమైన ప్రతీకారం తీర్చుకుంటామో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చేసి చూపించారన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ ధీరత్వాన్ని మంత్రి పార్థసారథి కొనియాడారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆపరేషన్ సింధూర్ ఉగ్రస్థావరాలపై దాడి జరిపి భారతదేశ ప్రతిష్టను నిలబెట్టారు న్నారు. తీవ్రవాదులు భారత్ పై దండెత్తితే ఆపరేషన్ సింధూర్ ద్వారా సమాధానం చెప్పిన ప్రధాన మోదీకి, ఆయనకు సహకరించిన జవాన్ లకు సెల్యూట్ అని చెప్పారు. నేడు మనం చేస్తున్న ప్రతి కార్యక్రమం సరిహద్దుల్లో ఉండి పోరాడుతున్న సైనికుల ఆత్మస్థైర్యానికి, ధైర్యానికి అండగా నిలవాలని ఆకాంక్షించారు. దేశ సరిహద్దుల్లో పోరాడుతున్న సైనికులు తామంతా వెన్నంటే ఉంటామని స్పష్టం చేశారు. ఏపీకి చెందిన పింగళి వెంకయ్య రూపొందించిన మువ్వన్నెల జెండా నీడలో.ముందుకు వెళ్తూ భారతమాత ఆశీస్సులతో సైనికులతో కలిసి నడవడానికి సిద్ధంగా ఉన్నామన్నారు.జాతీయ జెండాను చూడగానే ప్రతి ఒక్కరిలో దేశభక్తి, ఉద్వేగం ఉప్పొంగుతాయని అందుకే మువ్వన్నెల జెండాను పట్టుకొని తిరంగా ర్యాలీ ద్వారా తామంతా భారతీయులమనే నినాదాన్ని ప్రతిధ్వనించేలా నినదించాలని పిలుపునిచ్చారు. 2014 అనంతరం భారత సైనికుల మీద దాడులు చేసినట్లయితే ఊరుకునే పరిస్థితి లేదని సర్జికల్ స్ట్రిక్, ఆపరేషన్ సింధూర్, త్రివిధ దళాల రూపంలో పొరుగు దేశానికి ప్రధానిమోదీ గట్టి సంకేతాన్ని, సందేశాన్నిచ్చారని తెలిపారు. పెహల్గాంలో అమాయకులైన పౌరులని భార్యా పిల్లల ముందే ఉగ్రవాదులు హతమార్చారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తిరంగా ర్యాలీకి తమ సంఘీభావం తెలిపేందుకు వచ్చిన ప్రజలకు పేరుపేరున మంత్రి ధన్యవాదాలు తెలిపారు.ఈ తిరంగ యాత్రలో తహసిల్దార్ ఈశ్వర్ ఎంపిడిఓ విజయలక్ష్మి, ఎంఈఓ బ్రహ్మచారి,ఏపిఎం వెంకటేశ్వరరావు,మందపాటి మంద పాటి బస్వా రెడ్డి,మోరంపూడి శ్రీనివాసరావు మందలపు జగదీష్, బొట్టు లక్ష్మణరావు, బిజెపి నాయకులు రాజ ,అధిక సంఖ్యలో

# ప్రశాంతంగా ఎర్రన్న విద్యాసంకల్పం మోక్ పరీక్ష

**శ్రీకాకుళం యువతకు ఎప్పుడు అండగా ఉంటాము కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు.**

**శ్రీకాకుళం :** కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ఆధ్వర్యంలో ఈ రోజు స్థానిక కాకినాడ ఆదిత్య డిగ్రీ కళాశాల మరియు చైతన్య జూనియర్ సహకార కళాశాలలో, ఎర్రన్న విద్యాసంకల్పం కార్యక్రమంలో భాగంగా డి ఎస్ సి అభ్యర్థులకు కంప్యూటర్ ఆధారిత మోక్ టెస్ట్ మరియు కానిస్టేబుల్ అభ్యర్థులకు పరీక్ష నిర్వహించారు. 200 కు మంది పైగా అభ్యర్థులు ముఖ్యంగా మహిళలు ఈ పరీక్ష ను సద్వినియోగం చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి స్థానిక శాసనసభ్యులు గొండు శంకర్ హాజరయ్యి అభ్యర్థిలను కలిసి ఈ మోక్ పరీక్షల ద్వారా తప్పులు సరిదిద్దుకొని ప్రధాన పోటీ పరీక్షలో మరింతగా రాణించాలని కోరారు. ప్రభుత్వ ఉద్యోగాలు సంపాదించి ఉన్నత స్థాయిలోకి వెళ్లాలన్న శ్రీకాకుళం యువత ఆశలకు అనుగుణంగా కృషి చేస్తున్న కేంద్రం మంత్రికి అభ్యర్థుల కృతజ్ఞతలు తెలియజేశారు



న్యూస్-9
సామాజిక అవసరం....సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# ఈ తరహా ఆండ్రాయిడ్ యాప్స్ తో జాగ్రత్త..

## ఫోన్ స్లో అవుతుంది, వ్యక్తిగత డేటాకూ ప్రమాదమే!

ఏదో ఒక కొత్త తరహా యాప్ వస్తుంటుంది. మనం ఇన్ స్టాల్ చేస్తూ వెళుతుంటాం. దీనివల్ల చాలా సమస్యలు ఎదురవుతాయి. ఫోన్ పనితీరు దెబ్బతినడంతోపాటు మన వ్యక్తిగత అంశాలూ ప్రమాదంలో పడతాయి. మన బ్యాంకు ఖాతాలు, క్రెడిట్ కార్డుల వివరాలు వంటివీ పరుల పాలయ్యే అవకాశం ఉంటుంది. అందువల్ల కొన్ని రకాల యాప్ లకు దూరంగా ఉండడమే ఉత్తమం. గూగుల్ ప్లేస్టోర్ లో రోజూ కొన్ని వేల సంఖ్యలో కొత్త యాప్ లు పుట్టుకొస్తున్నాయి. అందువల్ల అన్నింటినీ గూగుల్ సంస్థ ట్రాక్ చేయలేదు. ఒక వేళ వినియోగించాల్సి వచ్చినా.. కాస్త పేరున్న, రక్షణపరంగా ఉత్తమమైనవిగా రేటింగ్ ఉన్న వాటిని ఇన్ స్టాల్ చేసుకోవడం బెటర్. మరి ఎలాంటి యాప్ లతో ప్రమాదం, ఎలాంటి వాటికి దూరంగా ఉండాలో చూద్దాం... వాతావరణ (వెదర్) వివరాల యాప్స్ తో ప్రమాదం ఉష్ణోగ్రతలు, వర్షం పడే అవకాశాలు, గాలిలో తేమ వంటి వివరాలు కచ్చితంగా అందిస్తామంటూ చాలా రకాల యాప్స్ అందుబాటులో ఉన్నాయి. వాటిల్లో కొన్ని ప్రఖ్యాత యాప్ లు మినహా మిగతావన్నీ ఫోన్ పనితీరును దెబ్బతీసేవేనని, వాటితో భద్రతకూ ముప్పు ఉంటుందని టెక్నాలజీ నిపుణులు హెచ్చరిస్తున్నారు. చాలా రకాల యాప్స్ లో అంతర్గతంగా ట్రోజాన్లు అనే వైరస్ లు ఉంటున్నాయి. మనం యాప్ ను ఇన్ స్టాల్ చేసేటప్పుడే లొకేషన్, మెస్సెజెస్, కాల్ లాగ్ డేటా వంటి చాలా రకాల పర్మిషన్లు అడుగుతుంటాయి. మనం పర్మిషన్ ఇచ్చేయడం తో అవి డేటాను సేకరిస్తూ, హ్యాకర్లకు చేరవేస్తుంటాయి. అందువల్ల మనకు అంతగా వాతావరణ వివరాలు తెలుసుకోవాలనుకుంటే నేరుగా ఫోన్ లోని ఏదైనా ఇంటర్నెట్ బ్రౌజర్ లో సులువుగా తెలుసుకునే అవకాశం ఉంది. సోషల్ మీడియా యాప్స్ తో ఫోన్ స్లో ఇప్పుడంతా ఫేస్ బుక్, వాట్సాప్, ఇన్ స్టాగ్రామ్, ట్వీటర్ వంటి ఎన్నో సోషల్ మీడియా అకౌంట్లను వినియోగిస్తున్నారు. ఇందుకోసం ఫోన్లో వాటన్నింటి యాప్స్ ను ఇన్ స్టాల్ చేస్తూ ఉంటాం. అయితే ప్రముఖ సోషల్ మీడియా యాప్స్ తో భద్రతా పరమైన ప్రమాదం పెద్దగా లేకపోయినా వాటి వల్ల ఇతర సమస్యలు ఎన్నో ఉన్నాయి. ముఖ్యంగా ఫేస్ బుక్ వంటి యాప్స్ చాలా ఎక్కువ మెమరీని వినియోగించుకుంటూ, ఎక్కువ మొత్తంలో బ్యాటరీని వినియోగించుకుంటూ ఉంటాయి. సోషల్ మీడియా యాప్స్ నిరంతరం బ్యాక్ గ్రౌండ్ లో రన్ అవుతూ.. ఇంటర్నెట్ కు కనెక్ట్ అవుతూ.. డేటా సింక్రనైజేషన్ కు ప్రయత్నిస్తాయి. దీనివల్ల ఫోన్ బాగా స్లో అవుతుంది. తక్కువ ప్రాసెసర్, ర్యామ్ సామర్థ్యమున్న ఫోన్లు అయితే వీటి వల్ల తరచూ ల్యాగ్ అవుతూ ఉంటాయి కూడా. మన వినియోగించేవి మినహా అవసరం లేని సోషల్ మీడియా యాప్స్ ను వెంటనే ఫోన్ లోంచి తొలగించడం చాలా బెటర్. ముఖ్యంగా ఫేస్ బుక్ యాప్ చాలా ఎక్కువగా డేటాను కూడా వినియోగించుకుంటుంది. దాని బదులుగా నేరుగా క్రోమ్ వంటి ఇంటర్నెట్ బ్రౌజర్ ను ఇన్ స్టాల్ చేసుకుని దానిలో ఫేస్ బుక్ ను వినియోగించడం బెటర్. దీనివల్ల డేటా తక్కువగా వినియోగం అవడంతోపాటు ఫోన్ కూడా చాలా వేగంగా పనిచేస్తుంది. ఫోన్ ఆప్టిమైజర్ యాప్ లు దండగస్మార్ట్ ఫోన్ లో



జంక్ ఫైల్స్ ను, అనవసరపు డేటాను, బ్యాక్ గ్రౌండ్ ప్రాసెస్ లను తొలగించి.. ఫోన్ లో మెమరీని ఫ్రీ చేస్తామని, వేగంగా పనిచేసేలా చేస్తామని పేర్కొంటూ ఎన్నో రకాల యాప్ లు అందుబాటులో ఉన్నాయి. కానీ వాస్తవంగా చెప్పాలంటే అలాంటి యాప్ ల వల్ల ఎలాంటి ఉపయోగ మూ లేదు. పైగా ఫోన్ స్లో అవడంతో పాటు మన వ్యక్తిగత డేటా చోరీకి గురయ్యే ప్రమాదం ఎక్కువ. అంతేగాకుండా వాటి వల్ల అనవసరపు యాడ్స్ ను భరించాల్సి ఉంటుంది. ప్రస్తుతం అందుబాటులో ఉన్న చాలా ఆండ్రాయిడ్ ఫోన్లలో కస్టమ్ ఆపరేటింగ్ సిస్టం వస్తోంది. అంటే ఫోన్ తయారీదారులే ఫోన్ కు తగినట్లుగా ఆ ఫోన్ మెరుగ్గా పని చేసేలా ఆండ్రాయిడ్ లో మార్పులు చేసి అందజేస్తు న్నారు. అలాంటివాటిలోనే ఇన్ బిల్ట్ గా డేటా క్లీనింగ్, బ్యాక్ గ్రౌండ్ ప్రాసెస్ లను క్లోజ్ చేయడం వంటి ఆప్షన్లు ఉంటున్నాయి. గూగుల్ ప్లే స్టోర్ లో అత్యధిక రేటింగ్ ఉన్న క్లీన్ మాస్టర్, డీయూ బ్యాటరీ డాక్టర్ సహా అన్ని రకాల ఆప్టిమైజర్ యాప్ లు కూడా ఫోన్ పనితీరు మందగించేలా చేస్తాయని ఇప్పటికే టెక్నాలజీ నిపుణులు నిర్ధారించారు. ఆప్టిమైజర్ యాప్ లు వినియోగించడానికి బదులుగా.. కొద్ది రోజులకోసారి ఫోన్ లోని డేటాను బ్యాకప్ తీసుకుని, ఫోన్ ను ఫ్యాక్టరీ రీసెట్ చేయడం మేలు. దానివల్ల ఫోన్ చాలా వేగంగా పనిచేస్తుంది. స్మార్ట్ ఫోన్ లో ఇన్ బిల్ట్ గా వచ్చే బ్రౌజర్లతో సమస్యలు మనం స్మార్ట్ ఫోన్లు కొనుగోలు చేసినప్పుడు ఇన్ బిల్ట్ గా ఇంటర్నెట్ బ్రౌజర్లు వస్తుంటాయి. అవి చాలా వరకు పాపులర్ కాకపోవడంతోపాటు చాలా స్లోగా పనిచేస్తుంటాయి. ఫోన్ లో ఏదైనా ఇంటర్నెట్ లింక్ ను క్లిక్ చేయగానే దాదాపుగా ఇన్ బిల్ట్ గా వచ్చిన బ్రౌజర్ లో ఓపెన్ అయ్యేలా సెట్టింగ్ ఉంటుంది. అయితే ఏ బ్రౌజర్ తో ఓపెన్ చేయాలనే ఆప్షన్ కూడా వస్తుంటుంది. అందువల్ల సెట్టింగ్స్ లో డీఫాల్ట్ ఇంటర్నెట్ బ్రౌజర్ ను మార్చుకుంటే బెటర్. ఇన్ బిల్ట్ గా వచ్చే బ్రౌజర్లు పాత వెర్షన్లకు సంబంధించినవి అయి ఉంటాయి. వాటిల్లో సెక్యూరిటీ లోపాలు ఉండే అవకాశాలు ఎక్కువ. అందువల్ల మన డేటా హ్యాకర్లు, మాల్ వేర్ల బారిన పడే ప్రమాదం ఉంటుంది. పేరులేని సంస్థల యాంటీ వైరస్ లతో ప్రమాదం మన స్మార్ట్ ఫోన్ ను వైరస్ లు, ట్రోజాన్లు, మాల్ వేర్ల నుంచి రక్షించుకునేందుకు యాంటీ వైరస్ యాప్ లను ఇన్ స్టాల్ చేస్తూ ఉంటాం. గూగుల్ ప్లే స్టోర్ లో కొన్ని వందల రకాల యాంటీ వైరస్ యాప్ లు అందుబాటులో ఉన్నాయి. వాటిల్లో చాలా వరకు ఊరూ పేరులేని సంస్థలకు చెందిన యాప్ లే. ఆకర్షణీయమైన లోగోలు, పేర్లతో ఉండే ఈ యాంటీ వైరస్ యాప్ లతో ప్రమాదం చాలా ఎక్కువ. అలాంటి వాటిల్లో ట్రోజాన్లు ఉంటాయి. అవి మన ఫోన్ లోని సమాచారాన్ని, వ్యక్తిగత డేటాను తస్కరిస్తాయి. కొందరు హ్యాకర్లు ఆకర్షణీయమైన పేర్లతో, లోగోలతో యాంటీ వైరస్ సాఫ్ట్ వేర్లను తయారు చేసి గూగుల్ ప్లేస్టోర్ లో పెడుతున్నారు. వాటిని డౌన్లోడ్ చేసుకున్నారో అంతే సంగతి. కాస్పర్ స్కీ, అవైరా, ఏవీజీ, అవాస్ట్, మెకఫీ వంటి ఏదైనా ప్రముఖ సంస్థకు చెందిన యాంటీ వైరస్ ను మాత్రమే వినియోగించడం బెటర్. ఇటీవల గూగుల్ సంస్థ ప్లేప్రొటెక్ట్ పేరుతో యాంటీ వైరస్, ట్రోజాన్ స్కానర్ ను తీసుకువచ్చింది. ఏదైనా యాప్ ను డౌన్ లోడ్ చేసుకునే ముందు ప్లే ప్రొటెక్ట్ అప్రూవ్ ఉందా లేదా చూడాలి. అదనపు సౌకర్యాలున్న ఇంటర్నెట్ బ్రౌజర్లతో జాగ్రత్త కేవలం ఇంటర్నెట్ ను బ్రౌజ్ చేయడంతోపాటు వీడియోలు, ఆడియో ను నేరుగా స్ట్రీమ్ చేయడం వంటి అదనపు సౌకర్యాలున్న ఇంటర్నెట్ బ్రౌజర్లతో చాలా సమస్యలు తలెత్తుతాయి. ఇలాంటి యాప్ లకు మన ఫోన్ కు సంబంధించిన చాలా పర్మిషన్లు ఇవ్వాల్సి ఉంటుంది. దానివల్ల ఈ యాప్ ల ద్వారా కీలకమైన వ్యక్తిగత డేటా, కాల్ డేటా, ఎస్సెమ్మెస్ లు వంటి సమాచారం చోరీకి గురయ్యే అవకాశం ఎక్కువ. దీనితోపాటు ఇలాంటి యాప్ లలో విపరీతంగా యాడ్స్ వస్తుంటాయి. దాని వల్ల మన డేటా వేస్ట్ కావడమే కాకుండా.. ఫోన్ చాలా స్లో అవుతూ ఉంటుంది. అటు ఇంటర్నెట్ బ్రౌజ్ చేయడానికి, ఇటు స్ట్రీమింగ్ కు ఉపయోగపడే యాప్ లను వినియోగించకపోవడం చాలా బెటర్. దానికి బదులుగా విడిగా స్ట్రీమింగ్ కు వినియోగించే.. మంచి సంస్థల యాప్ లను ఉపయోగించాలి. ర్యామ్ ఇంప్రూవ్ మెంట్ యాప్స్ తో లాభం సున్నా.. మీ ఫోన్ లో ర్యామ్ ను పెంచుతామంటూ కొన్ని రకాల యాప్స్ గూగుల్ ప్లేస్టోర్ లో అందుబాటులో ఉన్నాయి. వేరే ఇతర యాప్ లను ఉపయోగించినప్పుడు, వెబ్సైట్లు బ్రౌజ్ చేస్తున్నప్పుడు ఇలాంటి యాప్ లకు సంబంధించిన ప్రకటనలు కనిపిస్తూ.. ఇన్ స్టాల్ చేసుకునేలా ఊరిస్తుంటాయి. వాస్తవానికి ఇలాంటి యాప్ లు కేవలం ఆప్టిమైజర్లు మాత్రమే. అవి ఫోన్ లో క్యాచీని, ఇతర తాత్కాలిక ఫైళ్లను క్లీన్ చేస్తాయంతే. అంతేతప్ప వాటితో ఫోన్ లో ర్యామ్ పెరగడం వంటివేవీ ఉండవు. అసలు ఫోన్ లో ఇచ్చిన ర్యామ్ కు మించి సామర్థ్యాన్ని పొందడం ఎట్టి పరిస్థితుల్లోనూ సాధ్యం కాదు. ఇలాంటి యాప్స్ కేవలం యాడ్స్ (ప్రకటనల) ద్వారా డబ్బు సంపాదించుకోవడానికి, మన ఫోన్ లోని డేటాను తస్కరించడానికి మాత్రమే తయారు చేస్తుంటారు. లై డిటెక్టర్లు పనిచేయవు.. అవి జస్ట్ ఫర్ ఫన్ మన వాయిస్ ను బట్టి మనం నిజం చెబుతున్నామో, అబద్ధం చెబుతున్నామో చెప్పగలమంటూ గూగుల్ ప్లేస్టోర్ లో కొన్ని రకాల యాప్స్ ఉన్నాయి. అవేవీ వాస్తవానికి లై డిటెక్టర్ గా పని చేయలేవు. కేవలం సరదా కోసం రూపొందించేవి మాత్రమే. ఇది తెలిసి కూడా కొందరు సరదాగా అలాంటి యాప్స్ ఇన్ స్టాల్ చేస్తుంటారు. వీటివల్ల సరదా ఏమోగానీ మన ఫోన్ పనితీరు దెబ్బతింటుంది. సాధారణం గా ఇలాంటి ఫన్నీ యాప్స్ కు మన ఫోన్ లోని కాంటాక్టులు, ఎస్సెమ్మెస్ లు, లొకేషన్ వంటి వ్యక్తిగత వివరాల పర్మిషన్లు ఇవ్వాల్సిన అవసరం ఉండదు. అయినా ఇలాంటి ఏదైనా యాప్ ఇన్ స్టాల్ చేస్తున్నప్పుడు అలాంటి పర్మిషన్లు అడిగితే.. దానిని ఇన్ స్టాల్ చేయకుండా ఉండటమే బెటర్. లేకుంటే మన వ్యక్తిగత సమాచారం ఇతరుల పాలవుతుంది.

# పాము - ముంగిస శత్రుత్వం నిజమేనా, పాము కాటేసినా ముంగిస చనిపోదా?

పాములు, ముంగిసల గొడవ గురించి ఎప్పుడూ చర్చ జరుగుతూనే ఉంటుంది. ఇవి రెండూ భారత్‌లో తరచూ కనిపించే జీవులే. అయితే, ఈ రెండింటి పోరాటంపై ప్రజలకు విపరీతమైన ఆసక్తి కూడా. పాము, ముంగిసల మధ్య జరిగే పోరాటాన్ని భారత ఉపఖండంలోని అనేక పురాతన గాథలు, ఇతిహాసాలు, ఆధునిక కథల్లోనూ వివరించారు. వీటి మధ్య శత్రుత్వం గురించి మనం చాలా కథలు విన్నాం. అయితే, పాము,ముంగిస గొడవపడితే ముంగిస గెలుస్తుందా? ఒకవేళ ఈ గొడవలో పాము ముంగిసను కాటేస్తే? అయినా, ఆ ముంగిస ఎందుకు చనిపోదు? ముంగిస పిల్లలను పాములు తింటాయని, అందుకే వాటి మధ్య శత్రుత్వమని చెబుతారు. పాములు తమ పిల్లలను చంపేస్తాయని ముంగిసలు భయపడతాయి. అందుకే, పామును చూడగానే ఆడ ముంగిస దాడి చేస్తుంది. అయితే, పరిమాణం పెద్దగా ఉండే ముంగిసల వంటి వాటిని కొండచిలువలు మాత్రమే మింగగలవని నిపుణులు చెబుతున్నారు. ఇతర పాములు బల్లులు, కప్పలు, ఎలుకల వంటి వాటిని తింటాయి. ముంగిసకు ఇతర పాముల నుంచి ఎక్కువగా ప్రమాదం ఉండదు. కానీ, పాములకు ముంగిస నుంచి ప్రమాదం ఉంటుంది. ముంగిసల ప్రవర్తనపై డాక్టర్ రష్మీ శర్మ 'స్టడీ ఆఫ్ బిహేవియర్ ఆఫ్ ఇండియన్ మంగూస్' అనే పరిశోధనా పత్రం రాశారు. అందులో "ముంగిసలు ప్రధానంగా పగటిపూట చురుగ్గా ఉంటాయి. అవి విషపూరిత పాములతో పోరాడి, వాటిని చంపుతుంటాయి. చురుకుదనమే ముంగిసలకు గొప్ప బలం" అని రష్మీ శర్మ అందులో రాశారు "ముంగిసలుఎక్కువగా గుంపులుగా ఉంటాయి. ప్రతీ గుంపులో 6 నుంచి 40 వరకు ముంగిసలు ఉంటాయి. ఈ గుంపులో ఏ ముంగి స బలంగా ఉంటే (ఆడదైనా, మగదైనా) అది ఆ గుంపు లీడర్‌గా ఉంటుంది. గుంపులోని ప్రతి ముంగిసకు ఒక నిర్దిష్టమైన పని ఉంటుంది"



అని పరిశోధనా పత్రంలో పేర్కొన్నారు. "కొన్ని ముంగిసలకు వాటిచుట్టూ పొంచివున్న ముప్పులను పర్యవేక్షించే బాధ్యత అప్పగిస్తాయి. సమయాన్ని బట్టి వాటి పని కూడా మారుతుంటుంది. ముంగిసలకు చాలా పదునైన ముక్కుతోపాటు చెవులు, కళ్లు చురుగ్గా ఉంటాయి" అని రష్మీ శర్మ తన పరిశోధన పత్రంలో వివరించారు. ముంగిసను పాము కాటేస్తే? విషపూరితమైన పాములు, కోబ్రాలను కూడా ఎదుర్కొని ముంగిసలు ఎలా పోరాడగలుగుతాయి? కొన్నిరకాల ముంగిసలు అత్యంత విషపూరితమైన, ప్రమాదకరమైన పాముల నుంచి తమను తాము రక్షించుకోగలవు. పాము విషంలో సాధారణంగా వేగంగా ప్రభావం చూపే ఆల్ఫా-న్యూరోటాక్సిన్ ఉంటుంది. విషం శరీరంలోకి వెళ్లాక నాడీ వ్యవస్థ నుంచి వచ్చే సందేశాలను ఆల్ఫా-న్యూరోటాక్సిన్ బ్లాక్ చేస్తుంది. ఇది పక్షవాతానికి, చివరికి మరణానికి దారితీస్తుంది. కానీ, ముంగిస శరీరానికి పాము విషంతో పోరాడే అద్భుత సామర్థ్యం ఉంది. వాటి శరీరంలోని ఎసిటైల్‌కోలిన్ రిసెప్టార్ (గ్రాహకం )లో జరిగే మార్పులు, వాటి కండరాలకు సందేశాలు చేరేలా చేస్తాయి. కాబట్టి, పాము కాటేసినా ముంగిస తన ప్రాణాలను కాపాడుకోగలదు. దీనర్థం, పాము కాటు వేసినా ముంగిసకు ఏమీ కాదని కాదు. భారీ విష సర్పం, లేదా అత్యంత విషపూరితమైన పాము ముంగిసను చంపగలదని, భారీ మొత్తంలో విషం ముంగిస శరీరంలోకి వెళ్తే చనిపోయే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. పోరాటంలో అనుభవంలేని ముంగిస కూడా పాముపై గెలవగలదు. కానీ, కోబ్రాతో ముంగిస పోరాటం చాలా భయానకంగా ఉంటుంది. స్టడీ ఆఫ్ బిహేవియర్ ఆఫ్ ఇండియన్ ముంగూస్' పరిశోధనా పత్రం దీని గురించి వివరించింది. "ముంగిస శరీరంలోని ఎసిటైల్‌కోలిన్ గ్రాహకాల కారణంగా పాము విషం దాని శరీరాన్ని ప్రభావితం చేయదు. అయితే, అవి సాధారణంగా కోబ్రా వంటి అత్యంత విషపూరిత పాములతో పోరాడవు. అవి కోబ్రా మాంసాన్ని ఇష్టపడవు." పాములు, ముంగిసల ను సాధారణంగా ఒకదానికొకటి శత్రువులుగా చెబుతారు. అయితే, ముంగిసలు క్షీరదాలు. బ్రిటానికా ప్రకారం.. ముంగిసలు ప్రధానంగా ఆఫ్రికా, దక్షిణాసియా, దక్షిణ ఐరోపాలో కనిపిస్తుంటాయి. ముంగిసలకు ఎక్కువగా నేల బొరియల్లో, చెట్ల తొర్రల్లో నివసిస్తాయి. చిన్నచిన్న క్షీరదాలు, పక్షులు, సరీసృపాలు, జంతువుల గుడ్లు, పండ్లు ముంగిసకు ప్రధాన ఆహారం. ముంగిసలకు పాము తల అంటే ఇష్టం. ముంగిస ఎంత శక్తితో దాడి చేస్తుందంటే, ఆ దెబ్బకు పాము తల ఛిద్రమవుతుంది. ముంగిస చాలా చురుకైన జీవి కావడంతో, దాడి చేయడానికి ధైర్యం చేస్తుంది. ముంగిస దాడి చాలా తీవ్రంగా ఉంటుంది, కొన్నిసార్లు ఒక్క దెబ్బకే పాము చనిపోతుంది. పాముల సంఖ్యను అదుపులో ఉంచడానికి ముంగిసలు సాయపడతాయి. కొంతమంది ముంగిసలను పెంపుడు జంతువులుగా కూడా పెంచుకుంటారు. ప్రపంచవ్యాప్తంగా అనేక రకాల ముంగిసలు ఉన్నాయి. భారతదేశంలో కనిపించే ప్రధాన జాతి 'బూడిద రంగు ముంగిస (ఇండియన్ గ్రే ముంగూస్)'. ఇదికాకుండా చారల ముంగిస ఎక్కువగా కనిపిస్తుంది. ఆఫ్రికాలో పొడవాటి తోక కలిగిన ముంగిస, కంగారూ ముంగిసలు కనిపిస్తాయి.

# చిన్న వయసులోనే విజయం సాధించవచ్చు..!

## ప్రతి వ్యక్తి తెలుసుకోవాల్సిన ముఖ్య విషయాలు..!

మహాభారతంలో మహాత్మా విదురది ఒక గొప్ప పాత్ర. ధర్మం, నీతి, రాజకీయాలలో అత్యున్నత జ్ఞానంతో ఉన్న విదురని ప్రతి ఒక్కరూ గౌరవించారు. వారికి దాసీ పుత్రుడైనా వారి ధర్మం,నీతి,విజ్ఞానంతో గౌరవాన్ని సంపాదించారు. ధృతరాష్ట్రునితో వారు చేసిన సంభాషణను విదుర నీతి అంటారు. ఇందులో ధర్మం, వ్యక్తిగత జీవితం, రాజకీయాల గురించి చాలా ముఖ్యమైన విషయాలు చెప్పబడ్డాయి. ఈ నీతులను పాటించే వారికి జీవితంలోని అనేక విషయాలలో లోతైన అవగాహన కలుగుతుంది. వారు వివిధ రంగాలలో విజయం సాధిస్తారు.

**విజయానికి మార్గం**

మహాత్మా విదుర నీతి ప్రకారం కష్టపడటమే విజయానికి మూలము. క్రమశిక్షణతో కష్టపడే వ్యక్తి ఎప్పటికైనా విజయాన్ని సాధిస్తాడు. ఈ క్రమంలో ప్రతి సవాలునూ ధైర్యంగా ఎదుర్కొనే



సామర్థ్యం కలిగిస్తాయి. కానీ ఆలస్యం లేదా పనులను వాయిదా వేసే అలవాటు వ్యక్తిని విజయానికి దూరం చేస్తుంది. క్రమంగా నిర్లక్ష్యం చేసే స్వభావం వ్యక్తిని నిరుపయోగంగా మార్చేస్తుంది.

**కొత్త విషయాలు**

విదుర నీతి ప్రకారం వ్యక్తి నిరంతరం కొత్త విషయాలు నేర్చుకోవాలని చెప్పబడింది. నిరంతరం నేర్చుకోవడం వ్యక్తికి విజయం సాధించడానికి అవసరమైన పరిజ్ఞానం, నైపుణ్యాలను పెంచుతుంది. ఈ విధంగా విద్య, నైపుణ్యాలు ఉన్న వ్యక్తులు జీవితంలో ప్రతి రంగంలో విజయం పొందుతారు. ఈ అలవాటు ప్రతి ఒక్కరికి ఉండాలి. ఎందుకంటే అది మనలోని అభివృద్ధిని వేగవంతం చేస్తుంది.

**నైపుణ్యాలు**

విదురుడి మాటల ప్రకారం ప్రతి ఒక్కరికీ తమకు తగిన నైపుణ్యాలు తెలుసుకోవాలి. నైపుణ్యాలను సరిగ్గా అర్థం చేసుకోకపోతే మన శక్తిని వృధా చేయడమే కాకుండా దాని వినియోగంలో కూడా విఫలమవుతాం. చిన్న వయసులోనే తన జ్ఞానం, నైపుణ్యాలను గుర్తించేవారు ఎంతో వేగంగా విజయం సాధిస్తారు. ఈ అవగాహన వ్యక్తిని నైపుణ్య పరంగా మెరుగులు దిద్దడానికి దోహదపడుతుంది.

# పానీ పూరీ... ఇంట్లోనే టేస్టీగా చేసుకోవచ్చు...

పానీ పూరీ అంటే ఎగిరి గంతేసేవారు ఎందరో. ముఖ్యంగా చిన్నారులు ఒకసారి రుచిచూస్తే రోజూ పానీ పూరి కావాలని మారాం చేస్తుంటారు. మరి చిన్నారులు అడిగితే పెద్దలు కాదనలేరు. కానీ, వీధి పక్కన కనిపించే బండ్ల వద్ద అపరిశుభ్రతే వారిని వద్దు అనేలా చేస్తుంది. ఇటువంటి పరిస్థితుల్లో చిన్నారుల నుంచి పెద్దల వరకు చక్కని పానీ పూరీ రుచి చూసేందుకు మరో మార్గం ఉంది. ఇంట్లో చేసుకోవడం. శుభ్రతకు శుభ్రత, రుచికి రుచి. మరి ఎలా చేసుకోవాలన్నది తెలుసుకోండి.



**పూరి కోసం కావాల్సినవి**

ఒక కప్పు సుజి (గోధుమ రవ్వ) లేదా ఆటా, మూడు టేబుల్ స్పూన్ల మైదా, పావు టీ స్పూను బేకింగ్ సోడా, అర టీ స్పూను ఉప్పు, బాగా వేయించేందుకు సరిపడా వంట నూనె.


**పానీ కోసం**

అర కప్పు చింతపండు గుజ్జు, రెండు కప్పుల నీరు, రెండు టేబుల్ స్పూన్ల జీలకర్ర పొడి, రెండు టేబుల్ స్పూన్ల జీలకర్ర, అర కప్పు కొత్తిమీర ఆకులు (వద్దనుకుంటే మినహాయించుకోవచ్చు), మూడు పచ్చి మిరపకాయలు, ఒక కప్పు పుదీనా ఆకులు (వద్దనుకుంటే మినహాయించుకోవచ్చు), ఒక టేబుల్ స్పూన్ కాలా నమక్ (ఉప్పులో ఒక రకం) సిద్ధం చేసుకోవాలి.

**స్టఫ్ కోసం (పూరీలో పెట్టేందుకు)**

రెండు బంగాళాదుంపలు, రెండు తరిగిన పచ్చి మిరపకాయలు, పరిమాణాన్ని బట్టి ఒకటి లేదా రెండు తరిగిన ఉల్లిపాయ ముక్కలు, ఒక టీ స్పూను వేయించిన జీలకర్ర పొడి, రుచి కోసం కాస్తంత ఉప్పు, తరిగిన కొత్తిమీర అవసరం.

**పూరీ తయారీ విధానం**



ఒక పాత్ర తీసుకుని అందులో సుజి లేదా ఆటా వేసి, కాస్తంత ఉప్పు వేసి, వేడి నీరు పోసి బాగా కలిపిన తర్వాత 30 నిమిషాల పాటు పక్కన పెట్టాలి. ఆ తర్వాత పిండిని చాలా చిన్న పరిమాణంలో ఉండలుగా చేసుకోవాలి. వీటిని పూరీల్లానే వత్తి, పొయ్యిపై వేడెక్కిన నూనెలో బంగారు వర్ణంలో వేయించుకోవాలి.

**పానీ తయారీ**

మిక్సర్ లో కొత్తి మీర, పుదీనా, పచ్చి మిరప కాయలు వేసి పేస్ట్ లా చేసుకోవాలి. దీనికి నీటిని కలుపుకోవాలి. తర్వాత పానీకి సంబం ధించి ఇతర ముడి పదార్థాలను కూడా కలపా లి. మీ రుచికి అనుగుణంగా కొన్ని ఎక్కువ, తక్కువ వేసుకోవచ్చు.

**పూరీలోకి స్టఫ్ తయారీ**

బంగాళాదుంపలను ఉడకబెట్టి దించేయాలి. వీటిని గుజ్జుగా చేసి పొయ్యిపై పెనం పెట్టి కాస్తంత నూనె వేసి ఈ మిశ్రమంలో తరిగిన పచ్చి మిరపకాయలు, తరిగి ఉంచుకున్న ఉల్లిపాయ ముక్కలు వేయాలి. వేయించిన జీలకర్ర పొడి, ఉప్పు, కొత్తిమీర వేసి గరిటెతో కలియబెడుతూ వేడెక్కిన తర్వాత దించేయాలి. దీంతో స్టఫ్ రెడీ.

# జీవితంలో అనుసరించాల్సిన ముఖ్యమైన విషయాలు..!

## ఈ నాలుగు తప్పులు చేయకండి..!

గరుడ పురాణం అనుసరించడం వల్ల మన జీవన పద్ధతులు మెరుగుపడతాయి. ఇందులో చెప్పబడిన విషయాలు కర్మతో నిమిత్తం పెట్టుకుని ఉంటాయి. కర్మ ఆధారంగా మానవుడు మరణానంతరం ఎలా జీవించాలన్నది ఇందులో వివరిస్తారు. ఈ పురాణం జీవితంలో వచ్చే సమస్యలను ఎలా పరిష్కరించా లో చెప్పడం వల్ల మన జీవన విధానంలో మార్పులు తీసుకురావచ్చు. విష్ణువు నోటి నుండి వచ్చినట్లు చెప్పబడిన గరుడ పురాణంలో జ్ఞానం, నీతి, త్యాగం, తపస్సు, రహస్యాలు, పరలోక జీవితం వంటి అంశాలు పొందుపరచ బడ్డాయి. ఈ పురాణంలో మానవుడు సంతోష కరమైన జీవితం గడపడానికి అనుసరించ వలసిన రహస్యాలు ఉన్నాయి. ఇందులోని విషయాలు జీవితంలో వచ్చే పెద్ద నష్టాలను ఎలా నివారించాలో సూచిస్తాయి. గరుడ పురా ణం ప్రకారం మనం కొన్ని ముఖ్యమైన సమస్య లను ముందుగానే గుర్తించి వాటిని నివారించ వచ్చు. ఈ పురాణంలో నాలుగు ముఖ్యమైన అంశాలను వదలకుండా అనుసరించాలని సూచిస్తారు. వాటినిసగంలో వదిలిపెట్టకూడదట.

**అప్పు తీసుకోవడం**

ఎవరైనా డబ్బు అప్పుగా తీసుకుంటే త్వరగా చెల్లించడంలో ఆలస్యం చేయరాదు. తద్వారా అప్పు తిరిగి చెల్లించడం మాత్రమే కాకుండా స్నేహం లేదా సంబంధాలను కూడా కాపాడుకోవచ్చు. అప్పు సకాలంలో తిరిగి ఇవ్వకపోతే అది సంబంధాలకు తగినంత హాని చేస్తుంది.

**వైద్య చికిత్స**

ఏదైనా వ్యాధి కలిగినపుడు డాక్టర్ సూచించిన విధంగా మందులు పూర్తిగా తీసుకోవాలి.



సగం మానేయడం వలన వ్యాధి మరింత తీవ్రమవుతుంది. ఈ విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం చేయకూడదని గరుడ పురాణం హెచ్చరిస్తుంది.

**మంటలు**

చిన్న మంట కూడా పెద్ద ప్రమాదానికి దారితీస్తుంది. ఒక చిన్న నిప్పు రవ్వ గనక మిగిలిపోతే అది తరువాత పెరిగి అన్నింటినీ బూడిద చేస్తుంది. అందుకే ఎక్కడైనా మంట ఉంటే దానిని పూర్తిగా ఆర్పివేయాలని గరుడ పురాణం చెబుతుంది.

**శత్రుత్వం**

శత్రువుతో ఉన్న విభేదాలను వీలైనంత త్వరగా పరిష్కరించాలి. శత్రుత్వాన్ని త్వరగా ముగించకపోతే భవిష్యత్తులో ఆ శత్రువు మరింత ప్రమాదకరంగా మారవచ్చు. శత్రువు చేసే హానిని ముందుగానే గుర్తించి శాంతియుత మార్గంలో పరిష్కారం కనుగొనడం ఉత్తమం.

గరుడ పురాణం ప్రకారం ఈ నాలుగు విషయాల్లో నిర్లక్ష్యం చేయడం అనేక సమస్యలకు దారితీస్తుంది. అందుకే వాటిని సగంలో వదిలిపెట్టకుండా పూర్తి స్థాయిలో జాగ్రత్తగా అనుసరించాలని సూచించబడింది.

# సేంద్రియ మామిడి మేళా విజయవంతం

**విశాఖపట్నం :**
ఈ నెల 24, 25 తేదీ లలో తిరిగి సేంద్రియ మామిడి పండ్ల మేళా విశాలాక్షి నగర్ బీవీకేకళాశాలలోనేజలగం కుమారస్వామి, జాతీయ నేత, గో ఆదారిత ప్రకృతి ఆధారిత రైతుల సంఘం ఈ నెల 24, 25 తేదీ లలో సేంద్రియ మామిడి పండ్ల మేళా ను మరో సారి విశాఖపట్నం విశాలాక్షి నగర్ లోని బివికె కళాశాల లో నిర్వహించనున్నట్టు గో ఆధారిత ప్రకృతి ఆధారిత రైతుల సంఘం జాతీయ నేత జలగం కుమార్ స్వామిపేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం బివికె కళాశాలలో నిర్వహించిన మామిడి పండ్ల మేళా లో ఆయన మాట్లాడారు.రెండు రోజులుగా నిర్వహించిన మేళా నగరవాసులు సహకారంతో విజయవంతం అయ్యిందని అన్నారు.ఇంత జయప్రదంగా ఆరోగ్యకరమైన మామిడి పండ్ల మేళాకు సహకారం అందించిన వారిందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.విశాఖలో వచ్చే శని, ఆదివారాల్లో కూడా మేళాను ఏర్పాటు చేస్తామని చెప్పారు.అరుదైన మామిడి రకాలు ఈ మేళా లో అందుబాటులో ఉన్నాయని ఇవన్నీ రసాయనాలు లేకుండా సేంద్రియంగా పండించినవని కుమార్ స్వామి చెప్పారు. విశ్రాంత డిప్యూటీ కలెక్టర్ పేరి రామకృష్ణ మాట్లాడుతూ, మన



దేశంలో అనేక రకాల దేశీయ మామిడి కాయలు ఉన్నాయని వాటిని కాపాడుకోవడం మన బాధ్యత అన్నారు. పంచదార కలిశాలు, పండూరి మామిడి, కొత్తపల్లి కొబ్బరి, స్వాగతం, అమృతం, పాపారాజు గోవా, నాగులపల్లి ఇరసాలు, హైదర్ సాయిబు, జహంగీర్, పెద్ద రసాలు, చిన్న రసాలు, బంగినపల్లి, సువర్ణ రేఖ కొబ్బరి అంటు, ముంత మామిడి ,సన్నాకులు, దొండకాయ , ఇమామ్ పసంద్ తదితర రకాలు ఈ మేళాలో అమ్మకానికి అందుబాటులో ఉంటాయని అన్నారు.ఈ మేళా కు వచ్చే వారు గుడ్డ సంచులు, గోగు నార సంచులు తీసుకుని రావాల్సిందిగా కోరుతున్నామన్నారు. సేంద్రియ రైతు రిషికుమార్ మాట్లాడుతూ యువ రైతులు వ్యవసాయ రంగంలోనికి తీసుకు రావాలని కోరారు. దేశంలోని మామిడి రకాల అన్నింటిని ఒకే దగ్గర అందుబాటులో ఉంచటం అవసరం అన్నారు. ప్రాచీన కాలానికి చెందిన అన్ని రకాలను కాపాడుకోవడానికి ఇటువంటి మేళాలు ఉపయోగపడతాయని ప్రకటించారు. సంఘం కార్యదర్శి పాలెం నేచురల్స్ అశోక్ మాట్లాడుతూ ఉత్తరాంధ్రకు చెందిన అన్ని రకాల మామిడి తో రెగ్యులర్గా మేళాలు నిర్వహించాలని అనుకుంటున్నామన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు నగరవాసులు, రైతులు పాల్గొన్నారు.

# ఆరోగ్యకర జీవనానికి బోన్ డెన్సిటీ చాలా ముఖ్యం!..

## ఆర్థోపెడిక్ సీనియర్ కన్సల్టెంట్ డాక్టర్ అబ్దుల్ డి ఖాన్

**విశాఖపట్నం :**మన ఆరోగ్యకర జీవనానికి బోన్ డెన్సిటీ చాలా ముఖ్యమని ప్రముఖ ఆర్థోపెడిక్ వైద్యులు డాక్టర్ అబ్దుల్ డి ఖాన్ పేర్కొన్నారు. ఆది వారం సీతమ్మధార టిపిటి కాలని క్రిసెంట్ ఆర్థో అండ్ చైల్డ్ క్లినిక్ లో అపోలో ఆసుపత్రి సహకారంతో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని రోగులకు సుమారు 3000 రూపాయల విలువ చేసే బోన్ మినరల్ డెన్సిటీ టెస్ట్, గ్రోత్ అసెస్మెంట్, డైట్ కౌన్సెలింగ్, చైల్డ్ వాక్సినేషన్ రివ్యూ, ఇసిజి, ఫాస్టింగ్ బ్లడ్ షుగర్ తదితర వైద్య పరీక్షలను ఉచితంగా నిర్వహించి పలు వైద్య సలహాలను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మన జీవన యానంలో నిత్యం కదులుతూ ఉండటం వల్ల ఎముకల మీద ఒత్తిడి పడి అవి నిత్యం అరుగు తుంటాయని



అందుకే వాటి ఆరోగ్యం కోసం కాల్షియం,డి విట మిన్ అత్యవసర మన్నారు.మన దేశంలో చాలా మందిలో విటమిన్ డి లోపం ఉందని, వైద్యుల సలహా తీసుకుని విటమిన్ డి మాత్రలు వేసుకోవాలన్నారు. బోన్ మినరల్ డెన్సిటీ పరీక్షలను చేయించుకుంటే మన ఎముకల సాంద్రత తెలుస్తుం దన్నారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో సుమారు 100 మంది రోగులు హాజరై పలు వైద్య పరీక్షలు చేయించుకుని వైద్యుల సలహాలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కన్సల్టెంట్ పిడియాట్రిషియన్ అండ్ నియనటాలజిస్ట్ డాక్టర్ ఫజల్ మెహనాజ్ పాల్గొని మహిళలకు,పిల్లలకు పలు వైద్య పరీక్షలుచేసి వాక్సినేషన్ వివరాలు సమగ్రంగా తెలియ చేసారు. ఈ కార్యక్రమంలో రేమండ్స్ హమీద్ ఖాన్, రియాజ్ ఖాన్, సీనియర్ హై కోర్ట్ లాయర్ ఐ ఎం అహమ్మద్, ఎక్యూజె గ్రూప్ ఐ హెచ్ ఫారూఖి, వుయ్ గ్రూప్ వఫీర, స్మృతి ఫిట్నెస్ ఫర్జానా, ఫ్యాబ్ తదితరులు పాల్గొని ఉచిత వైద్య శిబిరం నిర్వహించిన వైద్యులను అభినందించారు.

# భారత్ లాంటి సంక్లిష్టమైన దేశంలో పుట్టడం అదృష్టం

## పూర్వ వైస్ ఛాన్సలర్ ముత్యాలనాయుడు




**విశాఖపట్నం మే 18 :**
భారతదేశం లాంటి సంక్లిష్టమైన దేశంలో పుట్టడం గర్వకారణ మని, ప్రపంచంలో ఏ దేశం కూడా మనకు తీసిపోదని పూర్వ వైస్ ఛాన్సలర్ ఆచార్య ఎం.ముత్యాల నాయుడు అన్నారు ఆచార్య చందు సుబ్బారావు లిటరరీ అండ్ కల్చరల్ ట్రస్ట్ ఏటా అందిస్తున్న సాహితీ పురస్కారం ఈ ఏడాది శ్రీకాకుళానికి చెందిన సీనియర్ జర్నలిస్టు, ప్రముఖ కవి, రచయిత నల్లి ధర్మారావుకు ప్రదానంచేశారు.ఆదివారం విశాఖ పౌరగ్రంథాలయంలో జరిగిన పురస్కార సభలో ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆదికవి నన్నయ్య విశ్వవిద్యాలయ మాజీ వీసీ ఆచార్య ముర్రు ముత్యాల నాయుడు చేతుల మీదుగా నల్లి ధర్మారావుకు పురస్కారాన్ని అందజేశారు. అనంతరం ముత్యాల నాయుడు మాట్లాడుతూ మన పుట్టుకతో పాటు పుట్టడానికి గల జన్మ రహస్యాన్ని తెలుసుకోవాలన్నారు. సమాజానికి ఉపయోగపడుతున్న వారిని గౌరవించడం చాలా గొప్ప విషయం అన్నారు. ఈ క్రమంలో నల్లిధర్మారావుకు చందు సుబ్బారావు సాహితీ పురస్కారం ఇవ్వాలనే ఆలోచన గొప్పదన్నారు.పుట్టినందుకు జీవితం సాఫల్యం కావాలంటే ఇలాంటి కార్యక్రమాలు చేయడమేనన్నారు. ఈ సభకు అధ్యక్షత వహించిన చందు ట్రస్ట్ చైర్మన్, యూపీఎస్సీ మాజీ సభ్యులు ఆచార్య కేయస్. చలం అధ్యక్షత వహించి మాట్లాడుతూ సాహితీ విలువల గూర్చి మాట్లాడుతూ దిగజారి పోతున్న తెలుగు భాష గూర్చి కృషి చేయాల్సిన అవసరాన్ని వివరించారు. తెలుగు భాష కళింగాంధ్ర లోనే పుట్టింది అన్నారు.ఈ ప్రాంతం వారు సంస్కృతిక వారసులని మన అస్తిత్వాన్ని చాటుకోవడంటే చరిత్ర తిరిగి రాయాల్సిన అవసరం ఉంది అన్నారు. సామాజిక న్యాయం కోసం సాహిత్య అభివృద్ధికి పాటుపడుతున్న నల్లి ధర్మారావుకు ఈ అవార్డు ఇవ్వడం సముచితమన్నారు.సాహితీ సమాజానికి నల్లి ధర్మారావు అవసరం ఉందన్నారు. గుర్రం జాషువా, చిలకమర్తి వారి రచనల్ని విశదీకరించారు. ఉత్తరాంధ్ర సాహితీ వైభవాన్ని ప్రస్తుతించారు. చందు సుబ్బారావు సాహిత్యాన్ని గుర్తు చేశారు.పురస్కార ప్రదాత ఆచార్య చందు సుబ్బారావు ప్రసంగిస్తూ సైన్స్ మానవాళికి వాస్తవాన్ని అందిస్తుందని ,సమాజ పురోగతికి దోహదపడు తున్నారు ., సాహిత్యం,
సైన్స్ మధ్య ఉన్న సంబంధాన్ని విశ్లేషిం చారు.భారతదేశ ఐకమత్యంలోని గొప్పతనాన్ని వివరించారు .ఈ దేశంలో పుట్టడమే అదృష్టమని చెప్పుకొచ్చారు. కార్ల్ మార్క్స్ మాటలు సమాజానికి ఏ విధంగా ఉపయోగ పడుతుందో చెప్పారు.ప్రజాస్వామ్యం అంటే స్వేచ్ఛ సమానత్వం అని పేర్కొన్నారు. పురస్కార గ్రహీతను పరిచయం చేస్తూ ట్రస్ట్ కార్యదర్శి ఉప్పల అప్పలరాజు నల్లి ధర్మారావు రచనల్ని, సాహితీ కృషిని, ఆయన రచనలను సభకు పరిచయం చేశారు.నల్లి ధర్మారావు సాహితీ ప్రయాణాన్ని, జీవన గమనాన్ని వివరించారు.అతను గీతాలు చెతన్యవంతమైనవని,అతను ప్రజా కవి అని, రాటుదేలిన రచయిత అని చెప్పారు.చందు సుబ్బారావు సాహిత్యం గురించి ఆచార్య వెలమల సిమ్మన్న మాట్లాడుతూ, తెలుగు భాషా ప్రగతిని వివరించారు.ఉత్తరాంధ్ర సాహిత్య వైభవా న్ని విశదీకరించారు. తెలుగు సాహిత్య విమర్శలో చందు సుబ్బా రావుది ప్రత్యేక శైలి,బహుముఖ ప్రజ్ఞ కలిగినవారని కొనియా డారు. చందు సుబ్బారావు కు వచ్చిన అవార్డులు, అతని రచనల్ని గుర్తు చేశారు. 60 విమర్శనా వ్యాసాలు రాశారని చెప్పారు. అతని విమర్శలో నిజాయితీ ఉంటుందని,సూటిగా చెప్పదలుచుకు న్నదిచెప్పేస్తారన్నారువెను కబాటుతనం ఉన్న చోట తిరుగుబాటు ఉంటుంది,పురస్కార గ్రహీత నల్లి ధర్మారావు మాట్లాడుతూ చందుసుబ్బారావు హృదయాన్ని గెలవడం తన అదృష్టమన్నారు. తెలుగు భాషను ఇంకా భావజాలం సమస్య వెంటాడుతుందన్నా రు. ,దాని నుంచి బయట పడాల్సిన అవసరం ఉందని, సంస్కృతి ధ్వంస మవుతున్న తరుణంలో జాగ్రత్త పడాల్సిన అవసరం కూడా ఉందన్నారు. వెనుకబాటు తనము ఉన్న చోట,తిరుగుబాటు ఉంటుందన్నారు.నిజమైన చరిత్ర ఎవరూ మాట్లాడడం లేదన్నారు. ఉత్తరాంధ్ర నదులకు పవిత్రత లోపించడానికి కారణాలు తెలుసుకోవాలన్నారు.
వాస్తవాలు అధ్యయనం చేయాలన్నారు. అందరూ సమానంగా ఉండాలను కోవడమేమానవత్వన్నారు. ఆచార్య చలం తనకు స్ఫూర్తినిచ్చారని, ఆయన అడుగుజాడల్లో నడుస్తామన్నారు 'మసిపూసిన చెక్కిలిపై' అనే స్వీయ గేయాన్ని పాడి వినిపించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ డివి సూర్యరావు చందు సుబ్బారావు రచనలు, చేసిన సాహిత్య విమర్శలను వివరించారు. ఎస్.హనుమంతరావు, పీఏ రాజు, బసుపోతన, హరి వెంకటరమణ, గరిమ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# పెందుర్తి పోలీసుల మానవతా దృక్పథంతో అనాధ మహిళకు కుటుంబ బంధం కలిపిన ఉదాహరణ



**విశాఖపట్నం**
:తేది 19.02.2025 న,గొల్లవిలువానిపాలెం వద్ద ఓ స్త్రీ అనాధగా తిరుగుతుందని అందిన సమాచారం ఆధారం గా, పెందుర్తి పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ శ్రీ కె.వి. సతీష్ కుమార్ చొరవతో స్పందించి, బ్లూ కోర్ట్ కానిస్టేబుల్ శ్రీ చంద్రశేఖర్‌ను అక్కడికి పంపారు.ఆయన సకాలంలో సంఘటన స్థలాని కి చేరుకుని, సంబంధిత మహిళను సురక్షితం గా పోలీస్ స్టేషన్‌కు తీసుకొచ్చారు. ఆ మహిళ నుంచి సరైన వివరాలు అందనందున, తాత్కాలి క రక్షణ నిమిత్తం ఆమెను పెందుర్తిలోయోలా ఓల్డ్ ఏజ్ హోంకు అప్పగించారు.తదుపరి రోజుల్లో, ఇన్స్పెక్టర్ సతీష్ కుమార్, మార్గదర్శనంలో, బ్లూ కోర్ట్ కానిస్టేబుల్ చంద్రశేఖర్, మహిళ బంధువుల కోసం కృషి ప్రారంభించి, విస్తృతంగా గాలింపు చేపట్టారు.విచారణలో ఆమె పేరు మర్రి బందో, వయస్సు సుమారు 45 సంవత్సరాలు అని, ఆమె అరకు ప్రాంతానికి చెందినది అనే సమాచారం వెలుగులోకి వచ్చింది. పని నిమిత్తం విశాఖపట్నం వచ్చిన ఆమె మానసిక స్థితి అసమతుల్యత కారణంగా తప్పిపోయినట్లు తెలుసినది.తరువాత ఆమె కుమారుడు శ్రీ మర్రికామేశ్వరరావు ఆధారాన్ని సేకరించి, అతనిని పెందుర్తి పోలీస్ స్టేషన్‌కు పిలిపించి, తేది 18.05.2025 న ఆమెను కుటుంబ సభ్యులకు క్షేమంగా అప్పగించారు.ఈ మానవతా చర్యపై మహిళ బంధువులు మరియు లయోలా ఓల్డ్ ఏజ్ హోం నిర్వాహకులు పోలీసుల సేవా తత్వాన్ని ప్రశంసిస్తూ,హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలిపారు.

# పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే గన్నబాబు ఆధ్వర్యంలో తిరంగా యాత్ర (ర్యాలీ)

**ఆపరేషన్ సింధూర్ లో పాల్గొని సెలవు పై నగరానికి విచ్చేసిన వీర సైనికున్ని సన్మానించి సత్కరించారు.**



**విశాఖపట్నం :**గణబాబు మాట్లా డుతూ ఉగ్రవాదులు జమ్మూకాశ్మీర్‌లో పర్యాట కుల పై విచక్షణ రహితంగా కాల్పులు, జరిపి అమా యకమైన ప్రజలు , పర్యాట కులను వెంటాడి డైరెక్ట గా కాల్పులు,జరిపారని ,టెర్రలిస్టులు, అరచకమైన వాతావరణం నెలకొల్పడానికి, భారతదేశంలో ఎన్ డి ఏ ప్రభుత్వంలో ప్రశాంతమైన వాతావరణం నెలకొల్పడానికి చిత్తశుద్ధితో పనిచేస్తుంది, మృతి చెందిన వారిలో విశాఖ నగర వాసి జె. చంద్రమౌళి గారికి కోల్పోయామని తెలిపారు, ఆపరేషన్ సింధూర్ విజయవంతంతో పాకిస్తాన్ ఉగ్రవాదులకు మన సైనికుల వీరోచిత పోరాటంతో మన శక్తి ఏంటో తెలిసిందాని తెలియజేశారు,ఈ కార్యక్రమంలో పాల్గున్న టీడీపీ యువనేత మౌర్య సింహ జోనల్ కమిషనర్ హేమలత టీడీపీ వార్డ్ కార్పొరేటర్లు దాడి వెంకట రమేష్ , బొమ్మిడీ రమణ,గల్లా చిన్న, లిశరగడం రాజశేఖర్ మరియుమాజీ సైనికులు , ఎన్ సీసీ స్టూడెంట్స్,టీడీపీ,బీజేపీ,జనసేననాయకులు,ముస్లింసోదరులు,కార్యకర్తలు ,మహిళ, నాయకులు , రెవెన్యూ అధికారులు , అధిక సంఖ్యలో స్టూడెంట్స్ మహిళలు మొదలగున్నవారు పాల్గున్నారు

# విశాఖ పై శ్రీ ఎర్నిమాంబ తల్లి ఆశీస్సులు ఉండాలి

**విశాఖపట్నం** వార్షిక జాతరలో అమ్మవారిని దర్శించు కున్న వాసుపల్లి ప్రశాంతకు కొలువైన విశాఖను శ్రీ ఎర్నిమాంబ అమ్మవారి చల్లని ఆశీస్సులే కాపాడుతున్నాయని దక్షిణ నియో జకవర్గ



మాజీ ఎమ్మెల్యే వైఎస్ఆర్సిపి సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ అన్నారు. జీవీఎంసీ 41వ వార్డు కాన్వెంటు కూడలి లో అమ్మవారి వార్షిక జాతర మహో త్సవం భాగంగా దర్శించుకున్నారు.ఈ సందర్భంగా వాసుపల్లి మాట్లాడుతూ విశాఖలోనే కాకుండా చుట్టుపక్కల జిల్లాల నుండి అమ్మవారిని దర్శించుకు నేందుకు ఆదివారం మంగళ బుధవారాల్లో వేలాది మంది భక్తులు వచ్చి అమ్మవారి మొక్కులు కానుకలు చెల్లిస్తుంటారన్నారు. పంట తల్లిగా సంతాన దేవతగా విరాజిల్లుతున్న శ్రీ ఎర్నిమాంబ అమ్మవారి జాతర ప్రతి ఏటా ఘనంగా జరుగుతుందన్నారు. దేవాదాయ ధర్మాదాయశాఖ ఆలయ ఈవో డి.వీ.వీ సురేష్ బాబా పర్యవేక్షణలో జ్ఞానాపురం-అచ్చియ్యమ్మపేట ప్రజల ఇలవేల్పుగా కొలిచే ఇక్కడి అమ్మవారి ఆలయం మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. భక్తులకు మెరుగైన సౌకర్యాలు రావాలని, అమ్మవారి ఆశీస్సులతో రానున్న జగనన్న ప్రభుత్వంలో అమ్మవారి ఆలయ విస్తరణతోపాటు అభివృద్ధి చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ లండ రమణ అన్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక

www.news9-india.com
news9.india News9India_ news9telugudaily



## బ్లాక్ శ్యారీలో మెరిసిపోతున్న కీర్తిసురేష్

అందాల చిన్నది కీర్తి సురేష్ గురించి ఎంత చెప్పినా తక్కువే, అందం, అభినయం ఈ ముద్దుగుమ్మ సొంతం. నేను శైలజా సినిమాతో తెలుగు వెండితెరకు పరిచయం అయ్యింది ఈ అమ్మడు, మొదటి సినిమాతోనే మంచి ఫేమ్ తెచ్చుకుంది. తర్వాత నాని సరసన నేను లోకల్ మూవీలో నటించి మంచి క్రేజ్ సొంతం చేసుకుంది. ఈ సినిమా తర్వాత కీర్తికి వరసగా ఆఫర్స్ రావడంతో వచ్చిన అవకాశాన్ని అందిపుచ్చుకుంటూ వరస సినిమాలు, బ్లాక్ బస్టర్ హిట్స్ అందుకొని స్టార్ హీరోయిన్ గా ఓ వెలుగు వెలిగింది. దసరా మూవీతో పాన్ ఇండి క్రేజ్ సంపాదించుకున్న ఈ బ్యూటీ, మహానటితో ఓవర్ నైట్ స్టార్ అయిపోయింది. ఈ సినిమా తర్వాత ఈ అమ్మడు మంచి గుర్తింపు సంపాదించుకుంది. ఇక ఇటీవలే తన చిన్ననాటి స్నేహితుడిని వివాహం చేసుకున్న ఈ నటి, ఎప్పుడూ సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ తన గ్లామర్ ఫొటోలు షేర్ చేస్తుంది. తాజాగా ఈ చిన్నది బ్లాక్ చీరలో ఉన్న ఫొటోలను అభిమానులతో పంచుకుంది. ఇందులో కీర్తి తన ఘాటు, అందాలను చూపిస్తూ.. వయ్యారంగా, తన ఒంపు సొంపులతో యూత్ ను తెగ ఆకట్టుకుంది. ప్రస్తుతం ఈ ఫొటోస్ సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి.



## క్యూట్ ఫొటోలు షేర్ చేసిన పూజా హెగ్డె

బ్యూటీ పూజా హెగ్డే గురించి ఎంత చెప్పినా తక్కువే. అందం, అభినయం ఈ ముద్దుగుమ్మ సొంతం. ఒక లైలా కోసం అంటూ టాలీవుడ్ సిల్వర్ స్క్రీన్ పైకి ఎంట్రీ ఇచ్చిన ఈ చిన్నది మొదటి సినిమాతోనే మంచి ఫేమ్ సంపాదించుకుంది. ఈ మూవీ తర్వాత ఈ అమ్మడు ముకుంద సినిమాలో ఛాన్స్ కొట్టేసి ఆ సినిమాలో గోపిక పాత్రలో నటించి, తన అందంతో టాలీవుడ్ లో తనకంటూ స్పెషల్ ఇమేజ్ ఏర్పరుచుకుంది. ఇక ముకుంద మూవీ తర్వాత ఈ ముద్దుగుమ్మకు వరగా ఆఫర్స్ రావడంతో స్టార్ హీరోల సినిమాలో ఛాన్స్ కొట్టేసింది. వరసగా సినిమాలు చేస్తూ టాలీవుడ్ నే షేక్ చేసింది ఈ చిన్నది. కానీ ఈ అమ్మడు చేసిన సినిమాలన్నీ డిజాస్టర్ అవ్వడంతో పూజా క్రేజ్ తగ్గింది తెలుగులో, దీంతో బాలీవుడ్ , కోలీవుడ్ చెక్కేసి అక్కడ వరస సినిమాలతో బీజీ అయ్యింది. కొన్ని రోజుల పాటు చాలా సైలెంట్ అయిపోయిన ఈ బ్యూటీ ఇప్పుడిప్పుడే ఆఫర్స్ అందుకుంటుంది. ఓవైపు సినిమాలు, మరోవైపు స్పెషల్ సాంగ్స్ అంటూ బిజీ అయిపోయింది. ఎప్పుడూ సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉ ంటూ తన గ్లామర్ ఫొటోస్ షేర్ చేసే ఈ చిన్నది తాజాగా, పొట్టి గౌన్ లో తన అందాలతో రెచ్చిపోయింది. షార్ట్ గౌన్ ధరించి, ముద్దులతో రెచ్చిపోయింది. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి.

## తెలుగుదనం ఉట్టిపడుతున్న అనన్యనాగళ్ల

అందాల ముద్దుగుమ్మ అనన్యనాగళ్ల గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. అందం, అభినయం ఈ ముద్దుగుమ్మ సొంతం. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ వకీల్ సాబ్ మూవీతో మంచి ఫేమ్ సంపాదించుకుంది ఈ చిన్నది. ఈ మూవీ తర్వాత ఈ బ్యూటీకి చాలా సినిమాల్లో అవకాశాలు రావడంతో వరసగా వెబ్ సిరీస్ లు, సినిమాలు చేస్తూ ఫుల్ బిజీ అయిపోయింది. అంతే కాకుండా ఈ ముద్దుగుమ్మ సమయం దొరికినప్పుడల్లా సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ తన ఫ్యాన్స్ తో చిట్ చాట్ చేస్తుంటుంది. అంతే కాకుండా వరస ఫొటో షూట్స్ చేస్తూ.. కుర్రకారును తన వైపుకు లాక్కుంటుంది. ఇక తాజాగా ఈ చిన్నది తన ఇన్ స్టాలో ట్రెడిషనల్ లుక్ లో ఉన్న ఫొటోలు షేర్ చేసింది. ఉ గాది పండుగ సందర్భంగా లంగావోణీలో అందంగా తయారైంది ఈ తెలుగు పిల్ల. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోలు నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. ఇక ఈ ఫొటోస్ చూసిన నెటిజన్స్, అనన్యను చూస్తే తెలుగు అందం ఉట్టిపడుతుంది. పరికిణిలో ఎంత ముద్దుగుందో అంటూ కామెంట్స్ చేస్తున్నారు ఈ అమ్మడు అభిమానులు.



## ఫకీర్‌బాబా అవతారమెత్తిన జొన్నలగడ్డ

### హైప్ పెంచిన రంజాన్ లుక్



డీజే టిల్లుతో సూపర్ క్రేజ్ సంపాదించుకున్నాడు సిద్ధు జొన్నలగడ్డ. ఈ క్రేజీ యాక్టర్ ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ సినిమాలను లైన్‌లో పెట్టగా.. వీటిలో మోస్ట్ క్రేజీయెస్ట్ ప్రాజెక్ట్ జాక్37 ప్రాజెక్టుగా వస్తోన్న ఈ చిత్రానికి బొమ్మరిల్లు భాస్కర్ దర్శకత్వం వహిస్తున్నాడు. చాలా రోజుల తర్వాత రంజాన్ శుభాకాంక్షలు తెలియజేస్తూ స్పెషల్ పోస్టర్ విడుదల చేశారు మేకర్స్. సిద్ధు జొన్నలగడ్డ ఈ సారి ఫకీర్ బాబా అవతారమెత్తి.. తనదైన స్టైల్ గెటప్‌తో టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలుస్తున్నాడు. జాక్.. ఇది కేవలం ఒక పేరు కాదు.. ఇది ఒక వైబ్.. ఇంకా ఛేదించాల్సిన మిస్టరీ.. జాక్ టీం నుంచి అందరికీ ఈద్ ముబారక్ అంటూ షేర్ చేసిన లుక్ నెట్టింట టాక్ ఆఫ్ ది టౌన్‌గా మారింది. ఇప్పటికే షేర్ చేసిన జాక్ టైటిల్ లుక్ పోస్టర్‌లో సిద్ధు గన్స్ పట్టుకుని ఫుల్ యాక్షన్ మోడ్‌లో కనిపిస్తూ సినిమాపై క్యూరియాసిటీ పెంచేస్తున్నాడు. శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర బ్యానర్‌పై బీవీఎస్ఎన్ ప్రసాద్ తెరకెక్కిస్తున్న ఈ చిత్రానికి మ్యూజిక్ అందిస్తున్నారు. సిద్దు జొన్నల గడ్డ మరోవైపు నీరజ కోన డైరెక్షన్‌లో తెలుసు కదా సినిమాలో కూడా నటిస్తున్నాడని తెలిసిందే. దీంతోపాటు టిల్లు 3 కూడా లైన్‌లో పెట్టగా.. దీనికి సంబంధించి నయా అప్‌డేట్ రావాల్సి ఉంది.

## నిరాశపర్చిన రష్మిక సికిందర్



స్టార్ హీరోయిన్ రశ్మిక మందన్నా కెరీర్ అప్రతిహతంగా సాగిపోతోంది. వరుస విజయాలతో ముందుకు పోతున్న రశ్మిక కు ఆ మధ్య వచ్చిన 'గుడ్ బై', 'మిషన్ మజ్ను' వంటి సినిమాలు నిరాశకు గురి చేశాయి. అయితే.. 2023 చివరిలో వచ్చిన రణబీర్ కపూర్ 'యానిమల్'తో మళ్ళీ ఒక్కసారిగా రశ్మిక మందణ్ణ కెరీర్ ఊపందుకుంది. ఆ తర్వాత యేడాది 2024 డిసెంబర్ లో వచ్చిన 'పుష్ప -2' ఆ యేడాది అత్యధిక కలెక్షన్స్ వసూలు చేసిన మూవీగా బ్లాక్ బస్టర్ విజయాన్ని అందుకుంది. ఇక ఈ యేడాది ఫిబ్రవరిలో వచ్చిన 'ఛావా' సినిమా జాతీయ స్థాయి-ంలో రశ్మిక మందణ్ణకు ప్రేక్షకులు నీరాజనాలు పట్టేలా చేసింది. ఆ రకంగా రశ్మిక హ్యాట్రిక్ ను సాధించింది. బట్... ఈద్ కానుకగా ఆదివారం విడుదలైన సల్మాన్ ఖాన్ మూవీ 'సికందర్' (%ాఅఝఅఝతీ%) ఆమెను తీవ్ర నిరాశకు గురి చేసింది. తమిళ దర్శకుడు ఎ. ఆర్. మురుగదాస్ తెరకెక్కించిన ఈ సినిమా రెగ్యులర్ ఫిల్మ్ గోయర్స్ ను మాత్రమే కాదు సల్మాన్ ఖాన్ అభిమానులనూ మెప్పించలేకపోయింది. ఈద్ కానుకగా వచ్చిన సల్మాన్ ఖాన్ గత చిత్రాల స్థాయి ఓపెనింగ్ కూడా 'సికందర్' కు దక్కలేదని ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. మొదటి నుండి ఎందుకో 'సికందర్'కు పెద్దంత బజ్ క్రియేట్ కాలేదు. దానికి తగ్గట్టుగానే సినిమా ఓపెనింగ్స్ కూడా ఆశించిన స్థాయిలో రాలేదు. ఈ మధ్య కాలంలో సల్మాన్ ఖాన్ మూవీకి ఇంత తక్కువ ఓపెనింగ్స్ రావడం ఇదే అని ట్రేడ్ వర్గాలు చెబుతున్నారు. సల్లూభాయ్ గత చిత్రాలు "బజరంగీ భాయీ జాన్, కిక్, దబాంగ్, టైగర్ జిందా హై, సుల్తాన్, భరత్, ప్రేమ్ రతన్ ధన్ పాయో, ఏక్ థా టైగర్, టైగర్ -3" చిత్రాలకు ఇంతకంటే మంచి ఓపెనింగ్స్ వచ్చాయంటున్నారు. సల్మాన్ తోటి హీరోలు చాలామంది ఇప్పటికే రూ. 500 కోట్ల క్లబ్ లో చేరితే సల్మాన్ మాత్రం ఆ విషయంలో వెనకబడి పోయారంటున్నారు. షారుఖ్ ఖాన్ 'పఠాన్, జవాన్' చిత్రాలతోనూ, రణబీర్ కపూర్ 'యానిమల్'తోనూ, సన్నీ డియోల్ 'గద్దర్ -2'తో, విక్కీ కౌశల్ 'ఛావా' చిత్రంతో రూ. 500 కోట్ల మైలురాయిని దాటేశారు. చివరకు గత యేడాది వచ్చిన హారర్ మూవీ 'స్త్రీ -2' సైతం రూ. 500 కోట్ల కబ్ లో చేరిపోయింది. కానీ సల్మాన్ ఇంకా ఆ మ్యాజిక్ ఫిగర్ ను అందుకోలేకపోతున్నారు. విశేషం ఏమంటే రశ్మిక మందణ్ణ ఇప్పటికే ఆ మైలురాయిని మూడు చిత్రాలతో దాటేసింది. ఆమె నటించిన 'యానిమల్, పుష్ప -2, ఛావా' లు రూ. 500 కోట్ల కబ్ల్ లో చో సంపాదించుకున్నాయి. కానీ ఇప్పుడీ 'సికందర్' మాత్రం రూ. 500 కోట్ల గ్రాస్ ను దాటడం కష్టమనే అంటున్నారు. ఆదివారంతో పోల్చితే... సోమవార ఈద్ పండగ సెలవు కాబట్టి కొంత కలెక్షన్స్ పెరిగే ఛాన్స్ లేకపోలేదు. అయితే పులి మీద పుట్రలా ఇప్పటికే ఈ సినిమా ఆన్ లైన్ లో పైరసీ అయి చక్క కొడుతోందని బాలీవుడ్ వర్గాలు మొత్తుకుంటున్నాయి.

Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861